


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 13 ఆదివారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 208

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




# కొత్త ప్రాజెక్టులపై దృష్టి

- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- బాపూ ఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాల పరిశీలన

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పైన బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని చెప్పారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్‌ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. " రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలి. సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఉండే విధంగా డిజైన్లను ఎంచుకోవాలి. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లు ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే' ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలి. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్‌తో కూడిన డిజైన్లు ఉండాలన్నారు సీఎం రేవంత్. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటులో ఉండాలి. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలి. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్‌లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది

# వీడిన పాస్టర్ ప్రవీణ్ మృతి మిస్టరీ

- ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రకటన..!
- సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే
- కీసర టోల్ ప్లాజా వద్ద అదుపు తప్పి ప్రవీణ్ కింద పడిపోయాడు
- కీసర వద్ద ప్రవీణ్‌కు సాయానికి వెళ్లిన అంబులెన్స్, వైద్య సిబ్బంది

2




**రాజమండ్రి-నవభూమిబ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మిస్టరీ వీడిపోయింది. తెలంగాణలోని హైదరాబాద్ నుంచి బయలుదేరి ఏపీకి వస్తూ రాజమండ్రికి సమీపంలో రోడ్డు పక్కన విగతజీవిగా తేలిన పాస్టర్ ప్రవీణ్ మృతిని తొలుత రోడ్డు ప్రమాదంగా గుర్తించారు. అయితే కుటుంబ సభ్యుల అను మానాలతో ఆ తర్వాత దీన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి వివరాలు ప్రకటించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై రాజమండ్రిలో ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టామని, ఆయన దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారని గుర్తించినట్లు తెలిపారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టామన్నారు. ప్రవీణ్‌కు సంబంధించి పలుచోట్ల సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదని ఐజీ అశోక్ తెలిపారు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడినవారు ఎలాంటి ఆధారాలూ

**వనజీవి రామయ్య కన్నుమూత** 2

ప్రధాని నివాళి



# చైనా స్నేహ హస్తం!

- అమెరికా వద్దు..మా దేశానికి రండి..భారతీయులకు చైనా పిలుపు
- భారతీయులకు 85 వేల వీసాలిచ్చిన చైనా..!
- భారత్‌లో చైనా రాయబారి జూ ఫీహాంగ్ అధికారికంగా వెల్లడి
- భారతీయులు చైనాకు క్యూ కట్టే అవకాశం ఉందన్న రాయబారి
- అమెరికాపై ప్రతీకారానికై వ్యూహాత్మకంగా వెళ్తున్న చైనా



**బీజింగ్-నవభూమిబ్యూరో**

అమెరికాలో వలసదారులపై ట్రంప్ ఉరుముతున్నారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత వలసదారుల్ని స్వదేశాలకు పంపేయడంతో పాటు కొత్తగా జారీ చేసే వీసాలు, గ్రీన్ కార్డులపై ఆంక్షలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాకు వెళ్లాలంటేనే భారతీ యులు భయపడుతున్నారు. ఇప్పటికే అమెరికాలో ఉన్న వారు సైతం ఆందోళనలో ఉన్నారు. ఇలాంటి సమయంలో అమెరికాతో వాణిజ్య యుద్ధానికి సై అంటే సై అంటున్న మన పొరుగుదేశం చైనా మాత్రం భారతీయులకు ఆహ్వానం పలుకుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ చైనా.. భారతీయులకు 85 వేల వీసాలు జారీ చేసింది. ఈ విషయాన్ని భారత్‌లో చైనా రాయబారి జూ ఫీహాంగ్ అధికారికంగా వెల్లడించారు. అంతే కాదు చైనాను సందర్శించడానికి మరింత మంది భారత స్నేహితులకు స్వాగతం అంటూ ఎక్స్‌లో పెట్టిన పోస్టులో తెలిపారు. సురక్షిత, స్నేహపూర్వక, స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండి అంటూ పేర్కొన్నారు. దీంతో భారతీయులు చైనాకు క్యూ కట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. " వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలోనే చైనా తమ వీసాల ధరలపై తగ్గింపును మరో ఏడాది పాటు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆటోమేటిగ్గా చైనాకు వెళ్లే భారతీయుల సంఖ్య కూడా పెరుగుతోంది. అదే సమయంలో గల్వాన్ ఘటన తర్వాత మారిన పరిస్థితుల్లో చర్చల తర్వాత భారత్ తో స్నేహానికి ప్రాధాన్యం ఇస్తున్న చైనా.. ఇప్పుడు వీసాల జారీ విషయంలోనూ సానుకూలంగా ఉంటోంది. దీంతో భారతీయులకు జారీ చేసే వీసాల సంఖ్య కూడా పెరిగినట్లు భావిస్తున్నారు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపుతో ఉరుముతున్న వేళ భారత్ కు చైనా స్నేహహస్తం అందించడం వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు.

# ఏపీ సచివాలయ ఉద్యోగుల కోత?

- రేషనలైజేషన్‌పై మాజీ సలహాదారు షాకింగ్ కామెంట్స్
- సచివాలయాల్లో జోరుగా ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియ
- సచివాలయ ఉద్యోగుల్ని తగ్గించేందుకే హేతుబద్ధీకరణ చర్యలు
- ఉద్యోగ సంఘాల నేత చంద్రశేఖర్ రెడ్డి ఆరోపణలు

2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో ప్రభుత్వం వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయాల్లో ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియను జోరుగా కొనసాగిస్తోంది. అయితే ఇది గందరగోళంగా మారిందన్న విమర్శల వినిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగుల సలహాదారుగా పనిచేసిన ఉద్యోగ నేత చంద్రశేఖర్ రెడ్డి ఇదే అంశంపై విమర్శలు గుప్పించారు. సచివాలయ ఉద్యోగుల్ని తగ్గించేందుకే ప్రభుత్వం ఇలా

# సోనియా, రాహుల్‌కు ఈడీ భారీ షాక్..!

## ఆస్తుల స్వాధీనం మొదలు

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, ఎంపీలు కూడా అయిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఇవాళ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ భారీ షాకిచ్చింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరిద్దరికీ సంబంధించిన ఆస్తుల్ని స్వాధీనం చేసుకునే ప్రక్రియను ఈడీ ప్రారంభించింది. ఈ కేసులో






నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




## తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్‌కి ప్రీతిజింటా..

**హైదరాబాద్-నవభూమి:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈరోజు (శనివారం) ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి సాయంత్రం ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే.



## రాత్రి వేళలో అమ్మాయిలు.. ఒంటరి ప్రయాణం చేసే వారు ఇవి తెలుసుకోండి..



**హైదరాబాద్-నవభూమి:** తెలిసిన వీధి అయినా.. ఏళ్ల తరబడి నడిచిన దారైనా చీకటి పడితే ఒక తెలియని భయాన్ని కలిగిస్తుంది. ఆ సమయంలో ఒక్క మనిషి కనిపించినా చాలు.. ఒక భరోసా దొరికినట్టనిపిస్తుంది. కానీ వచ్చేది సహాయం చేసే వ్యక్తి అయితే సంతోషం.. అదే కాచుకుని ఉన్న ప్రమాదకారి అయితే..? స్నేహితుడని నమ్మిన ఒక జర్మనీ అమ్మాయి అనుభవించిన భయానక పరిస్థితి ఎవరికైనా ఎదురుకావచ్చు. కేవలం క్యాబ్ డ్రైవర్ అనుకుని వెళ్లిన ఒక పుణె టీనేజర్ ప్రాణాలు కోల్పోయిన విషాదం మన కళ్లముందే ఉంది. ఇలాంటి దుస్థితి ఎవరికీ రాకూడదంటే ప్రతి అడుగూ ఒక హెచ్చరికలా ఉండాలి.. ప్రతి క్షణం అప్రమత్తంగా మెలగాలి.కొంత దూరం నడిస్తే ఆరోగ్యం బాగుంటుంది.. ఆటో కోసం నిలబడే సమయం ఆదా అవుతుంది అని రాత్రి వేళ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లడం ఎంతవరకు సురక్షితం..? చీకటి దారులు ఎంత దగ్గరగా ఉన్నా వాటిని పూర్తిగా విస్మరించాలి. వెలుతురు ఎక్కువగా ఉండే, జనాలు తిరిగే మార్గాలనే ఎంచుకోవాలి. భద్రతా సిబ్బంది ఎక్కువగా ఉండే ప్రాంతాలు, సీసీటీవీ కెమెరాలు నిఘా ఉంచిన ప్రదేశాలు... ఇళ్లు ఎక్కువగా ఉండే వీధులు రాత్రిపూట ఒంటరిగా నడిచే మహిళలకు కొంతవరకు సురక్షితం. ఇప్పుడు కాలం మారింది, పనైనా, వినోదమైనా అర్ధరాత్రి దాటే వరకు నగరంలో సందడి ఉంటుంది. అలాంటి స్నేహపూర్వక వాతావరణాన్ని గుర్తించి.. అవసరమైనప్పుడు వారి సహకారం తీసుకోవడం మంచిది.

ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు మీ ఆత్మీయులకు లైవ్ లొకేషన్ షేర్ చేయడం ఒక ముఖ్యమైన జాగ్రత్త. 'నేను ఇంటికి చేరే వరకు గమనిస్తూ ఉండండి' ని వారికి చెప్పండి. మీరు సురక్షితంగా ఇంటికి చేరుకున్నాక వారికి తప్పకుండా ఫోన్ చేసి తెలియజేయండి. వీలైతే ఒక రహస్య కోడ్ పదాన్ని కూడా ఏర్పాటు చేసుకోండి. వసర పరిస్థితుల్లో కేవలం ఆ పదం చెబితేనే అవతలి వారికి ప్రమాదం ఉందని అర్థమయ్యేలా. చేతిలో సులువుగా పట్టేలా ఉండే పెప్పర్ స్ప్రే వంటి రక్షణ పరికరాలను దగ్గర ఉంచుకోవడం లేదా ఫోన్‌లో అత్యవసర పోలీసు విభాగానికి తక్షణమే కాల్ వెళ్లేలా సెట్టింగ్‌లు చేసుకోవడం కూడా చాలా ఉపయోగకరం.రాత్రి షిఫ్ట్‌లలో పనిచేసే మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రతిరోజూ ఒకే దారిలో కాకుండా వీలైనప్పుడల్లా మీ ప్రయాణ మార్గాన్ని మారుస్తూ ఉండాలి. రాత్రిపూట క్యాబ్ లేదా ఆటో ఎక్కే ముందు, యాప్‌లో చూపించిన డ్రైవర్, వాహన వివరాలు వాస్తవంగా వచ్చిన వారితో సరిపోలుతున్నాయో లేదో తప్పకుండా పరిశీలించండి. కొన్నిసార్లు యాప్‌లో ఒకరి వివరాలు ఉంటే.. వచ్చేది మరొకరు కావచ్చు. పగటిపూట కొంతవరకు రిస్క్ తీసుకున్నా.. రాత్రి వేళల్లో మాత్రం అస్సలు రాజీ పడకూడదు. 'యాప్ వాళ్ళు ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారు.. నేరుగా తక్కువ ధరకు తీసుకెళ్తాను' అని డ్రైవర్లు చెప్పే మాటలను నమ్మవద్దు. ఒకసారి మీరు క్యాన్సిల్ చేస్తే లైవ్ ట్రాకింగ్ ఆగిపోతుంది.. ఏదైనా ప్రమాదం జరిగితే ఫిర్యాదు చేయడానికి కూడా అవకాశం ఉండదు. ఇవన్నీ సరిగ్గా ఉన్నా.. మీ వ్యక్తిగత భద్రత విషయంలో మీరు మరింత అప్రమత్తంగా ఉండాలి. మీ చుట్టూ గమనిస్తూ ఉండాలి

ప్రయాణం ప్రారంభించిన వెంటనే మీ కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు లైవ్ లొకేషన్ లింక్‌ను పంపించండి. ఒకవేళ లైవ్ ట్రాకింగ్ ఆగిపోతే వెంటనే మీకు ఫోన్ చేయమని చెప్పండి. మీరు కూడా ప్రయాణ సమయంలో సినిమా చూడటం లేదా సోషల్ మీడియాలో గడపడం వంటి వాటికి దూరంగా ఉండి.. మీ చుట్టూ ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండండి. డ్రైవర్ మిమ్మల్ని వేరే దారిలో తీసుకెళ్తుంటే వెంటనే ప్రశ్నించండి.

## వనజీవి రామయ్య కన్నుమూత





**హైదరాబాద్-నవభూమి:** పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య గుండెపోటుతో ఇవాళ కన్నుమూశారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని కోటికిపైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన ధన్యజీవి రామయ్య. తన జీవితాన్ని పర్యావరణానికి అంకితం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారు. ప్రకృతిపై ఆయనకు ఉన్న ప్రేమ ఎంత గొప్పదంటే.. తన ముగ్గురు మనవరాళ్లకు చెట్ల పేర్లు పెట్టారు. ప్రకృతి, పచ్చదనంపై ప్రేమతో తన మనవరాళ్లకు చందనపుష్ప, హరిత లావణ్య, వనశ్రీ అనే పేర్లు పెట్టారు.ఇక ఆయన స్వస్థలం ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి కాగా.. ఖమ్మం నుంచి తీర్థాల వెళ్లే దారిలో ఈ గ్రామం ఉంటుంది. రెడ్డిపల్లితో పాటుగా.. తన పూర్వీకుల గ్రామం ముత్తగూడెం దాని చుట్టుపక్కల అనేక గ్రామాల్లో విస్తృతంగా ఆయన మొక్కలు నాటారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడాన్ని నిత్యకృత్యంగా చేసుకున్నారు. తన ఇంటి ఆవరణలో ఇల్లు పోను మిగతా భాగంలో అనేక రకాల చెట్లను ప్రాణప్రదంగా పెంచారు. రెడ్డిపల్లి గ్రామంలో రోడ్ల వెంబడి, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, పాఠశాలల్లో, ఇతర ఖాళీ స్థలాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. గ్రామంలో పచ్చదనం పెంచడానికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు.చుట్టుపక్కల గ్రామాల్లో కూడా విస్తృతంగా పర్యటించి మొక్కలు నాటమని ప్రజలను ప్రోత్సహించారు. ఆయన తన జీవితాంతం కోటికి పైగా మొక్కలు నాటారని అంచనా. ఆయన కేవలం తన స్వగ్రామానికే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఖమ్మం నుంచి తీర్థాలకు వెళ్లే రహదారిలో రెడ్డిపల్లికి సమీపంలో దాదాపు 3 కిలోమీటర్లు రోడ్డుకు ఇరువైపులా పచ్చని పందిరిలా అల్లుకునే విధంగా చెట్లను నాటారు. ఈ విషయాన్ని ఓ నెటిజన్ ఫేస్‌బుక్ పోస్ట్ ద్వారా వెల్లడించారు. 'ఆ రహదారి నిజంగా ఆకుపచ్చని అద్భుతమనే చెప్పాలి. అక్కడికి రాగానే కార్లలో ఏసీలు ఆపేసి, విండోస్ కిందకు దించి చాలా మంది గుండెల నిండా ప్రాణవాయువు పీల్చుకొని రీఛార్జ్ అవుతుంటారు.కొవిడ్ సమయంలో కొన్ని గంటలు ఇక్కడే గడిపి మనోధైర్యం పొందిన వారూ ఉన్నారు. ఈ ఆకుపచ్చని అద్భుతం వెనుక ఉన్నది సామాన్యుడైన వనజీవి రామయ్య. గుట్టల మీద, దారి పొడవునా విత్తనాలు చల్లి వాటికి నీరు పోసి మహావృక్షాలుగా మలిచిన మానవుడు వనజీవి రామయ్య. తెలంగాణకు ఆక్సిజన్ పంచి.. ప్రశాంతంగా వెళ్లిపోయిన ధన్యజీవి ఆయన. ఈ ప్రకృతిలోని ఒక్క చెట్టుకూడా నేలమట్టం కాకుండా రక్షించడమే.. నిజంగా ఆయనకు మనం ఇచ్చే నివాళి అని చెప్పుకోవచ్చు.' అని ఆయన పోస్టులో వెల్లడించారు.

# ప్రైవేట్ సెక్టార్లలోనూ రిజర్వేషన్లు.. తెలంగాణలో తెరపైకి కొత్త ప్రతిపాదన.. సాధ్యమేనా..?



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేసే దిశగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్థానిక సంస్థలు, విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు ప్రస్తుతం 29 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వాటిని 42 శాతానికి రిజర్వే షన్లు పెంచాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా ఆమోదం కూడా పొందింది. ఈ బిల్లులను కేంద్రానికి పంపించి పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలన్న ప్రయత్నాలు చేస్తోంది. ఓవైపు ఈ బీసీ బిల్లు అమలుకు ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే మరోవైపు.. ప్రైవేటు సెక్టార్లలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలన్న వాదన ఇప్పుడు తెరపైకి వచ్చింది.హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు ఈ ప్రైవేట్ సెక్టార్లలోనూ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా.. కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవటం, అసెంబ్లీ బిల్లు పాస్ చేయటం, ఇందుకోసం బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించటం శుభసూచికమని చెప్పుకొచ్చారు. అయితే.. ప్రభుత్వ రంగాల్లోనే కాకుండా.. ప్రైవేటు సెక్టార్లలోనూ రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో అప్పుడే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. దీన్ని కూడా అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వీహెచ్ రిక్వెస్ట్ చేశారు.కాగా.. వీహెచ్ తీసుకొచ్చిన ఈ ప్రస్తావన ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ప్రభుత్వ రంగాల్లో అమలవుతున్నట్టుగా.. ప్రైవేటు సెక్టార్లలో రిజర్వేషన్లు తీసుకురావటం సాధ్యమైనా..? అసలు ఇలాంటి పద్ధతి వేరే రాష్ట్రాల్లో ఏమైనా ఉందా..? ఇలాంటి విధానాన్ని తీసుకురావటం వల్ల ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి..? అన్న ప్రశ్నలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. అయితే.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లను అనుమతిస్తుంది. అయితే, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల గురించి ప్రత్యేకంగా ఎటువంటి నిబంధన లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ప్రైవేట్ రంగ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సైతం ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యేక చట్టాన్ని తీసుకురాలేదు. కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం తమ స్థాయిలో ఈ అంశంపై చర్యలు చేపట్టాయి. తమిళనాడులో టెక్నికల్ విద్య సంస్థల ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ల కోసం పాలసీలు తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. హర్యానా ప్రభుత్వం సైతం ప్రైవేట్ కంపెనీల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకుంది.ప్రస్తుత కాలంలో ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్నాయి. కానీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు వర్గాలకు వాటిలో స్థానం దక్కడం చాలా తక్కువగా ఉందని.. ప్రైవేట్ రంగ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు లేని పరిస్థితుల్లో.. మరింత వెనుకబడి పోతున్నాయన్న అభిప్రాయాన్ని కొంత మంది నేతలు వ్యక్తపరుస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ మాదిరిగా ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లను కల్పించాలన్న వాదనను వినిపిస్తున్నారు.ప్రైవేట్ సెక్టార్లలో రిజర్వేషన్లు తీసుకొస్తే.. కొన్ని సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని ప్రైవేట్ రంగ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేట్ రంగంపై ప్రభుత్వం అధిక నియంత్రణ పెడితే ముఖ్యంగా పెట్టుబడులు తగ్గిపోతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ, నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలన్న వారు అభిప్రాయపడుతున్నారు. కంపెనీల ప్రయోజనాలకు హాని కలిగే ప్రమాదం కూడా ఉందని భావిస్తున్నారు.మరి.. ప్రైవేట్ రంగం స్వేచ్ఛతో పనిచేసే వ్యవస్థ. దానిలో రిజర్వేషన్ల అమలు సాధ్యమేనా? ఇది పెట్టుబడిదారుల హక్కులకు విఘాతం కలిగించదా? సామర్థ్యాన్ని ప్రామాణికంగా చూసే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ప్రయోజనకరమా? అన్న అంశాలపై నిపుణులు లోతుగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పదో తరగతి పాసైన వారికి తీపి కబురు.. ఉచిత శిక్షణతో ఉద్యోగాలు, వివరాలివే..



**హైదరాబాద్-నవభూమి:** పదో తరగతి పాసైన వారికి గుడ్‌న్యూస్. ఉచిత శిక్షణతో ఉద్యోగాలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. పదో తరగతి పాసైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు కొత్తగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లను ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మూడు కొత్త ఏటీసీలను ఏర్పాటు చేయనున్నారు. టాటా టెక్నాలజీస్ ఉపాధి శిక్షణా సంస్థ అధికారులు ఈ సెంటర్ల నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సెంటర్లలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తారు.

నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఏటీసీలు ఉన్నాయి. నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డిలో రెండేసి ఏటీసీలు ఉన్నాయి. బాల్కొండ, ఆర్మూర్, జుక్కల్, బోధన్‌లో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. తాజాగా కామారెడ్డి నియోజకవర్గంలో కొత్తగా ఒక ఏటీసీని ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం భిక్కనూరు మండలంలోని గుర్జకుంటలో రెండెకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు కేటాయించారు. బాన్సువాడ నియోజకవర్గం లోని వర్నిలో ఎకరంన్నర స్థలాన్ని, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గంలోని ఇందల్‌వాయిలో నాలుగు ఎకరాల స్థలాన్ని కూడా రెవెన్యూ శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది.టాటా టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు ఈ స్థలాలు ఏటీసీల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. స్థలాలు అనుకూలంగా ఉంటే రెండు నెలల్లో భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తారు. నిజామాబాద్ అర్బన్‌లోని బాలుర పాఠశాల, జుక్కల్‌లోని బిచ్కుంద, ఆర్మూర్‌లోని కమ్మర్‌పల్లి, బోధన్‌లో ఏటీసీలను ఇదివరకే ప్రారంభించారు. గత సంవత్సరం నుంచే ఇక్కడ విద్యార్థులకు ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఎల్లారెడ్డిలోని తాడ్వాయి, బాల్కొండలోని భీమ్‌గల్, నిజామాబాద్ అర్బన్‌లోని బాలికల ఏటీసీల్లో కూడా ప్రవేశాలు కల్పిస్తారు. వచ్చే నెల రెండో వారంలో ఈ ఏటీసీలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎల్లారెడ్డిలో ఏటీసీ నిర్మాణం జరుగుతోంది.

ప్రతి ఏటీసీలో ఆధునిక యంత్రాలు, పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో ఏటీసీకి దాదాపు రూ.6 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. మూడు సంవత్సరాల పాటు తరగతులు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యతను టాటా టెక్నాలజీస్ సంస్థ తీసుకుంటుంది. భిక్కనూరు మండలంలోని గుర్జకుంటలో ఏటీసీ కోసం కేటాయించిన స్థలాన్ని టాటా సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించినట్లు ఐటీఐల జిల్లా కన్వీనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఇందులో టెన్త్ పాసైన వారికి వివిధ కేటగిరీల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి, శిక్షణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# ఏపీ సచివాలయ ఉద్యోగుల కోత?

**(1వపేజీ తరువాయి)** హేతుబద్ధీకరణ చర్యలు తీసుకుంటోందన్నా రు. ఇప్పటికే వాలంటీర్ల వ్యవస్థను ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు సచివాలయాల వ్యవస్థనూ నిర్వీర్యం చేస్తోందన్నారు. సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న మార్పులతో ఉద్యోగుల్లో గందరగోళం నెలకొందని, ఇది కచ్చితంగా సచివాలయ ఉద్యోగులను తగ్గించే చర్య అని వైయస్సార్‌సీపీ పెన్షనర్స్, ఎంప్లాయిస్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు తెర తీసిందన్నారు. %ూశ్రీంశీ =ఖు౧% "వైఎస్ భారతికి అండగా వైఎస్ షర్మిల ! ఎమోషనల్ ట్వీట్..!" సచివాలయాల్లో 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నా, దాన్ని ప్రభుత్వం పూర్తిగా వదిలేసిందని ఆయన ఆరోపించారు. మరో వైపు 1.27 లక్షల ఉద్యోగుల్లో 15 వేల మంది ఎక్కువ అంటూ ప్రచారం చేస్తోందన్నారు. ఏటా 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వం, ఉన్న ఉద్యోగాలనే తొలగించి ఉద్యోగుల పొట్ట కొట్టిందన్నారు. పైగా ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు గడిచినా ఎన్నికల్లో చెప్పినట్టు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. రేషనలైజేషన్ పేరుతో జనాభా ప్రాతిపదికన సచివాలయాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి ఉద్యోగుల సంఖ్యను కూడా తగ్గించే ప్రక్రియను ప్రారంభించిందన్నా రు. ఈ మేరకు జీవో నెం.1 జారీ చేశారని తెలిపారు. ఉద్యోగులను జనరల్, టెక్నికల్ సిబ్బందిగా విభజించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, జనరల్ విభాగాలకు కేటాయించిన సిబ్బంది విధులకు సంబంధించి జీవో ఎంఎస్ నెం.3 జారీ చేసిన ప్రభుత్వం, టెక్నికల్ విభాగాలకు కేటాయించిన సిబ్బంది విధులకు సంబంధించి త్వరలోనే మరో జీవో విడుదల చేస్తామని ప్రకటించిందన్నారు. సచివాలయాలతో పాటు, రైతు భరోసా కేంద్రాల్లో కూడా ఉన్న 4 వేల ఖాళీ పోస్టులకు ప్రభుత్వం మంగళం పాడాలని నిర్ణయించిందని చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. ఈ విధంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం అవుతున్న యువత ఆశల మీద ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. ఇన్నాళ్లు ఒక్కో సచివాలయానికి ఒక్కో వీఆర్వో ఉంటే, ఇకపై కొన్ని చోట్ల రెండేసి సచివాలయాలకు కూడా ఒక్క వీఆర్వోనే పని చేయాల్సి ఉంటుందన్నారు. రేషనలైజేషన్ పేరుతో పంచాయతీ కార్యదర్శుల పోస్టులను కొన్ని చోట్ల ప్రభుత్వం తీసేసిందన్నారు. ఈ నిర్ణయం పట్ల పంచాయితీలు, పంచాయతీ సెక్రటరీల ప్రాముఖ్యతపై ఉద్యోగులు చాలా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కొన్ని పంచాయితీలకు ఒకటికన్నా ఎక్కువ సచివాలయాలు ఉన్నా కూడా ఉద్యోగుల కేటాయింపు సరిగ్గా జరగలేదని ఉద్యోగులు చెబుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఒకే ఉద్యోగికి రకరకాల పనులు కేటాయించడం వలన వారిపై పనిభారం పెరగడంతోపాటు వారిలో నైపుణ్యత కొరవడమే ప్రమాదం కూడా లేకపోలేదన్నారు.

# ప్రభుత్వానికి, వరంగల్ సీపీకి హైకోర్టు నోటీసులు!

**హైదరాబాద్-నవభూమి:** ఏప్రిల్ 27వ తేదీన వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించాలని భావిస్తున్న క్రమంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు వరంగల్ పోలీస్ కమీషనర్‌కు నోటీసులు జారీ చేసింది. సభకు అనుమతిని ఎందుకు నిరాకరించారో పూర్తి వివరాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు అత్యంత ఘనంగా లక్షలాది మందితో సభ నిర్వహించి మళ్లీ ప్రజాక్షేత్రంలో దూకుడుగా వెళ్లాలని భావిస్తున్న బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద సభను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తుంది. అక్కడ రైతులతో మాట్లాడి నిర్వహణకు కావలసిన నో అబ్జెక్షన్ పత్రాలు కూడా తీసుకుంది. ఇక సభ నిర్వహణ కోసం శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం తదితర ఇతర విషయాలతో పర్మిషన్ కోసం బీఆర్ఎస్ నేతలు పోలీసులను ఆశ్రయించారు. హైకోర్టుకు బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే మార్చి 28వ తేదీ తో పాటు, ఏప్రిల్ 4వ తేదీన రెండుసార్లు సభ అనుమతి కోసం పోలీసులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎటు తేల్చుకోకపోవ టంతో బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం మేరకు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో హైకోర్టు నిన్న విచారణ జరిపింది. హైకోర్టులో ఇరు వర్గాల వాదనలు తాము సభ నిర్వహించు కోవడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నామని, రైతుల వద్ద నుండి కూడా నిరభ్యంతర పత్రాలను తీసుకున్నామని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ప్రభుత్వం తరపు న్యాయవాది సభకు అనుమతి ఇవ్వడానికి ఇంకా కొన్ని అంశాలను పరిశీలించ వలసి ఉందని, ఇంటెలిజెన్స్ నివేదికతో పాటు శాంతిభద్రతల సమస్యలు, పార్కింగ్, స్థా పూర్తి వివరాలు సమర్పించాలన్న హైకోర్టు దీంతో ఇరువర్గాల వాదనలు పరిశీలిస్తోంది.

## సోనియా, రాహుల్‌కు ఈడీ భారీ షాక్..!

**(1వపేజీ తరువాయి)** మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సోనియా, రాహుల్ ఆస్తుల్ని త్వరలో స్వాధీనం చేసుకోబోతోంది. సోనియా, రాహుల్ వాటాదారులుగా ఉన్న యంగ్ ఇండియన్ సంస్థ గతంలో కాంగ్రెస్ పార్టీ పత్రిక నేషనల్ హెరాల్డ్ ను నడిపిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ను స్వాధీనం చేసుకునే క్రమంలో భారీగా డబ్బులు చేతులు మారాయని ఈడీ అభియోగాలు మోపింది. వీటికి సంబంధించి అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ యజమానులకు నిన్న ఈడీ నోటీసులు పంపింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను ఒకప్పుడు ప్రచురించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ను యంగ్ ఇండియా కొనుగోలు చేయడంలో ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు అభియోగాల్లో పేర్కొంది. యంగ్ ఇండియన్ రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను నియంత్రించడానికి అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ దీన్ని దురుద్దేశపూర్వకంగా స్వాధీనం చేసుకున్నారని ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న సుబ్రమణ్యస్వామి గతంలో ఆరోపించారు.దీనిపైనే కేసు నమోదు చేసిన ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఇందులో అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులకు సంబంధించిన రూ.988 కోట్ల నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని మనీ లాండరింగ్ చేసినట్లు ఆరోపణలు నిర్ధారణ కావడంతో 2023లో ఈ అటాచ్‌మెంట్ మొదలైంది. దీన్ని తాజాగా ఈడీ నిర్ధారించింది.

## కొత్త ప్రాజెక్టులపై దృష్టి

**(1వపేజీ తరువాయి)** లేకుండా ముందు చూపుతో డిజైన్లు రూపొందించాలి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించి ఆ మేరకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని సీఎం సూచించారు. %ూaణ% మీర్ ఆలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలి. ఇక్కడి అభివృద్ధి ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని జూ పార్కును అప్‌గ్రేడ్ చేయాలి. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలి. అభివృద్ధి ప్రతిపాదనలన్నీ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఉండాలి... అని ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేంద్ర రెడ్డి, శ్రీనివాస రాజు, మున్సిపల్ శాఖ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వీడిన పాస్టర్ ప్రవీణ్ మృతి మిస్టరీ

**(1వపేజీ తరువాయి)** ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే అని తేల్చేశారు. దారిలో హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం షాపులకు వెళ్లారన్నారు. దారిలో ప్రవీణ్ కు మూడుసార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని ఆయన వెల్లడించారు. జగ్గయ్యపేట వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతతో ప్రమా దం తప్పిందన్నారు. కీసర టోల్ ప్లాజా వద్ద అదుపు తప్పి ప్రవీణ్ కింద పడిపోయారన్నారు. కీసర వద్ద ప్రవీణ్‌కు సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారని తెలిపారు. గుంటుపల్లి దగ్గర పాస్టర్ ప్రవీణ్ కాసేపు ఆగారని, బంకులోకి వచ్చేటప్పటికే బండిపై నుంచి లగేజ్ పక్కకు ఒరిగిపోయిందన్నారు. విజయవాడ రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ కండిషన్‌ను ఆటోడ్రైవర్ చూశారని, ట్రాఫిక్ ఎస్ఐ సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారని తెలిపారు. కండిషన్ బాగాలేదు, వెళ్లవద్దని చెప్పినా ప్రవీణ్ ముందుకెళ్లారన్నారు. హెడ్ లైట్ పగిలిపోవడంతో రైట్ సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారన్నారు. ఏలూరులో మూడోసారి పాస్టర్ ప్రవీణ్ మద్యం కొనుగోలు చేశారన్నారు. మద్యం షాపునకు వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయిందన్నారు.

## బీఆర్ఎస్ నేతకు పరువునష్టం దావా నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని గులాబీ నేతకు టీజీపీఎస్సీ ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీజీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పనట్లైతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీజీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది.

గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల పెట్టిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీజీపీఎస్సీ చెప్పాలన్నారు. టీజీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.

18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీజీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది.

## తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్‌కి ప్రీతిజింటా..

**సికింద్రాబాద్-నవభూమి:** హనుమాన్ జయంతినిపురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా (%జూతీవఱఎ ఓఱఅ్ఖు%) తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈరోజు (శనివారం) ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి సాయంత్రం ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




# బొమ్మ తుపాకీతో బ్యాంకు దోపిడీకి వ్యక్తి యత్నం..



**కోల్‌కతా– నవభూమి:** ఒక వ్యక్తి అప్పులపాలయ్యాడు. దీంతో బ్యాంకు నుంచి తీసుకున్న ఇంటి రుణం చెల్లించలేకపోయాడు. ఈ నేపథ్యంలో ఏకంగా ఆ బ్యాంకును దోచుకునేందుకు ప్లాన్ చేశాడు. బొమ్మ తుపాకీతో బ్యాంకు సిబ్బంది, కస్టమర్లను బెదిరించాడు. అయితే అది పేలని గన్ అని తెలియడంతో అతడ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. 31 ఏళ్ల దలీమ్ బసు పోస్టాఫీసులో ఉద్యోగం చేస్తున్నాడు. జాతీయ బ్యాంకు నుంచి హౌస్ లోన్ తీసుకున్నాడు. అప్పులపాలు కావడంతో వాయిదాలు చెల్లించలేకపోయాడు.కాగా, తన అప్పులు, ఇంటి రుణం నుంచి బయటపడేందుకు ఏకంగా ఆ బ్యాంకును దోచుకోవాలని బసు ప్లాన్ వేశాడు. ఏప్రిల్ 11న సాయంత్రం 3 గంటల సమయంలో సర్వే పార్క్ ప్రాంతంలోని బ్యాంకులోకి ప్రవేశించాడు. టాయ్ గన్ బయటకు తీసి బ్యాంకు సిబ్బంది, కస్టమర్లను బెదిరించాడు. వారి వద్ద ఉన్నవన్నీ తనకు ఇచ్చేయాలని డిమాండ్ చేశాడు.మరోవైపు బసు చేతిలో ఉన్నది పేలని బొమ్మ తుపాకీ అని బ్యాంకు మేనేజర్, కస్టమర్లు గ్రహించారు. దీంతో అతడ్ని వెనుక నుంచి పట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకుని అక్కడకు వచ్చిన పోలీసులకు బసును అప్పగించారు. దీంతో అతడ్ని అరెస్ట్ చేశారు. టాయ్ గన్‌తోపాటు ఒక కత్తిని కూడా బసు నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మొరాయించిన గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం .. దేశవ్యాప్తంగా నిలిచిపోయిన యూపీఐ పేమెంట్స్



**హైదరాబాద్ – నవభూమి:** డిజిటల్ పేమెంట్ సర్వీసులకు ఇవాళ బ్రేక్ పడింది. ఉదయం నుంచి యూపీఐ పేమెంట్స్ సరిగా జరగడం లేదు. దేశవ్యాప్తంగా ఇవాళ ఆ సమస్య ఉత్పన్నమైంది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయిస్తున్న నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హోటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా.. ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపిస్తున్నాయి.దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వస్తున్నట్లు.. సోషల్ మీడియా యూజర్ల ద్వారా స్పష్టమవుతోంది. బిల్ పేమెంట్స్ దగ్గర సమస్య రావడంతో.. అందరూ క్యాష్ అడుగుతున్నారు. దీంతో కొందరు కస్టమర్లు వెనుదిరిగి పోవాల్సి వస్తోంది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఇవాళ మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ప్లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

# తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం..

### గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా గెజిట్‌లో పది చట్టాలు



**చెన్నై–నవభూమి:** తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకున్నది. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేసింది. ఒక రాష్ట్రం ఇలా చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తమిళనాడు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఏప్రిల్ 11న ఆ రాష్ట్ర గెజిట్‌లో పది చట్టాలను అధికారికంగా నోటిఫై చేసింది. ఈ చట్టాలను గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. అయితే గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదం తెలుపకపోవడంతో ప్రత్యేక సమావేశంలో వాటిని తిరిగి ఆమోదించారు. ఆ తర్వాత రాష్ట్రపతికి పంపారు.కాగా, భారత రాజ్యాంగం ప్రకారం సాధారణంగా ఒక బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తర్వాత గవర్నర్‌కు పంపుతారు. గవర్నర్ ఆమోదిస్తే ఆ బిల్లు చట్టంగా మారుతుంది. అలాగే గవర్నర్ తన సమ్మతిని నిలిపివేయవచ్చు. పునఃపరిశీలన కోసం బిల్లును ప్రభుత్వానికి తిరిగి పంపవచ్చు. లేదా రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు. అయితే తిరిగి వచ్చిన బిల్లును మార్పులతో లేదా మార్పులు లేకుండా మళ్లీ శాసనసభ ఆమోదించినట్లయితే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాలి. దానిని మళ్లీ రిజర్వ్ చేయలేరు. హైకోర్టు లేదా కేంద్రం పరిధిలోని అంశాలను ప్రభావితం చేసే బిల్లు మాత్రం తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లాలి.మరోవైపు తమిళనాడు ప్రభుత్వం పంపిన పలు బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించలేదు. అలాగే అసెంబ్లీ తిరిగి ఆమోదించిన ఈ బిల్లులను తప్పుగా రాష్ట్రపతికి పంపడం న్యాయపరమైన సవాలుకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపిన గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తిరిగి ఆమోదించిన బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన 2023 నవంబర్ 18 నాడు ఆ బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.కాగా, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టాలు (రెండవ సవరణ) 2022, తమిళనాడు ఫిషరీస్ యూనివర్శిటీ (సవరణ) చట్టం 2020 (గతంలో తమిళనాడు డాక్టర్ జే జయలలిత ఫిషరీస్ యూనివర్సిటీగా ఉన్న పేరు మార్పు), ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించే అధికారాన్ని గవర్నర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు వంటి చట్టాలను గవర్నర్, రాష్ట్రపతి అనుమతి లేకుండానే ప్రభుత్వ గెజిట్‌లో నోటిఫై చేశారు. ఈ సందర్భంగా డీఎంకే అంటే చరిత్రను సృష్టించడం అని సీఎం ఎంకే స్టాలిన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయం : మమతా బెనర్జీ



**కోల్‌కతా–నవభూమి:** పశ్చిమ బెంగాల్‌లో కొత్త వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీతెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టాన్ని కేంద్రం రూపొందించిందని, దీనికి సమాధానాలు కేంద్రమే ఇస్తుందని ఆమె అన్నారు. అన్ని మతాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని, అందరూ శాంతియుతంగా ఉండాలని, మతం పేరుతో విద్వేషాలకు పాల్పడవద్దు అని, ప్రతి ఒక్కరి జీవితం విలువైందని, రాజకీయాల కోసం అల్లర్లు సృష్టించవద్దు అని, హింసను ప్రేరేపించి సమాజానికి హాని చేయవద్దు అని ఆమె తెలిపారు.వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. మాల్దా, ముర్షీదాబాద్, సౌత్ 24 ప్రగనాస్, హూగ్లీ జిల్లాల్లో ఈ ఆందోళనలు చేపట్టారు. అనేక వాహనాలు, పోలీసు వ్యాన్లకు నిప్పుపెట్టారు. భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు. చట్టాన్ని మనం చేయలేదని, కేంద్రమే ఆ చట్టం చేసిందని, మీరు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ సమాధానాన్ని రాబట్టాలని ఆమె అన్నారు.

# రోడ్డుపై ఉన్న ఆవులకు రొట్టెలు పెట్టిన వ్యక్తి.. పొగుడుతారనుకుంటే కారు ఆపి మరీ క్లాస్ పీకిన ఢిల్లీ సీఎం




**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రతిరోజూ అదే రోడ్డుపై వెళ్లే ఢిల్లీలోని ఓ వ్యక్తికి ఆవులు కనిపించగా.. వాటి ఆకలి తీర్చాలని భావించి నేడు ఇంటి నుంచి రొట్టెలు తీసుకు వచ్చారు. రోడ్డపై ఆగి మరీ వాటికి రొట్టెలు వేశారు. అయితే అదే సమయంలో ఆ రోడ్డుపై ముఖ్యమంత్రి రేఖా గుప్తా కాన్వాయ్ వెళ్తుండగా.. సీఎం ఈ విషయాన్ని గుర్తించారు. వెంటనే కాన్వాయ్ ఆపి మరీ రొట్టెలు పెట్టిన వ్యక్తి దగ్గరకు వచ్చారు. అంతా అతడిని పొగుడుతారేమోనని భావించగా.. సీఎం మాత్రం మరోసారి ఇలా చేయద్దని చెబుతూ క్లాస్ పీకారు. మరి ముఖ్యమంత్రి అలా ఎందుకు చేశారో మనం ఇప్పుడు తెలుసుకుందాం పండడి.దేశ రాజధాని ఢిల్లీలో శనివారం రోజు కారు నడుపుతూ వెళ్తున్న ఓ వ్యక్తి.. అక్కడే ఉన్న ఆవులకు రొట్టెలు పెట్టారు. అయితే రోజూ అదే దారిలో వెళు తుండగా వాటిని గమనించి ఇంటి నుంచి వాటిని తీసుకొచ్చారు. మంచి ఉద్దేశంతోనే ఆయన ఇదంతా చేస్తుండగా.. అదే సమయంలో ఆ దారిపై వెళ్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆ విషయాన్ని గుర్తించారు. వెంటనే తాను వెళ్తున్న కాన్వాయ్‌ను ఆపి మరీ సదరు వ్యక్తి దగ్గరకు వచ్చారు. రెండు చేతులా నమస్కారం చేస్తూనే ఆయనతో ముచ్చటించారు. అయితే అంతా అనుకున్నట్లుగా ఆమె.. ఆయన్ను పొగడలేదు. మరోసారి పొరపాటును కూడా ఇలా చేయకండి చెప్పారు.
ముఖ్యంగా రొట్టెలను విసరడం బాగాలేదని.. రొట్టెలను ఆహారంగా మాత్రమే చూడాలని వివరించారు. అదే మన సంస్కృతి, విస్వాసం, గౌరవాలకు గుర్తింపు అని పేర్కొన్నారు. అంతేకాకుండా మీకు నిజంగానే ఇలా వాటి కడుపు నింపాలని అనిపిస్తే గోశాలకు వెళ్లాలని.. కానీ రోడ్డుపై ఉన్న ఆవులకు ఇలా ఆహారం వేయడం వల్ల అవి ఇక్కడే ఉంటున్నాయని చెప్పారు. దాని వల్ల రోడ్డుపై ప్రయాణాలు చేస్తున్న వారందరూ ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇదంతా వివరించగా రొట్టెలు వేసిన వ్యక్తి కూడా క్షమాపణలు చెప్పి మరీ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఢిల్లీ సీఎం అతడితో మాట్లాడుతున్నప్పుడు పలువురు దీన్ని వీడియోగా తీశారు. దీన్ని కాస్తా ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ప్రజలంతా ఆహారాన్ని గౌరవించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అగౌరవ పచకూడదని చెప్పుకొచ్చారు. అలాగే జంతువుల కడుపు నింపాలంటే గోశాలలకు వెళ్లాలని సూచించారు. బీజేపీ సర్కారు గోశాలల కోసం భారీగానే డబ్బులు ఖర్చు చేస్తోంది. ముఖ్యంగా దేశ రాజధానిలో మోడల్ గోశాలలు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు కేటాయించింది.

# గర్ల్‌ఫ్రెండ్‌ను సూట్‌కేస్‌లో పెట్టి కాలేజీ హాస్టల్‌కి తీసుకొచ్చేందుకు స్కెచ్ వేసి.. అడ్డంగా దొరికిపోయాడు!



**న్యూఢిల్లీ–నవభూమి:** సూట్‌కేసులో తన గర్ల్‌ఫ్రెండ్‌ను దాచిపెట్టి.. హాస్టల్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నించిన విద్యార్థి సెక్యూరిటీ గార్డులకు దొరికిపోయాడు. అతడు తీసకొస్తున్న సూట్‌కేసు అనుమానాస్పదంగా ఉండటంతో సెక్యూరిటీ అపి.. తనిఖీ చేశారు. దీంతో అతడి ప్లాన్ ఫెయిల్ అయ్యింది. జిందాల్ యూనివర్సిటీలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. భద్రతా సిబ్బంది సూట్‌కేసును తెరుస్తుండగా.. అందులో ఒక అమ్మాయి ఇరక్కుని ఉండటం వీడియోలో కనిపిస్తోంది. తోటి విద్యార్థులు ఈ దృశ్యాన్ని కెమెరాలో రికార్డ్ చేసి.. ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టారు. సూట్‌కేసులో అమ్మాయి ఉందన్న విషయం హాస్టల్ సిబ్బందికి లేదా విశ్వవిద్యాలయ అధికార యంత్రాంగానికి ఎలా తెలిసిందనేది తెలియరాలేదు. ఆ అమ్మాయి అదే విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థిని లేదా బయటి వ్యక్తి అనేది స్పష్టంగా తెలియదు. అయితే, ఆ విద్యార్థికి ఆమె స్నేహితురాలని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొన్నారు.
కొన్ని నివేదికల ప్రకారం.. సూట్‌కేసును విద్యార్థి తీసుకొస్తుండగా.. ఇనుప రాడ్డును ఢీకొనడంతో లోపలి ఉన్న అమ్మాయి అరిచింది. ఆమె కేక వినడంతో సెక్యూరిటీ గార్డులకు పట్టుబడింది. ఈ ఘటనపై జిందాల్ యూనివర్సిటీ యంతాంగ్రం కా అధికారిక ప్రకటన లేదు. ఈ వీడియో హాస్టల్‌లో భద్రతపై సందేహాలను లేవనెత్తుతోంది. ఆ విద్యార్థి లేదా అమ్మాయిపై ఎలాంటి చర్య తీసుకున్నారో వెల్లడించలేదు. మరోవైపు, ఈ వీడియోపై సోషల్ మీడియాలో మీమ్స్, జోకులు తెగ పేలుతున్నాయి.'సూట్‌కేసులోని ఆ అమ్మాయి.. అది తెరుస్తున్నప్పుడు ఫోటో కోసం పోజులిచ్చిన పసుపు చొక్కా ఆ అబ్బాయిను హాల్ ఆఫ్ ఫేమ్‌లో పెట్టాలి' అని ఒకరు.. 'ఈ రోజుల్లో సూట్‌కేసులు అనేక పనులకు వాడేస్తున్నారు.. ఏది ఏమైనప్పటికీ నేను కూడా ఇలా ప్రయత్నిద్దామంటే నా వయస్సు దాటిపోయింది' అని మరొకరు చమత్కారంగా ట్వీట్ చేశాడు. అయితే, 'మా హాస్టల్‌లో కూడా ఒకసారి ఇలా జరిగింది' ఓ డాక్టర్ దీనిపై కామెంట్ పెట్టాడు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# పాకిస్థాన్‌లో భూకంపం.. జమ్మూ కశ్మీర్‌లోనూ ప్రకంపనలు



**పాకిస్థాన్–నవభూమి:** పొరుగు దేశం పాకిస్థాన్ లో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. పాక్ రాజధాని ఇస్లామాబాద్ సమీపంలో శనివారం మధ్యాహ్నం 1 గంట (స్థానిక కాలమానం ప్రకారం) సమయంలో భూ ప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది.
భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి జమ్మూకశ్మీర్‌లోనూ భూమి కంపించింది.

# మహిళలను కించపరచడం ఆ పార్టీ నేతలకు అలవాటే..

**చెన్నై–నవభూమి:** మహిళలను కించపరిచేలా వ్యాఖ్యానించడం డీఎంకే నేతలకు అలవాటేనని అన్నాడీఎంకే ఎమ్మెల్యే, మాజీ మంత్రి సెల్లూరు రాజు పేర్కొన్నారు. మదురై పశ్చిమ శాసనసభ నియోజకవర్గంలోని ఏర్కుడి అచ్చుపత్తులో అమ్మాపార్కు నిర్మాణానికి శుక్రవారం ఉదయం జరిగిన భూమిపూజలో సెల్లూరు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్ముడిని డీఎంకే ఉపప్రధాన కార్యదర్శి పదవినుండి తొలగించిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, మంత్రి పొన్ముడి మాత్రమే కాదు, డీఎంకే నేతల్లో పలువురు మహిళలకు వ్యతిరేకంగా, బడుగు బలహీన వర్గాల మహిళలను కించపరిచేలా వ్యాఖ్యానించడం అలవాటేనన్నారు. ఈ సంస్కృతి దివంగత ముఖ్యమంత్రి కరుణానిధి హయాం నుంచే టీవీ సీరియల్‌లా కొనసాగుతోందని విమర్శించారు. పొన్ముడికి వ్యతిరేకంగా ఉన్న ఆరోపణలు, ఫిర్యాదులు గతంలో కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ దృష్టికి వెళ్ళినా పట్టించుకోలేదని, అయితే డీఎంకే ఎంపీ కనిమొళి పొన్ముడిని తీవ్రంగా విమర్శించినందువల్లే ఆయన్ను పార్టీ నుండి తప్పించారన్నారు.రాష్ట్రంలో ఎటుచూసినా అన్యాయం, అక్రమాలు, మహిళలపై లైంగిక వేధింపులు, మాధకద్రవ్యాల వినియోగం బాగా పెరిగిందని అందువల్ల డీఎంకే ప్రభుత్వంపై రాష్ట్రప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. 2026 ఎన్నికల్లో మళ్ళీ అన్నాడీఎంకే ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సెల్లూరు రాజు జ్యోష్యంచెప్పారు.

# రాష్ట్రపతి బిల్లులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు..

### మూడు నెలల్లోగానే నిర్ణయం తీసుకోవాలని సూచన



**న్యూఢిల్లీ–నవభూమి:** రాష్ట్రపతి బిల్లులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు.. మూడు నెలల్లోగానే నిర్ణయం తీసుకోవాలని సూచన రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగానే నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం ఇదే తొలిసారి కాగా అంతా ఆశ్చర్యపోతున్నారు. 2021లో తమిళనాడు గవర్నర్‌గా నియమితులైన మాజీ ఐపీఎస్ అధికారికి ఆర్.ఎన్. రవి కుమార్‌కు.. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య తరచుగా వివాదాలు సాగుతున్నాయి. ముఖయంగా గవర్నర్ బీజేపీ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని.. బిల్లులు, నియామకాలను అడ్డుకుంటున్నారని స్టాలిన్ సర్కారు ఆరోపిస్తుంది. ముఖ్యంగా తాము పంపిన 10 బిల్లులను చాలా కాలంగా ఆయన దగ్గరే ఉంచుకుంటున్నారని కోర్టును ఆశ్రయించింది. చాలా రోజులుగా దీనిపై విచారణ సాగుతుండగా.. ఇటీవలే సుప్రీం కోర్టు షాకింగ్ తీర్పు ఇచ్చింది.
ముఖ్యంగా తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్ రవి కుమార్ అలాగే ఉంచడం రాజ్యాంగ విరుద్ధం అని ఇటీవలే సుప్రీం కోర్టు తెలిపింది. ఏదైనా బిల్లును మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం ఆపాల్సి వస్తే.. అందుకు గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు కేవలం ఒక్క నెల మాత్రమేనని వివరించింది. శాసన సభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ మంత్రి మండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని ఆపాలనుకుంటే మూడు నెల్లలోగా అలంటి బిల్లును శాసన సభకు తిరిగి పంపించాలని సూచించింది.
గవర్నర్ ఈ కాల నిర్దేశాన్ని పాటించకపోతే ఆయన చర్యలపై కోర్టులు న్యాయ సమీక్ష కూడా జరపొచ్చుని.. సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. మంత్రి మండలి సలహా మేరకు పని చేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణా అధికారులు లేవని వివరించింది. రాజ్యాంగంలోని 200వ అధికరణ ప్రకారం.. కొన్ని సవరణలతో బిల్లును తిరిగి శాసన సభకు పంపొచ్చుని.. అయితే శాసనసభ దాన్ని తిరిగి పంపింతే గవర్నర్ కచ్చితంగా దానికి ఆమోదం తెలపాల్సిందేనని స్పష్టం చేసింది. ఒకవేల బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, రాష్ట్ర విధానాలకు వ్యతిరేకంగా ఉందని భావిస్తే దాన్ని రాష్ట్రపతి పరిశీలనకు పంపొచ్చుని సూచించింది.

# బెంగాల్‌లో చెలరేగిన హింస.. రైల్వే ట్రాక్‌లు ధ్వంసం



**న్యూఢిల్లీ–నవభూమి:** వక్ఫ్ చట్టం, 1995 సవరణలను చేస్తూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంపై ముస్లిం సమాజంతోపాటు ప్రతిపక్ష రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ చట్టం వక్ఫ్ స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తాయని, మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తాయని విమర్శకులు వాదిస్తున్నారు. వక్ఫ్ బోర్డులలో ముస్లింయేతర సభ్యుల చేరిక వక్ఫ్ బోర్డుల మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని.. మైనారిటీ సంస్థలకు రాజ్యాంగ రక్షణలను ఉల్లంఘిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై ముస్లిం సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ్ బెంగాల్‌లో శుక్రవారం చేపట్టిన ఆందోళనలు హింసకు దారితీశాయి. కనీసం రెండు ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. మైనారిటీలు అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలోని నిమ్తితా, సూతిలో శుక్రవారం నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణ ఉద్రిక్తతలకు దారితీసింది. నిమ్తితా రైల్వే స్టేషన్‌లో నిరసనకారులు గంటల తరబడి రైలు పట్టాలను దిగ్బంధించి.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో నిరసనకారులు భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వడంతో పలువురు గాయపడ్డారు.
పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌ను ఆ ప్రాంతంలో మోహరించారు. తాజా సమాచారం ప్రకారం.. పరిస్థితి చాలా వరకు అదుపులో ఉంది. ముర్షిదాబాద్ జిల్లాలోని సూతి పోలీస్ స్టేషన్ పరిధిలోని సజూర్ క్రాసింగ్ ప్రాంతంలోనూ నిరసనకారులు, రాష్ట్ర పోలీసు సిబ్బంది మధ్య ఘర్షణలు చెలరేగాయి. పోలీసు సిబ్బందిపై నిరసనకారులు రాళ్లు రువ్వడంతో పాటు నాటు బాంబులు విసిరినట్టు సమాచారం.
ఈ ఘటనలో పోలీసు సిబ్బందితో పాటు సాధారణ పౌరులు గాయపడ్డారు. ఆ గుంపుపై పోలీసులు లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. పరిస్థితిని అదుపులో ఉంచడానికి అదనపు బలగాలను ఆ ప్రాంతంలో మోహరించారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత ఇంకా కొనసాగుతోంది.
దక్షిణ 24 పరగణాల జిల్లాలోని అమ్తాలా ప్రాంతంలో కూడా ఆందోళనలు హింసకు దారితీశాయి. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న ఆందోళనకారులు స్థానిక పోలీసు సిబ్బందిపై దాడి చేశారు. పోలీసులు ప్రతిఘటించడంతో జాతీయ రహదారి 117పై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని చంప్‌దానిలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది.
ప్రతిపక్ష నేత సువేందు అధికారి మాట్లాడుతూ.. ఒక వర్గం నిరసనలతో రాష్ట్రం పెద్ద ఎత్తున హింస, అరాచకం, చట్టరాహిత్యాన్ని చూస్తోందని ఆరోపించారు. "భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నామని, దేశంలోని చట్టాన్ని వ్యతిరేకిస్తామని స్పష్టంగా చెప్పిన ఈ వ్యక్తులు వీధుల్లోకి వచ్చారు. ఇష్టానుసారంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు.. తీవ్రవాద మూకలతో ప్రజల భద్రత రాజీ పడింది' అని ఆయన మండిపడ్డారు.
హింసాత్మక ఘటనలపై బెంగాల్ గవర్నర్ కార్యాలయం స్పందించింది. పరిస్థితిని అదుపులో ఉంచడానికి తక్షణ,కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్‌కు రాజ్‌భవన్ నుంచి సందేశం వెళ్లింది. అనంతరం గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ వీడియో విడుదల చేస్తూ.. "బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో కొంతమంది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని తనకు ఆందోళనకరమైన నివేదికలు అందుతున్నాయి..రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సమాచారం అందడంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో నేను చర్చించాను" అని ఆయన తెలిపారు.
'కొన్నిచోట్ల ఈ రోజు కూడా అల్లర్లు జరిగినప్పుడు ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిగాయి. దుండగులపై ప్రభుత్వం చాలా కఠిన చర్యలు తీసుకుంటుందని, అల్లర్లు పెరగడానికి అనుమతించదని చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చారు. దుండగులపై అన్ని చర్యలు తీసుకుంటారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి అనుమతించం' అని గవర్నర్ హెచ్చరించారు.

# ఆదాయపు పన్ను రూ.314 కోట్లు కట్టండి.. వలస కూలీకి ఐటీ నోటీసు

**ముంబై– నవభూమి:** మహారాష్ట్రలో ఓ కూలీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి రూ.314 కోట్ల పన్ను నోటీసు అందింది. ముంబై, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలో ఓ కూలీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి రూ.314 కోట్ల పన్ను నోటీసు అందింది. అసలే ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్న సమయంలో ఆదాయపు పన్ను శాఖ కోట్లాది రూపాయల నోటీసు పంపడంతో ఆ వలస కూలీ అస్వస్థతకు గురయ్యాడు.ప్రస్తుతం అతను దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. చంద్రశేఖర్ పండిట్ రావు కోహడ్ కొన్ని రోజులుగా నాగ్‌పూర్‌లో నెలకు రూ.15 వేలకు కూలీగా పని చేస్తున్నాడు.

# ముర్షీదాబాద్‌లో కేంద్ర బలగాలు.. కోల్‌కతా హైకోర్టు ఆదేశం

**కోల్‌కతా–నవభూమి:** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లాలో చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారడం, ముగ్గురు మృతి చెందడంతో కోల్‌కతా హైకోర్టు తక్షణ చర్యలకు దిగింది. కేంద్ర బలగాలను మోహరించాలని శనివారంనాడు ఆదేశించింది.
జముస్లింల అధిపత్యం ఉన్న ముర్షీదాబాద్ జిల్లాలో నిరసనకారులు శుక్రవారంనాడు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి రోడ్లను దిగ్బంధించారు. అడ్డుకున్న భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. పోలీసు వాహనాలతో సహా పలు వాహనాలకు నిప్పుపెట్టారు. మాల్దా, ముర్షీదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలో ఈ నిరసనలు కొనసాగాయి. ఈ ఘర్షణలకు సంబంధించి 110 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. సూతి ఏరియాలో 70 మందిని, శంషేర్ గంజ్ ప్రాంతం నుంచి 41 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.
కాగా, హింసాత్మక ఘటనలతో అట్టుడికిన ప్రాంతాల్లో శనివారం ఉదయం కూడా ఉద్రిక్త పరిస్థితి కొనసాగింది. ముగ్గురు మృతి చెందినట్టు పోలీసులు ధ్రువీకరించారు. దీంతో ముర్షీదాబాద్ జిల్లాలో పలు నిషేధాజ్ఞలు విధించారు. ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేశారు. సూతి, శంషేర్ గంజ్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎలాంటి వందతుల వ్యాప్తి చేయరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.
తాజా ఘటనలపై బీజేపీ విరుచుకుపడింది. పరిస్థితిని సమర్ధవంతంగా అదుపు చేయలేకుంటే కేంద్ర సాయం తీసుకోవాలని మమతాబెనర్జీ ప్రభుత్వంపై విమర్శల దాడి చేసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
ఆదివారం
13 | ఏప్రిల్ | 2025




## మంత్రులకు ఇన్నోవా క్రిస్టా కారే ఫేవరేట్.. రూ.2.71 కోట్లు పెట్టి 8 కార్లు కొన్న రాష్ట్ర ప్రభుత్వం



**తిరువనంతపురం-నవభూమి:** కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇన్నోవా కార్లను ఖరీదు చేసేందుకు రూ.2.71 కోట్లు ఖర్చు చేసింది. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న మంత్రుల కోసం ఇన్నోవా కార్లను కొనుగోలు చేశారు. సుమారు 8 ఇన్నోవా క్రిస్టా కార్లను ప్రభుత్వం ఖరీదు చేసింది. దానికి రూ.2.71 కోట్లు అయినట్లు సీఎం పినరయి విజయన్ తెలిపారు. మంత్రుల కోసం కొన్న కార్ల విషయాన్ని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే ఎల్డోస్ పీ కున్నప్పిల్లి వేసిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. కేరళ మంత్రులు అందరూ ఇన్నోవా క్రిస్టా కారునే ఫేవరేట్ చెప్పినట్లు సీఎం తెలిపారు.

2022 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం 8 ఇన్నోవా క్రిస్టా కార్లను ఖరీదు చేసింది. కే రాజన్, రోషీ ఆగస్టిన్, సాజి చెరియన్, పీ ప్రసాద్, వీ శివన్‌కుట్టి, మహమ్మద్ రియాస్, వీణా జార్జ్, అబూ రహిమాన్ మంత్రులు ఆ కార్లను వాడుతున్నారు. ఇక 2024లో మరో మూడు కార్లను ఖరీదు చేశారు. వీఎన్ వాసవన్, ఆర్ బిందు, జీఆర్ అనిల్ కోసం కార్లు కొన్నట్లు చెప్పారు. 2022లో ఒక్కొక్క కారు 24.28 లక్షలు కాగా, 2024లో ఆ కార్లు ఒక్కొక్కటి 25.78 లక్షలు పడినట్లు తెలుస్తోంది. 13 మంది మంత్రులకు కార్లను రీప్లేస్ చేసినట్లు సీఎం విజయన్ వెల్లడించారు.



## సహాయ ఆచార్యులకు ఇది తీరని అన్యాయం

తెలంగాణలో రాష్ట్రస్థాయి స్వయంప్రతిపత్తి గల 12 ప్రభుత్వ యూనివర్సిటీలు పనిచేస్తున్నాయి. పన్నెండేళ్లకు పైగా శాశ్వత ప్రాతిపదిక ఆచార్యుల ఉద్యోగ భర్తీ నిరీక్షణకు ముగింపు పలుకుతూ తెలంగాణ ప్రభుత్వం ఒక ముందడుగు వేసింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నియామకమైన అత్యున్నత కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదిస్తూ జీవో నెంబర్ 21ను తీసుకొచ్చింది. ఫలితంగా రాష్ట్రంలోని 12 ప్రభుత్వ యూనివర్సిటీలకు మార్గదర్శకాలు వెలువడ్డాయి. అయితే ఈ మార్గదర్శకాల ద్వారా మహాభారతంలోని బర్బరీకుడి లాగా యూనివర్సిటీల పార్ట్ టైం సహాయ ఆచార్యులు బలి కానున్నారు. వీరు వేరువేరు ఉద్యోగాలు చేసుకునే ఇచ్ఛాపూర్వక పార్ట్ టైం ఆచార్యులు కాదు. యూనివర్సిటీలలోనే పూర్తి సమయం కేటాయిస్తూ, సమస్త పనులు నిర్వహిస్తూ కూడా యాజమాన్యం చేత ఉద్దేశపూర్వకంగా పార్ట్ టైం ఆచార్యులుగా పిలువబడుతున్న పీడితులు.విషయాన్ని సంక్షిప్తంగా అర్థం చేసుకోవాలంటే... 12 యూనివర్సిటీలకు కలిపి మంజూరైన సహాయ ఆచార్యుల పోస్టులు 1524. అయితే కేవలం 463 మంది మాత్రమే నియమించబడగా, 1061 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీ పోస్టులతో విద్యాబోధన, పరిశోధన యూనివర్సిటీలలో సమగ్రంగా జరగదు, కాబట్టి కాంట్రాక్టు పద్ధతిన సహాయ ఆచార్యులను తీసుకొచ్చారు. వీరికి వారానికి 16 గంటల బోధన చేయాలనే నిబంధన పెట్టి, ప్రతి నెలా జీతం ఇస్తున్నారు. నిజానికి శాశ్వత సహాయ ఆచార్యుని జీతంలో 30 నుంచి 40 శాతం కూడా వీరి జీతం ఉండదు.

తెలంగాణ ఉద్యమ సమయంలో కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థలేని తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తానని కేసీఆర్ చెప్పారు. విద్యార్థి ఉద్యమ ఫలితంగా కావలసిన బోధన కోసం పూర్తి మొత్తంలో కాంట్రాక్టు పద్ధతిన తీసుకునే క్రమంలో 2014లో నూతనంగా ఏర్పాటైన కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఒక సర్క్యులర్ విడుదల చేసింది. ఫలితంగా కాంట్రాక్టు వ్యవస్థ కంటే దారుణమైన ఈ పార్ట్ టైం ఆచార్య వ్యవస్థ ఇక్కడ నుంచి అధికమైంది. వీరికి ఒక గంటకు 700 రూపాయలు చెల్లిస్తారు. సెలవు రోజులు వచ్చినా, పరీక్షలు జరుగుతున్న జీతం చెల్లించరు. సంవత్సరానికి 6 నెలలు మాత్రమే ఉద్యోగం. శాశ్వత సహాయ ఆచార్యులతో సమానమైన విద్యార్హతలు ఉన్నా, వారు చేసే పనులన్నీ చేస్తున్నా యూనివర్సిటీ యాజమాన్యాల నుంచి అవమానాలు లెక్కలేనన్ని ఉన్నాయి. 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్ట్ టైం ఆచార్యులకు భద్రతతో కూడిన స్థిరమైన వేతనం చెల్లిస్తామని మాట ఇచ్చి, మ్యానిఫెస్టోలో కూడా పెట్టింది. అధికారంలోకి వచ్చారు, కనుక మాట తప్పరని కోటి ఆశలతో ఉన్న పార్ట్ టైం ఆచార్యుల గుండెల్లో పిడుగు లాంటి మార్గదర్శకాలను జీవో నెంబర్ 21 ద్వారా తీసుకొచ్చారు. వాటిని నిశితంగా పరిశీలిద్దాం.1) బోధన అనుభవానికి గరిష్టంగా 10 మార్కులు పొందుపర్చారు. ప్రతి సంవత్సరానికి ఒక్క మార్కు చొప్పున కేటాయించారు. దీనికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, పీజీ కాలేజ్ శాశ్వత సహాయ ఆచార్యులతో పాటు యూనివర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులకు కూడా అర్హత ఇచ్చారు. చివరికి రాటిఫికేషన్ జరిగిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీ అధ్యాపకులకు కూడా అర్హత ఇచ్చారు. కానీ యూనివర్సిటీల పార్ట్ టైం సహాయ ఆచార్యులకు అవకాశం లేదు. యూనివర్సిటీ యాజమాన్యం రాటిఫికేషన్ చేయని కారణంగా పార్ట్ టైం సహాయ ఆచార్యులు అవకాశం కోల్పోతున్నారు.2) ఒక అధ్యాపకుడికి ప్రథమ ఆయుధాలు కంఠస్వరం, ఆకర్షించబడే బోధన. వీటితోనే ఉత్తమ బోధన, అత్యుత్తమ ఫలితాలు అందించగలుగుతారు. కానీ ఇక్కడ అధ్యాపకుడి బోధన సామర్థ్యం గుర్తించే డెమోకు కేవలం 10 మార్కులు మాత్రమే కేటాయించారు. ఇది ఎంతవరకు సమర్థనీయం?3) జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (%జీ=ఖీ%) వచ్చిన వారికి పది మార్కులు కల్పించారు. అలాగే డాక్టరేట్ సాధించినా 10 మార్కులే అని ఉంది. ఇటీవల కాలంలో ఖాళీలు భర్తీ చేసిన కేంద్ర యూనివర్సిటీలలో కూడా పీహెచ్‌డీకి అత్యధికంగా 25 నుంచి 30 మార్కులు కేటాయించారు. 2018 యూజీసీ మార్గదర్శకాలల్లో కూడా పీహెచ్‌డీకి 30 మార్కులు ఇవ్వాలని ఉంది. కానీ ఈ మార్గదర్శకాలల్లో కేవలం పీహెచ్‌డీకి 10 మార్కులు కేటాయించడం సమంజసమేనా? పీహెచ్‌డీ చదువుతున్నప్పుడు మాత్రమే కాకుండా ద్వారా, %×జూా=% ద్వారా, మెరిటోరియల్ ఫెలోషిప్ ద్వారా ఆర్థిక సహాయం పొందిన వారికి ఎటువంటి మార్కులు పొందుపరచలేదు. ఈ అన్యాయం ఎందుకు?

4) యూజీ, పీజీలలో పొందిన మార్కులకు 20 మార్కుల వెయిటేజ్‌ను ఇచ్చారు. 15 సంవత్సరాల వయసు తేడా ఉన్న పోటీదారుల మధ్య ఇది మరింత వ్యత్యాసం చూపనున్నది. దాదాపు 15-20 సంవత్సరాల క్రితం డిగ్రీ, పీజీ పాసవడమే గగనమయ్యేది. గూగుల్ ఫ్లాట్ ఫామ్ వేదిక మీద నిలబడిన నేటి విద్యార్థికి, నాటి విద్యార్థికి ఒకే తూకం వేసి చూడడం అవమానకరం. ఇకపోతే జాతీయ, అంతర్జాతీయ నిధులు సమకూర్చిన ఏజెన్సీలు, సంస్థలలో పీహెచ్‌డీ అనంతరం పనిచేసిన వారికి 5 మార్కులు కేటాయించిన ఉద్దేశం అసలు అంతుపట్టడం లేదు.అరకొర జీతంతో, పస్తులు ఉంటూ యూనివర్సిటీ బోధన బాధ్యతలను భుజానికి ఎత్తుకొని నడిచిన పార్ట్ టైం సహాయ ఆచార్యులను బజారున పడేసే విధంగా ఈ మార్గదర్శకాలు ఉన్నాయి. దాదాపు పదిహేనేళ్ల నుంచి పార్ట్ టైం అధ్యాపకులుగా భవిష్యత్తు మీద వీరు ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారు. అట్టడుగున ఉండి నలిగిన వారికి భరోసా ఇవ్వకపోతే అది ప్రజాపాలన అనిపించుకోదు. వెట్టిచాకిరి చేసి సర్వం కోల్పోయిన వారిని ముందుకు నడిపించడమే సుభిక్ష పాలనవుతుంది. ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు మార్చాలని, పార్ట్ టైం సహాయ ఆచార్యులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ప్రపంచ దేశాలు కీర్తిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం



ఒకరి త్యాగం సమాజానికి మెరుగైన ఫలితం, నిరంతరం కృషి వల్ల తన లక్ష్యాన్ని నెరవేర్చు వచునని, పొగడ్తలకు లొంగక , కష్టాలకు అధైర్య పడకుండా ముందుకు సాగినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని నిరూపించిన మహా వ్యక్తి ఈ తరం యుగ పురుషుడు విశ్వ రత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . తాను జీవించిన కాలం కన్నా తాను లేని సమయంలోనే ఆయన సేవలను నేడు ప్రపంచమంతా కీర్తిస్తున్న ఒకే ఒక్కడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . అడుగడుగును ఆత్మగౌరవం కోసం పోరాటం చేసి మానవాళి అందరి హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . 2014 లో అంబేద్కర్ 125 సంవత్సరాల జయంతోత్సవాల సందర్భంగా ఐక్యరాజ్యసమితి %షితీశ్రీ‌న ఎఆశీఇశ్రీ- వస్రవ ఖుఎ% గా ప్రకటించింది. అంబేద్కర్ చదువుకున్న అమెరికాలోని కొలంబో యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిగా నామకరణం చేసి ఆనాటి అమెరికా అధ్యక్షుడు భారక్ ఒబామా విగ్రహాన్ని ప్రారంభించారు . ఇలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ మానవుడు అయినాడు. రోజు రోజుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి కొనసాగిస్తున్నారు. కెనడా పార్లమెంట్ లో కూడా అంబేద్కర్ జయంతి వర్ధంతిలను ఇప్పటికే నిర్వహిస్తుంది. ఇటీవల అమెరికాలో ఐదు ఎకరాల స్థలంలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు . ఏప్రిల్ 14 న ప్రపంచవ్యాప్తంగా 134 వ జయంతి వేడుకలను జరుపుకుంటున్న సందర్భంగా ఆయన పోషించిన పాత్రల గురించి చిన్న విశ్లేషణ.


జీవన చిత్రం ..తల్లిదండ్రులు తల్లి భీమాబాయి సక్పాల్, తండ్రి రాంజీ మాలోజీ సక్పాల్ బ్రిటీష్ ఆర్మీలో సుబేదార్ గా పని చేసేవారు. వీరి స్వంత గ్రామం అంబెవాడ గ్రామం, రత్నగిరి జిల్లా, మహారాష్ట్ర.

జననం 14 ఏప్రిల్ 1891

ప్రాంతం మావ్, సెంట్రల్ ప్రావిన్స్ ప్రస్తుత మధ్య ప్రదేశ్ రాంజీ సక్పాల్ ఉద్యోగం చేస్తున్న ప్రాంతం

వివాహం. రమాబాయి అంబేద్కర్ 1906 లో వివాహం జరిగింది, ఆయన ప్రతి విజయంలో పూర్తి సహకారం అందించారు, తాను చిరిగిన దుస్తులు ధరిస్తూ కూడా బాబాసాహెబ్ చదువుకు, ఆయన చేసే కార్యక్రమాలకు ఏనాడూ ఆటంకం కాలేదు., చివరికి రక్త హీనతతో 1935 సంవత్సరంలో చనిపోయారు. రెండవ వివాహంగా సవిత అంబేద్కర్‌ను చేసుకున్నారు . అసలు పేరు శారద కబీర్, రాజ్యాంగ రచన సమయంలో నిద్రలేమి, కాళ్ళలో కండరాల సమన్య వలన దెబ్బ తిన్న ఆరోగ్యాన్ని దగ్గర ఉండి చూసుకోవడం కోసం 15 ఏప్రిల్ 1948 న వివాహం చేసుకున్నారు. రాజకీయ పరిస్థితులపై, తన అనుచరులు అనుకున్న వారి వ్యవహార శైలి వలన తీవ్రమైన మానసిక వత్తిడిని అనుభవించారు, నిద్రలేమి, మానసిక వత్తిడి వలన కలిగిన తీవ్రమైన మధుమేహ వ్యాధితో బాధ పడ్డారు. బాబాసాహెబ్ తన జీవిత కాలంలో 20000 పుస్తకాలు సేకరించారు., అమెరికా నుండి తిరిగి వచ్చే సమయంలో ఆయన పుస్తకాలు తీసుకొస్తున్న నౌకను జర్మనీ సబ్మెరైన్ దాడి చేసి ముంచేయడంతో దాదాపు 6000 పుస్తకాలు పోగొట్టుకున్నారు., ఆ సమయంలో బాబాసాహెబ్ చాలా బాధ పడ్డారు.

### అంబేద్కర్ గురించి - తప్పక తెలుసుకోవాల్సిన అంశాలు



**బహు భాష కోవిదుడు**

తెలిసిన బాషలు -9 భాషల్లో బాబాసాహబ్ పూర్తి ప్రావిన్యత కలిగి ఉన్నారు
- మరాఠీ, హిందీ, ఇంగ్లీషు
- గుజరాతీ, పాళీ (- పాళీ వ్యాకరణం మరియు నిఘంటువు కూడా రాసారు ), సంస్కృతం, జర్మన్ , పార్శీ , ఫ్రెంచ్

**బాబాసాహెబ్ ఉద్యమ జీవితం**

**బాబాసాహెబ్ స్థాపించిన ఉద్యమ సంస్థలు**

1. బహిష్కృత హితకారిణి సభ : జులై 20, 1924
2. సమత సైనిక్ దళ్ : మార్చి 13, 1927

బాబాసాహెబ్ స్థాపించిన రాజకీయ సంస్థలు

1. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆగస్టు 16, 1936
2. షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ (%ూజఖీ)ం% జులై 19, 1942
3. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా - అక్టోబరు 3, 1957 (బాబాసాహెబ్ అనారోగ్యం కారణంగా ఆయన తదనంతరం నెలకొల్పబడింది)

బాబాసాహెబ్ స్థాపించిన విద్యా సంస్థలు

1. డిప్రెస్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ సొసైటీ ం జూన్ 14, 1928
2. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ం జూలై 08, 1945
3. సిద్ధార్థ్ కాలేజి, ముంబై ం జూన్ 20, 1946
4. మిళింద్ కాలేజీ, ఔరంగాబాద్ ం జూన్ 01, 1950
5. సమతా సైనిక్ దళ్ ఏర్పాటు.

బాబాసాహెబ్ స్థాపించిన ధార్మిక సంస్థ

1. బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ం మే 4, 1955

బాబాసాహెబ్ నాయకత్వం వహించిన కొన్ని ముఖ్య ఉద్యమాలు
- మహద్ చెరువు ఉద్యమం -20. 03. 1927
- మొహాళీ (ఘులేల)తిరుగుబాటు -12/2/1939
- అంబాదేవీ మందిరం ఆందోళన -26/7/1927
- పూణే కౌన్సిల్ ఉద్యమం - 4/6/1946
- పా ర్వతీ ఆలయ ఉద్యమం -22/9/1929
- నాగపూర్ ఆందోళన - 3/9/1946
- కాలారామ్ ఆలయ ఆందోళన -2/3/1930
- లక్నో ఉద్యమం - 2/3/1947
- ముఖేడ్ ఉద్యమం -23/9/1931

**విద్యాసంస్థల ఏర్పాటు**

ప్రతి వ్యక్తికి విద్య ద్వారానే జ్ఞానం వస్తుంది జ్ఞానం ద్వారానే సమాజానికి ఉపయోగపడతామని గ్రహించిన ఆయన దాతలు సహకారంతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు . ఔరంగాబాద్ లో మిలియన్ యూనివర్సిటీ నేటికీ గొప్ప చరిత్ర కలిగింది . మిగిలింది యూనివర్సిటీలో చదివిన సుఖదేవ్ తోరత్ ప్రతిష్టాత్మకమైన యు జి సి చైర్మన్గా పని చేశారు .

బాబాసాహెబ్ స్థాపించిన పత్రికలు

మూక్ నాయక్ - జనవరి 31, 1920, బహిష్కృత భారత్ - ఏప్రిల్ 3, 1927, సమత - జూన్ 29, 1928, జనత - నవంబరు 24, 1930, ప్రభుద్ధ భారత్ - ఫిబ్రవరి 4, 1956

**బాబాసాహెబ్ ప్రత్యేకతలు - దక్కిన గౌరవాలు**

బాబాసాహెబ్ తన జీవిత కాలంలో 527 ప్రసంగాలు చేసారు., ప్రతి ప్రసంగం అత్యంత ప్రభావితం చేయగలిగేవే.. లండన్ యూనివర్సిటీ లైబ్రరీలో ఉన్న పుస్తకాలు మొత్తం చదివి అవపోసన పట్టిన ఒకే ఒక్కరు బాబాసాహెబ్. ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు గల ప్రజా నాయకుడు బాబాసాహెబ్ , ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావశీలురైన 5 గురు మేధావులలో బాబాసాహెబ్ ఒకరు. లండన్ విశ్వవిద్యాలయంలో తన ఎనిమిదేళ్ళ ని మూడు సంవత్సరాలలో పూర్తి చేసిన అత్యంత మేధావి. తన ప్రమేయం లేదు కాబట్టి హిందూమతంలో పుట్టాను గానీ హిందూమతంలో మాత్రం చావను అని ఆయన బౌద్ధం తీసుకుంటే, మరో ఆలోచన లేకుండా 5 లక్షల మంది బౌద్ధం తీసుకున్నారు.. ఇంతటి అభిమానం ఇంకే నాయకుడు పొంది ఉండడు.

**రాజ గృహ సొంత లైబ్రరీ ఏర్పాటు**

తన వద్ద ఉన్న పుస్తకాల కోసం ఏకంగా మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించు లైబ్రరీగా మార్చారు. అంబేద్కర్ గారు బ్రతికి ఉన్న కాలానికి ప్రపంచ దేశాల్లో సొంత లైబ్రరీ కలిగిన వ్యక్తిగా పేరుపొందారు. లైబ్రరీకి రాజా గృహాన్ని నామకరణం చేశారు . అమితంగా పుస్తకాలు ప్రేమించే ఆయన లండన్ లైబ్రరీ చూసి అలాంటిదే నిర్మించుకున్నారు .

అరుదైన గౌరవాలు .. భారత రత్న - ప్రపంచ మేధావికి స్వతంత్ర్యం వచ్చిన 43 ఏళ్ళకు గానీ గుర్తించలేకపోయింది కులం రోగంతో కొట్టుకుంటున్న భారత ప్రభుత్వం , కొలంబియా యూనివర్సిటీ ప్రకారం - ప్రపంచంలో అత్యంత ప్రభావశీలుడైన నాయకుడు. ఆక్సర్డ్ యూనివర్సిటీ ప్రకారం విశ్వంలోనే అతిగొప్ప ఉద్యమ నిర్మాత.

- 2014 సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి %world knowledge day%గా ప్రకటించింది. బాబాసాహెబ్ గురించి బయటకు తెలియకుండా దాయబడుతున్న అంశాలు

బాబాసాహెబ్ ను నవ భారత నిర్మాతగా, భారతదేశ చరిత్రలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన ఒక అత్యంత ప్రభావశీలుడైన నాయకునిగా గుర్తిస్తుంటే, భారతదేశంలో మాత్రం ఆయనను ఒక కులానికి నాయకునిగా, ఒక వర్గానికి నాయకుడిగా చూస్తోంది., సంఘ్ విద్రోహులు బాబాసాహెబ్ అందరి నాయకుడు అంటూనే ఆయన గొప్పదనం తెలియజేయకుండా కేవలం ఆయనను రాజ్యాంగ రచయితగా మాత్రమే పరిమితం చేసి, హిందూ మత ఉద్ధారకునిగా ప్రచారం చేస్తూ హిందూ ఓటు బ్యాంకు పెంచుకోవాలని కుట్ర పన్నుతోంది., ఇది బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని పూర్తిగా తుడిచి పెట్టే కుట్ర,. ఇలాంటి సమయంలో బాబాసాహెబ్ నిజమైన గొప్పతనాన్ని తెలుసుకోకపోతే, మనువాద వక్రీకరణలే చరిత్రగా మారే ప్రమాదం ఉంది.. మన భావితరాలను ఈ వక్రీకరణల నుండి కాపాడుకోకపోతే., అంబేద్కరిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టినవారం అవుతాం. వివిధ రంగాల్లో బాబాసాహెబ్ కృషి - గొప్పతనాలు - వాటి ఫలితాలు. బాబాసాహెబ్ - మహిళా హక్కులు హిందూకోడ్ బిల్లు - మహిళల విద్య, ఆర్థిక సమానత్వం కోసం (హిందువులు తీవ్రంగా వ్యతిరేకించినందున పార్లమెంటు నిరాకరించడంతో బాబాసాహెబ్ మహిళా హక్కుల కోసం మంత్రి పదవి వదిలేసారు )

బాబాసాహెబ్ తన జీవిత కాలంలో నిర్వహించిన బాధ్యతలు - ఒక గొప్ప సామాజిక శాస్త్రవేత్త..
- ఒక ప్రఖ్యాత న్యాయకోవిదుడు..
- ఒక విశిష్టమైన చరిత్రకారుడు..
- ఒక ప్రతిష్టాత్మక ఆర్థిక శాస్త్రవేత్త...
- ఒక అద్భుతమైన రచయిత..
- ఒక తిరుగులేని ఉద్యమకారుడు..
- ప్రజలను కట్టిపడేయగల వక్త..
- ప్రపంచంలో మరెవరూ చదవలేనన్ని,
- డిగ్రీలను అందుకున్న ప్రపంచ మేధావి..
- మూడు డాక్టరేట్లు పొందిన నాయకుడు
- భారత రాజ్యాంగ నిర్మాత..
- అన్నిటికంటే ముఖ్యంగా ఒక మానవతావాది,
- స్వేచ్ఛ, సమానత్వ స్థాపన కోసం,

తపన పడ్డ, సామాజిక విప్లవకారుడు..
- భారత భూమిపై నడయాడిన ఒక... "గ్రేటెస్ట్ ఇండియన్" "

"జీవితం సుదీర్ఘంగా ఉండాల్సిన అవసరం లేదు,, గొప్పగా ఉండాలని" బాబాసాహెబ్ చెప్పిన మాటలు ఆయనకే వర్తించాయి.. భారతదేశ సామాజిక ఉద్యమ పితామహుడు, ప్రపంచ మేధావి, నిజమైన ప్రజా నాయకుడు బాబాసాహెబ్ కు ఆయన 134 వ జయంతి సందర్భంగా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుందాం... ఇంకా కొన్ని ఉద్యమాలు, కుటుం బ పరమైన ఇబ్బందులు ఆయన త్యాగాల గురించి చెప్పుకోవాల్సి ఉంది ..

**-అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

# ప్రగతిశీల ఉద్యమ శిఖరం జార్జిరెడ్డి





కొంతమంది కుర్రవాళ్ళు
పుట్టుకతో వృద్ధులు
పేర్లకి, పుకార్లకి, పకీర్లకి నిబద్ధులు!
నాన్నగారి, తాతగారి, భావాలకు దాసులు!
నేటి నిజం చూడలేని కీటక సన్యాసులు!
కొంత మంది యువకులు రాబోవు యుగం దూతలు!
పావన, నవజీవన బృందావన నిర్మాతలు!

శ్రీశ్రీ చెప్పినట్లుగా తమ జీవితాలను రంగరించిన యువకులు పావన, నవజీవన బృందావన నిర్మాతలు చరిత్ర పుటములలో ఉన్నతమైన సమాజం కోసం ప్రాణాలర్పించిన సోక్రటీస్, స్పార్టకస్, గెలీలియో, ప్రగతిశీల వ్యవస్థ నిర్మాణం కోసం నూనూగు మీసాల వయసులోనే చేగువేరా, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లాంటి వాళ్ల సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. స్వేచ్ఛ హక్కు కోసం, ఉన్నతమైన జీవితం కోసం అనేక మంది ఆధిపత్య వర్గాల చేత విషమిచ్చి చంపబడ్డారు. వందలాది మంది ఉరి తీయబడ్డారు. అండమాన్ జైల్లో జీవిత ఖైదీలుగా నిర్బంధించబడి ప్రాణాలు కోల్పోయారు.ఆ వరుస క్రమంలోనే 1960 దశకం చివరిలో ప్రపంచ దేశాల్లో ఉద్భవించిన జాతి విముక్తి పోరాటాలు, పారిస్లో విద్యార్థుల తిరుగుబాటు, వియత్నాంలో విముక్తి పోరాటం, మధ్య అమెరికాలో సైనిక దండయాత్రలు, పాలస్తీనా-ఇజ్రాయెల్ ఘర్షణ, చేగువేరా హత్య, భారత దేశంలో వెల్లువలా ఎగిసిన నక్సల్బరి, శ్రీకాకుళ, గోదావరి లోయ ప్రతిఘటనోద్యమాల ప్రభావంతో కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ విత్తనాలను వెదజల్లాడు. జార్జిరెడ్డి అంటే ఒక యుద్ధ నినాదం, జార్జి రెడ్డి అంటే ధైర్యం, సాహసం, తెగువ,జీనా హైతో మరణా సీకో, కదం కదం ఫర్ లడ్ నా సికో నినాదంతో విద్యార్థి లోకాన్ని హెూరెత్తించిన సాహసశీలి జార్జిరెడ్డి. శాస్త్రీయ విద్య, విద్యార్థుల హక్కులు, సమానత్వ సమాజ స్థాపన ధ్యేయంగా పోరాడుతున్న జార్జిరెడ్డిని 1972 ఏప్రిల్ 14వ తేదీన మతోన్మాద ఫాసిస్ట్ శక్తులు కత్తులతో దాడి చేసి భౌతికంగా హత్య చేశారు. జార్జిని చంపగానే జార్జిలో నిలువెల్లా ఇమిడి ఉన్న ప్రగతిశీల భావాలను కూడా హత్య చేశామని మతోన్మాదులు కలలుగన్నారు. కానీ ఉస్మానియా నేలంతా జార్జి రక్తంతో తడిసి ప్రగతిశీలికరించింది. మనువాదపు మంటలతో నెర్రబారిన నేలంతా ఎర్రబారింది. జార్జిరెడ్డి మరణంతో ఉప్పెనలా ఎగిసిన ప్రగతిశీల ఉద్యమాల ఉత్తేజం నేటికీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు సింహ స్వప్నంలా మారింది.ఉస్మానియా విశ్వవిద్యాలయంలోకి జార్జిరెడ్డి ప్రవేశించక ముందు ఉన్నత వర్గాలకు మాత్రమే చదువుకునే అవకాశాలుండేవి. విశ్వ విద్యాలయంలో అవకాశం వచ్చిన కొంతమంది పేద వర్గాల విద్యార్థులు, అమాయక గ్రామీణ ప్రాంత విద్యార్థులను బెదిరింపులకు గురి చేసే ఏబీవీపీ అరాచకాలకు అంతులేదు. విశ్వ విద్యాలయమే ఏబీవీపీకి అడ్డాగా ఉండేది. అరాచకాలకు నిలయంగా చీకటి కమ్మి మసకబారిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నూతన యుగ నిర్మాణం కోసం, ధర్మ యుద్ధం చేసే వీరుడు కోసం ఎదురుచూస్తుంది. ర్యాగింగ్ రక్కసి, స్త్రీలను బెదిరిస్తూ అభివృద్ధి నిరోధకులు, వారి పెంపుడు కుక్కలు రాజ్యమేలుతుంటే ఏ మాత్రం పట్టింపులేని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులతో పాటు కొన్ని వామపక్ష విద్యార్థి సంఘాలు సైతం ఏమి చేయలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఆ సందర్భంలోనే వసంత మేఘగర్జనకు పులకరించిన అకాడమిక్ మేధావి జార్జిరెడ్డి అనే విద్యార్థి చైతన్యంతో విప్లవ విద్యార్థి సంఘం పురుడు పోసుకుంది. ఆ విప్లవ చైతన్యంతో ప్రపంచ విప్లవాల గురించి విశ్వవిద్యాలయంలో డిబెట్లు జరిగాయి. విశ్వవిద్యాలయంలో అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని జార్జిరెడ్డి వేసిన అడుగు దేశంలో ప్రగతిశీల భావాల గురించి విస్తృతంగా చర్చలు జరిగాయి. జార్జిరెడ్డి నూతన ఆవిష్కరణల దిశగా ప్రయాణం చేశాడు. మన సమాజం కుళ్ళిపోయింది. ఈ కుళ్ళిపోవడం విశ్వవిద్యాలయాలతో సహా మన జీవితంలోనే ప్రతి కోణంలోకి వ్యాపించింది. నేడు మనకు వేరే మార్గం లేదు కుళ్ళిన సమాజానికి అసలైన చికిత్స పోరాటమే అని ఆ మార్గాన్ని జార్జిరెడ్డి ఎంచుకున్నాడు. ఆ పోరాట క్రమంలో మతోన్మాద విచ్చుకత్తులను అనేక సందర్భాలలో ఛేధించాడు. జార్జి మరణించే నాటికి 25 యేండ్ల యువకుడు. రక్తం మరిగే వయసులోనే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకున్నాడు. విద్యార్థి లోకాన్ని కలుషితం చేసే దోపిడీ శక్తులకు గుండెల్లో బల్లెం అయినాడు జార్జ్. అశాస్త్రీయ భావాలను, అసమానతలను వ్యతిరేకించి వాటిని నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో అడుగులు వడివడిగా వేశాడు. ఎక్కడ దోపిడీ ఉంటే అక్కడ పిడికిలి బిగించాడు. అట్టడుగు పేద వర్గాలకు, మహిళలకు, విద్య కావాలని ఆధిపత్య వర్గాలను ఎదిరించి పోరాడాడు. విద్యార్థుల, మహిళల సమస్యలను అర్థం చేసుకున్నాడు. పేద వర్గాల విద్యార్థులకు గుండె బలం అయినాడు. జార్జ్ బతికుంటే తమ దౌర్జన్యాలు, అవకాశవాదాలు సాగవని మనువాదుల పన్నాగం పన్ని కత్తులతో దాడి చేసి హతమార్చారు. నాటి నుండి నేటి వరకు ప్రగతిశీల గొంతులు జార్జి ఆశయాన్ని నినదిస్తూనే ఉన్నాయి. ఏ ఉన్మాద శక్తులైతే జార్జిని దాడి చేసి చంపారో, ఆ ఉన్మాద భావజాలమే అధికార పగ్గాలను పట్టుకొని హింసాయుత పరిపాలన కొనసాగిస్తుంది. దేశంలో జరుగుతున్న ఉన్మాదపు చర్యలను బయటకు రానీయకుండా కార్పొరేట్ సంస్థల అధిపతులను, మీడియాను బీజేపీ తన గుప్పిట్లో పెట్టుకుని వారి ప్రయోజనాలను నెరవేర్చడం కోసం దేశ సంపాదను తాకట్టు పెట్టడమే కాకుండా, ప్రజల మధ్య కుల, మత వైరుధ్యాలను సృష్టించి మంటలను రాజేస్తుంది. మనిషిని మనిషిగా చూడకుండా మతాన్ని అంటగట్టి ఒకే దేశం, ఒకే మతం, ఒకే జాతి అంటూ ఆదివాసి, దళితులు, ముస్లిం మైనార్టీలు ఈ దేశ పౌరులే కాదన్నట్లుగా వారిపై దాడులు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ భావజాలం కలిగిన రచయితలు, ప్రజా సంఘాల నాయకుల గొంతు విప్పకుండా నోటికి తాళాలు వేస్తుంది. ఏకంగా రాహుల్ గాంధీని సైతం అర్బన్ నక్సలైట్ అని సంబోధించిన బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను ఏ విధంగా గౌరవిస్తుందో మనకు అర్థం అవుతుంది. ధనం మీద, అధికారం మీద వ్యామోహంతోనే నేడు దేశంలో మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద, మనువాద రాజ్య స్థాపన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మోడీ విధానాలు దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెనుప్రమాదకరంగా మారుతున్నది.

విద్యా సంస్థలను మత ప్రయోగశాలలుగా మార్చేందుకు, నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యారంగాన్ని పూర్తిగా కాషాయికరించే కుట్రపూరిత చర్యలకు ఒడిగట్టింది. స్కిల్ ఇండియా పేరుతో విద్యార్థులను మోసం చేసేందుకు విద్యారంగాన్ని ప్రైవేటు కంపెనీలకు తాకట్టు పెడుతున్నది. దేశంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కొల్లగొట్టేందుకు పార్లమెంటును సైతం ధిక్కరించి యూనివర్సిటీల నూతన ముసాయిదాను ఆమోదించే ప్రక్రియను కొనసాగిస్తుంది. మరోపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీలో భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన భావ ప్రకటన, స్వేచ్ఛ హక్కులను హరిస్తూ, ధర్నాలు, నినాదాలు, నిరసన ప్రదర్శనలు చేయరాదని అప్రజాస్వామిక సర్క్యులర్ తీసుకువచ్చింది. హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ గద్దలకు అప్పగించే దుర్మార్గపూరిత చర్యలు చేపడుతున్నది. ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ, ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. పాలకుల విధానాలను విద్యార్థి, యువత, ప్రగతిశీల శక్తులంతా ఐక్యమై సంఘటితంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.ఈ సందర్భంలో విద్యార్థి ఉద్యమ కర్తవ్యాలను జార్జిరెడ్డి స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కానీ పాలకులు శాస్త్రీయ భావాల వైపు విద్యార్థి, యువకులు ఆలోచించకుండా వారి మెదడు మొద్దుబారి పోయే విధంగా మర యంత్రాలను చేస్తుంది. ఎందుకంటే తెలుగునాట యువకులు ఆలోచించడం ప్రారంభిస్తే తెల్లవాడిని గడగడలాడించిన భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీంలు అవుతారు అనే భయం పాలక ప్రభుత్వాలకు ఉంది. అందుకే విద్యార్థి యువకులపై మత్తు పానీయాల ప్రభావం ఎలాంటి నియంత్రణ లేకుండా డ్రగ్స్, గంజాయి, అశ్లీల సాహిత్యం, అశాస్త్రీయ భావజాలం వారి మెదళ్లకు జొప్పించి ఆలోచనలకు పదును లేకుండా చేస్తున్నారు. పాలక ప్రభుత్వాల గురించి ఆలోచించకుండా జీవిస్తే వ్యక్తిగత స్వార్థాలతో జీవించండి లేదంటే సామాజిక రుగ్మతలకు బలికావాలని ప్రభుత్వాలు చెప్పకనే చెబుతున్నాయి. అందుకే పాలకులు చూపించే రంగుల ప్రపంచ మాయలో పడి మోసపోకుండా విద్యార్థి యువకులు మేల్కొని కనువిప్పుతో కదిలి రావాలని పీ డీ ఎస్ యు పిలుపునిస్తుంది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగి తెలంగాణ తెచ్చుకున్న ఆనందం కంటే వచ్చిన తెలంగాణలో మార్పు ఏమిలేదనే బాధ, విచారకరం తెలంగాణ సమాజానికి ఉంది. గడిచిన పదేండ్ల కాలంలో విద్యార్థి, యువజన, రాజకీయ ఉద్యమాలు బలహీనమై రెండు తెలుగు రాష్ట్రాలు స్తబ్దతకు గురైనాయి. ప్రశ్నించే గొంతులు తగ్గిపోయాయి. కొన్ని ప్రశ్నించే గొంతుకలు, కలాలు పాలకుల చెంత చేరాయి. ఇదే తరహాలో ఉద్యమాల తీరు కొనసాగుతూ పోతే సమాజానికి మేలు కంటే కీడు ఎక్కువగా జరుగుతుంది. ఉన్నతమైన సమాజం కోసం పరితపించే మనం బలహీనమైతే దోపిడి వ్యవస్థ మరింత పెరుగుతుంది. గతం కంటే దోపిడి పదింతలు రెట్టింపు అయింది. దోపిడీ మూలాలను కదిలించాలంటే జార్జిరెడ్డిని మించి పోరాటాన్ని కొనసాగించాల్సిన ఆవశ్యకత సమాజానికి ఏర్పడింది. కాబట్టి విద్యార్థి, యువజన సంఘాలు బలహీనతలను అధిగమిచుకొని ప్రగతిశీల సమాజం కోసం బలమైన ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుదాం. ఈ క్రమంలోనే శాస్త్రీయ సమాజం కోసం నిండు ప్రాణాలను అర్పించిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నాయకుడు, ఉస్మానియా అరుణతార, హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతిని జార్జిరెడ్డి అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థులు జార్జిరెడ్డిని స్మరిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా విద్యార్థులు ఐక్యం కావలసిన అవసరం ఉంది. జార్జిరెడ్డి స్ఫూర్తిని, ఆశయాన్ని కొనసాగించేందుకు శబదం పూని ప్రగతిశీల ఉద్యమాలను ముందుకు కొనసాగిద్దాం.

**( ఏప్రిల్ 14 జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా)**

**-కాంపాటి పృథ్వీ**
**పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు**
**సెల్: 9959118299**

## ఈ పండ్లతో చెక్!

నెలసరి సమయంలో మహిళల ఇబ్బందుల గురించి చెప్పాల్సిన పనిలేదు. నొప్పి, తిమ్మిరి వేధిస్తుంటాయి. కొందరిలో ఫుడ్ క్రేవింగ్స్ కూడా కనిపిస్తుంటాయి. కానీ, 'అది తినొద్దు.. ఇది తినొద్దు!' అనే అపోహలు కూడా ఉంటాయి. అయితే, ఇలాంటి సమయంలో కొన్ని రకాల పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇవి నొప్పి, తిమ్మరిని తగ్గించడంతోపాటు ఫుడ్ క్రేవింగ్స్‌నూ కంట్రోల్ చేస్తాయని చెబుతున్నారు.



యాపిల్ : ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని తగ్గిస్తాయి. ఫైబర్ పుష్కలంగా లభించడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

బొప్పాయి : ఇందులో విటమిన్ ఎ, పపైన్ అనే ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి పీరియడ్స్ సమయంలో వచ్చే హార్మోనల్ సమస్యలను దూరం చేస్తాయి. అయితే, రోజుకు 150 గ్రాముల కన్నా తక్కువగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అరటిపండ్లు : కొందరిలో పీరియడ్స్ సమయంలో తిమ్మిర్లు వేధిస్తుంటాయి. వాటిని తగ్గించడంలో అరటిపండ్లలోని 'బోరాన్' సమర్థంగా పనిచేస్తుంది. అంతేకాదు.. అరటిలోని పొటాషియం, విటమిన్ బి6 కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. మూడ్ స్వింగ్స్‌ను కంట్రోల్ చేస్తాయి.

పుచ్చకాయ: పీరియడ్ క్రాంప్స్‌ను కంట్రోల్ చేయడంలో పుచ్చకాయ ముందుంటుంది. దీనిలోని మెగ్నీషియం.. కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సాయపడుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
ఆదివారం
13 । ఏప్రిల్ । 2025

# బంధాలకు భరోసా



ఇప్పటి జంటలు చిన్న చిన్న కలహాలతోనే విడాకుల దాకా వెళ్తున్నాయని న్యాయవాది తిరావు చెబుతున్నారు. ఆమె చెప్పినట్లుగా, సమస్యలు అర్థం చేసుకునే లోపమూ, చెప్పడంలో తడబాటుతో సంబంధాలు దెబ్బతింటున్నాయి.

**: బంధాలకు భరోసా**

కాపురం అన్నాక కలహాలు సహజమే. సర్దుకుపోతే అవి టీకప్పులో తుపానులే. ఇది ఒకప్పుడు. మరి ఇప్పుడు..! చిన్న చిన్న మనస్పర్థలకే ఇక కలిసి ఉండలేమని నిర్ణయానికి వచ్చేస్తున్నాయి జంటలు.

లోపం ఎక్కడుంది? ఒకర్ని ఒకరు అర్థం చేసుకోవడంలోనా? వారికి అర్థమయ్యేట్టు చెప్పడంలోనా?

భార్యాభర్తలు... తల్లిదండ్రులు... రెండు వైపులా లోపం ఉందంటారు ప్రముఖ న్యాయవాది తిరావు.

'మధ్యవర్తిత్వం'తో ఎన్నో జంటలను ఆమె కలిపారు. ఇప్పటిదాకా నాలుగు వందలకు పైగా కేసులు పరిష్కరించిన ఆమె 'నవ్య'తో తన అనుభవాలు పంచుకున్నారు.

"భార్య, భర్త, పిల్లలు... అందరూ కలిస్తేనే కుటుంబం అవుతుంది. అలాకాకుండా తల్లి దగ్గరో, తండ్రి దగ్గరో... ఒక్కరి వద్దే పిల్లలు పెరిగితే అది వారి మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. ఎలాగైతే ఇద్దరూ కలిసి ఒక ప్రాణిని ఈ ప్రపంచంలోకి తీసుకువచ్చారో, అలాగే కలిసి వాళ్లని పెంచాల్సిన బాధ్యత కూడా భార్యాభర్తలపై ఉంటుంది. భేదాభిప్రాయాలు ఉంటే అవి వారి మధ్యనే ఉండాలి. ఎందుకంటే పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలంటే బలమైన కుటుంబ వ్యవస్థ అనేది ఎంతో కీలకం. న్యాయవాదిగా హైదరాబాద్‌లోనే కాదు, ఢిల్లీలో కూడా వివిధ కోర్టుల్లో ఇలాంటి ఎన్నో కేసులు వాదించిన అనుభవం నాది. ముప్పై ఏళ్లకు పైగా ఈ వృత్తిలో ఉన్నాను. నేను ప్రాక్టీస్ చేసే రోజుల్లో ఒక న్యాయవాదిగా క్లయింట్లు పడే ఇబ్బందులు, ఏళ్లకు ఏళ్లు వాళ్లు కోర్టుల చుట్టూ తిరగడం చూసి నాకు బాధ అనిపించేది. అప్పుడు కూడా చాలావరకు 'మధ్యవర్తిత్వం' (మీడియేషన్) ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నిం చాను. ముఖ్యంగా దేశంలోని కోర్టుల్లో కోట్ల కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని సరిగ్గా నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో 'అమికా ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ కౌన్సిల్' ప్రారంభించాను. ఇందులో శిక్షణ కూడా ఇస్తున్నాను.

**నాలుగు వందలకు పైనే...**

మా మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా ఈ నాలుగేళ్లలో నాలుగు వందలకు పైగా కేసులు నా దగ్గరకు వచ్చాయి. అందులో అత్యధికం భార్యాభర్తల గొడవలు. అవికాకుండా కుటుంబంలో ఆస్తి తగాదాలు. వీటిల్లో తొంభై శాతానికి పైగా కేసులు నేను పరిష్కరించాను. విడాకుల వరకు వచ్చిన భార్యాభర్తలను తిరిగి ఒక్కటిగా ఇంటికి పంపగలిగాను. సీపీసీ సెక్షన్ 320 కిందకు వచ్చేవన్నీ మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఏళ్లకు ఏళ్లు కోర్టుల చుట్టూ తిరిగి కాలం, డబ్బు వృథా కాకుండా మన ముందున్న చక్కని అవకాశం ఇది. ఇరు పార్టీల మధ్య సయోధ్య కుదిర్చి ఒక 'అవార్డు' పాస్ చేస్తాం. కోర్టులో డిక్రీ ఎలాగో ఇది కూడా అలానే చెల్లుతుంది. మధ్యవర్తిత్వం అంటే... రాజీ కుదర్చడం. కోర్టు బయట వివాదాలను పరిష్కరించుకొనే మార్గం.

**కౌన్సెలింగ్ అవసరం...**

నా దగ్గరకు వచ్చే భార్యాభర్తల కేసుల్లో ఎక్కువగా అనుగుణ్యత (కంపాటబిలిటీ) లేకపోవడం, అనవసరంగా అహానికి పోవడం... ఇలాంటివే ఉంటాయి. ముఖ్యంగా మగవారి నుంచి వచ్చే సమస్య ఏమిటంటే... పిల్లలు పుట్టకపోతే తాము సంసారిక జీవితానికి పనికివస్తారా లేదా అనే పరీక్షలు చేయించుకోరు. ప్రతిదీ భార్య మీద రుద్దేయడం, లేదంటే చప్పుడు కాకుండా పరస్పర అవగాహనతో విడాకులు తీసుకొందామని ఒత్తిడి చేయడం. టెస్టు చేయించుకొంటే అదేదో అపచారం చేసినట్టు చాలామంది మగవాళ్లు భావిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా వారికి వంతపాడుతున్నారు. ఇలాంటివి చాలా కేసులు వచ్చాయి. 'నీవల్లే పిల్లలు కలగడంలేద'ని ఒక అమ్మాయితో భర్త గొడవ. వారు నా దగ్గరకు వచ్చారు. అమ్మాయికి మెడికల్ చెకప్ చేయించి చెప్పాను... 'అమ్మా... నువ్వు ఇతన్ని వదిలేసెయ్. లోపం నీలో లేదు' అని. ఒకవేళ ఇద్దరూ ఉద్యోగస్తులైతే 'నేను రెండు లక్షలు సంపాదిస్తున్నా' అంటే 'నేనూ రెండు లక్షలు సంపాదిస్తున్నా' అని ఇగోలకు వెళుతున్నారు. అంత సంపాదిస్తుండంతో ఒకరి మాట ఒకరు వినరు. అందుకే పెళ్లికి ముందు ఒకరికి ఒకరు సరిపోతారా లేదా అనేది తెలుసుకోవడానికి కౌన్సెలింగ్ అవసరం.

**అతిగా కల్పించుకోకూడదు...**

ఈ రోజుల్లో పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకోబోయేవరకు తల్లిదండ్రులు పెళ్లయిన పిల్లలతో ఒకటే మాట్లాడడం, ఏదోఒకటి చెప్పడం జరుగుతోంది. పిల్లలు కూడా ప్రతి చిన్న విషయాన్నీ వేరొకరితో పంచుకొంటున్నారు. గోప్యత అనేది లేకుండా పోతోంది. మనం భార్యాభర్తలం, మనది ఒక కుటుంబం అనే స్పృహ ఉండడంలేదు. తల్లిదండ్రులు కూడా పిల్లల సంసారాల్లో అతిగా కలుగచేసుకోకూడదు. ప్రతి విషయంలో దూరిపోకూడదు. దూరం నుంచి గమనిస్తుండాలి. వాళ్ల సమస్యలు వాళ్లు పరిష్కరించుకొనే అవకాశం కల్పించాలి.

**కుటుంబ వ్యవస్థ దెబ్బతినడంవల్లే...**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. కుటుంబ వ్యవస్థ దృఢంగా ఉండేది. కానీ ఇప్పుడు భార్య, భర్త, ఒకరిద్దరు పిల్లలతో అతి చిన్న కుటుంబాలు అయిపోయాయి. ఎవరి సంపాదన వారిది. మొబైల్ ఫోన్లవల్ల పక్కపక్కనే ఉన్నా ఎవరి గోల వారిది. చెప్పడానికి అనుభవజ్ఞులైన పెద్దలు లేక ప్రతి చిన్నదానికీ గూగుల్‌లో వెతికి, అలానే చెయ్యాలనే నిర్ణయానికి వచ్చేస్తున్నాం. యాంత్రిక జీవనంలో అనుబంధాలు మాయమైపోతున్నాయి. వీటన్నిటివల్ల కాపురాలు కూలిపోతున్నాయి. పెళ్లయిన మూడు రోజులకే కాదు... ముప్పై ఏళ్లు కలిసి జీవించి తెగదెంపులు చేసుకున్న బంధాలూ ఉంటున్నాయి. ఇవన్నీ కుటుంబ వ్యవస్థ దెబ్బతినడంవల్ల జరిగే పరిణామాలు అనేది నా అభిప్రాయం.

**సవాళ్లతో కూడుకున్నది...**

కుటుంబ కలహాలు చాలా సున్నితమైనవి. మనం వాళ్లకు దగ్గరగా వెళ్లి, ధైర్యం చెప్పి, ఒప్పించగలగాలి. అందుకు వాళ్లు చెప్పింది ఓపిగ్గా, మనసు పెట్టి వినగలగాలి. తగిన సలహా ఇచ్చి తిరిగి వాళ్లను ఆనందంగా ఇంటికి పంపగలగాలి. నా దృష్టిలో అదే అసలైన మధ్యవర్తిత్వం. ఇది ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. నా దగ్గరకు వచ్చేవారిలో అత్యధికంగా ఆర్థిక స్థోమత లేనివారే ఉంటారు. వాళ్లకు నేను ఉచితంగానే సేవలు అందిస్తాను. ఇవ్వగలిగినవారి నుంచి కూడా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే తక్కువ తీసుకొంటాను. ఎందుకంటే నాకు డబ్బు ముఖ్యం కాదు. అర్థంపర్థంలేని గొడవలతో విచ్ఛిన్నం అవుతున్న మన కుటుంబ వ్యవస్థను నిలబెట్టాలన్నది నా సంకల్పం. కలిసి ఉంటే కలదు సుఖం అని పెద్దలు అన్నారు కదా. అందుకే కుటుం బాలను కలిపి ఉంచేందుకు ఓపిక ఉన్నంతవరకూ కృషి చేస్తాను."

హనుమా


**ఎయిర్‌పోర్టులో వదిలేసి...**

నా దగ్గరకు విదేశాల్లో ఉండేవారి నుంచి కూడా కేసులు వస్తుంటాయి. అలాంటివారికి ఫోన్‌లోనే మాట్లాడి మధ్యవర్తిత్వం చేస్తుంటాను. కొన్ని కేసులు చూసినప్పుడు గుండె బరువెక్కిపోతుంటుంది. ఒక కేసులో అయితే... తన ఆటిజమ్ పిల్లాడిని, భార్యను విమానాశ్రయంలోనే వదిలేసి విదేశాలకు వెళ్లిపోయాడు ఒకతను. 'పిల్లాడిని చంపేయనన్నా చంపేయ్. లేదా ఇక్కడే వదిలేయ్. కాదంటే నువ్వు కూడా నాతో రావద్దు' అని భర్త అంటే... అందుకు ఆ అమ్మాయి ఒప్పుకోలేదు. తనకు ఉద్యోగం కూడా లేదు. ఎలా బతుకుతుంది? నేను అతనితో ఫోన్‌లో మాట్లాడి మెయింటేనెన్స్ ఇప్పించగలిగాను.

**అనాలోచితంగా...**

పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లే కాదు, ప్రేమించి, కొన్నేళ్ల సహజీవనం తరువాత చేసుకున్న పెళ్లిళ్లు కూడా ఎక్కువ కాలం నిలబడడంలేదు. విడాకులకు వెళ్లేవాటిలో ప్రేమ పెళ్లిళ్లే ఎక్కువగా ఉంటున్నాయి. ఇందుకు కారణం... తమకు ఏంకావాలో కూడా స్పష్టత లేకుండా జంటలవుతున్నారు. తేడా వస్తే కుటుంబం మొత్తాన్నీ కేసుల్లోకి లాగుతున్నారు. సంబంధాలు కలుపుకొనేటప్పుడు గుణగణాల గురించి ఆలోచించకుండా కేవలం డబ్బు కోణంలోనే అన్నిటినీ బేరీజు వేసుకొంటున్నారు. సమస్య వచ్చినప్పుడు ఒకరినొకరు అర్థం చేసుకోకపోవడంవల్లే కాదు, వారికి అర్థమయ్యేట్టు చెప్పేవాళ్లు లేక కూడా బంధాలు బలహీనపడుతున్నాయి.

## బెండకాయ నీళ్లతో ఇన్ని లాభాలా..!



**బెండకాయలను చిన్న ముక్కలుగా కోసి వెడల్పాటి గిన్నెలో వేయాలి. అవి మునిగేవరకూ నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. తెల్లారిన తరవాత మరో గిన్నెలోకి వడబోయాలి. ఈ నీటినే బెండకాయ నీళ్లు లేదా ఓక్రా వాటర్ అంటారు. ఈ నీటిని తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం...**

బెండకాయ నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి అకాల వార్ధక్యాన్ని నివారిస్తాయి. చర్మం మీద ముడతలు, ముఖం మీద మొటిమలు రాకుండా కాపాడతాయి. గుండె జబ్బులు రావు.

బెండకాయ నీళ్లు తాగడం వల్ల సి, కె విటమిన్లు లభిస్తాయి. ఇవి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. దీనివల్ల చర్మం బిగుతుగా మృదువుగా ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

మలబద్ధకం రాదు. పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణ శక్తి పెరుగుతుంది. కడుపులో ఆమ్లత్వం తగ్గుతుంది.

రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. మధుమేహ సమస్యలు తలెత్తవు.

బెండకాయ నీళ్లలో ఫైబర్ కరిగి ఉంటుంది. ఈ నీటిని తాగితే చాలాసేపటివరకూ కడుపు నిండిన భావన ఉంటుంది. దీనివల్ల అతిగా తినాలని అనిపించదు. శరీర బరువు అదుపులో ఉంటుంది.

శరీరంలో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. గుండె, కాలేయం ఆరోగ్యంగా ఉంటాయి.

# తెలుగు నేర్పాల్సింది తల్లులే



తెలుగు భాష అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సంస్థల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య ఒకటి. దీనికి గత కొన్నేళ్లుగా ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్ నేతృత్వం వహిస్తున్నారు. ఒక వైపు ప్రముఖ వాణిజ్య సంస్థ 'కేసీపీ'కి సీఎండీగా బాధ్యతలు నిర్వహిస్తూ- మరో వైపు తెలుగుపై మమకారంతో - ప్రపంచ తెలుగు సమాఖ్యకు సంబంధించిన కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్నారు. ప్రస్తుత తరం వారు తెలుగు నేర్చుకోవాల్సిన అవశ్యకత గురించి, పిల్లలకు తెలుగు నేర్పటంలో తల్లుల పాత్ర గురించి ఆమె ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ

"మా నాన్నగారు ముక్త్యాలరాజా (రాజా వాసిరెడ్డి రామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్)కి తెలుగు అంటే చాలా ఇష్టం. ఆయన మాకు తెలుగు చదవటం, రాయటం నేర్పారు. ఆయన కూడా తెలుగులో రాసేవారు. చిన్నతనంలో మమ్మల్ని ఇంట్లోనే చదివించారు. మా తాతగారికి అమ్మాయిలు బయటకు వెళ్లటం ఇష్టం ఉండేది కాదు. నాకు ఏడేళ్లు ఉన్నప్పుడు- అమ్మ, నాన్నగారు- తాతయ్యతో పోట్లాడి నన్ను మద్రాసుకు తీసుకువెళ్లి స్కూల్లో వేశారు. మిగిలిన రాజకుటుంబాలలోని పిల్లల మాదిరిగానే నేను కూడా చెన్నైలో చదువుకున్నా. ఆ సమయంలో కూడా నా సెకండ్ లాంగ్వేజ్ తెలుగే! నా వివాహం అయిన తర్వాత మా కుటుంబాలలో తెలుగే మాట్లాడుకొనేవాళ్లం. ఇక ప్రపంచ తెలుగు సమాఖ్య స్థాపించిన తర్వాత తెలుగు మా జీవితాల్లో ఒక భాగంగా మారిపోయింది. ఇక్కడొక విషయం చెప్పాలి. నేను చదువుకొనే రోజుల్లో ఉపాధ్యాయులకు నిబద్ధత ఎక్కువగా ఉండేది. అప్పుడు ఉండేదంటే- ఇప్పుడు లేదని చెప్పటం నా ఉద్దేశం కాదు. కానీ మా చిన్నతనంలో ఉపాధ్యాయులకు బోధన పట్ల మక్కువ ఎక్కువగా ఉండేది. అవసరమైతే ఒక గంట అదనంగా ఉండి మరీ చదువుచెప్పేవారు. ప్రస్తుతం అలాంటి ఉపాధ్యాయులు తక్కువనే అనిపిస్తుంది.

**తెలుగు ఒక వారధి...**

ఈమధ్య కాలంలో ఇంగ్లీషులో మాట్లాడటం ఒక హోదా చిహ్నంగా మారిపోయింది. చిన్న గ్రామాల్లో తల్లితండ్రులు కూడా పిల్లలతో 'మమ్మీ, డాడీ' అని పిలిపించుకోవడానికే ఇష్టపడుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల దైనందిక జీవనంలో తెలుగు పదాల వినియోగం రోజు రోజుకు తగ్గిపోతోంది. దీనికి కారణం- ఇటు తల్లితండ్రుల్లోను, అటు పిల్లలోను తెలుగు భాష, సంస్కృతుల పట్ల సరైన అవగాహన లేకపోవటమే! సంస్కృతి, సంప్రదాయాలకు భాషకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. అవి ఒక తరం నుంచి మరొక తరానికి వారసత్వంగా రావటానికి భాష వారధిగా ఉపయోగపడుతుంది. మన మూలాలను తెలియజెబుతుంది. మన పూర్వీకుల గొప్పతనం తెలుస్తుంది. ఇవన్నీ మన భాషను నేర్చుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు. తరచి చూస్తే ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. ఇలా తెలుగు భాష వల్ల వచ్చే ప్రయోజనాలు తెలిస్తే తల్లితండ్రులు, పిల్లలు అందరూ భాషను నేర్చుకుంటారనేది నా ఉద్దేశం. అందుకోసం ప్రపంచ తెలుగు సమాఖ్య తరపున గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని పరీక్షలు పెడుతున్నాం. దీనిలో పాల్గొనే వారు ఇంగ్లీషు పదాలు వాడకుండా మాట్లాడాలి. ఇలాంటి ప్రయత్నాల వల్ల మళ్లీ తెలుగు పట్ల మమకారం పెరుగుతుందనేది మా ఉద్దేశం. ఇక్కడ ఇంకో కోణం కూడా ఉంది. చాలా మందికి తెలుగు మాట్లాడటం వచ్చు. కానీ చదవటం, రాయటం రాదు. తెలుగులో ఉన్న తియ్యదనం తెలిస్తే- వీరందరూ కూడా తప్పకుండా చదవటం, రాయటం నేర్చుకుంటారు. సంస్కృతం, ఫ్రెంచ్ మాదిరిగా తల్లితండ్రులు తమ పిల్లలను తెలుగు కూడా నేర్చుకోవాలని ప్రోత్సహించాలి. నా ఉద్దేశంలో తల్లులు ఈ విషయంలో చొరవ తీసుకోవాలి. తమ పిల్లలకు తెలుగు భాషను నేర్పించాలి. "తెలుగు రాకపోయినా ఇంగ్లీషు వస్తే నడిచిపోతుంది కదా! అలాంటప్పుడు తెలుగు ఎందుకు నేర్చుకోవాలి?" అని కొందరు అడుగుతూ ఉంటారు. మన పూర్వీకులు- మనకు వారసత్వంగా గొప్ప సంస్కృతి సంప్రదాయాలు అందించారు. ఉదాహరణకు పండుగలనే తీసుకోండి. ప్రతి పండుగ వెనక ఒక కారణం ఉంటుంది. అది మన జీవనంతోను.. సంస్కృతితోను ముడిపడి ఉంటుంది. ఉదాహరణకు బొమ్మల కొలువులను తీసుకుందాం. తమిళనాడులో దసరాకు బొమ్మల కొలువులు పెడతారు. మన వాళ్లు సంక్రాంతికి పెడతారు. దీని వెనక కొన్ని కారణాలున్నాయి. ఇలాంటివన్నీ తెలుసుకోవాలంటే మూల భాష అంటే తెలుగు రావాలి కదా! అప్పుడే వారు తమ సంస్కృతి గొప్పదనాన్ని తెలుసుకోగలుగుతారు.

**ప్రారంభం ఇలా...**

1992లో లాంగ్ ఐలాండ్‌లో 'తానా' సభలు జరిగాయి. అప్పుడు కొందరు ముఖ్యులు మాట్లాడుకుంటున్న సమయంలో- 'విదేశాల్లోనే తెలుగు వారు భాష గురించి మాట్లాడకుంటున్నారు. వారే ఒక సంఘంగా ఏర్పడ్డారు. అలాంటప్పుడు మన దేశంలో ఒక సంస్థ ఎందుకు ఉండకూడదు?' అనే చర్చ జరిగింది. ఈ చర్చ నుంచి ఆవిర్భవించినదే- 'ప్రపంచ తెలుగు సమాఖ్య'. దీన్ని అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించారు. మొదట్లో కోయంబత్తూరుకు చెందిన నాయుడు అధ్యక్షులుగా ఉండేవారు. ఆ తర్వాత డీవీఎస్ రాజు ఆధ్యక్షుడయ్యారు. ఆ తర్వాత నా భర్త దత్తుగారు పగ్గాలు చేపట్టారు. ఆయన తర్వాత నేను ఆ పదవి స్వీకరించా. అప్పటి నుంచి నేనే అధ్యక్షురాలిగా కొనసాగుతున్నా. తెలుగు భాషాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేయటంతో పాటుగా ప్రతి రెండేళ్లకు ఒక ఉత్సవం నిర్వహిస్తాం. ఈ ఉత్సవాలలో మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు, యువ వాణిజ్యవేత్తల కోసం కొన్ని సెమినార్లు నిర్వహిస్తాం. వీటిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ పాల్గొంటారు. ఇలా ఇప్పటిదాకా వివిధ నగరాలలో 11 ఉత్సవాలు నిర్వహించాం. 12వ ఉత్సవం వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో నిర్వహిస్తున్నాం. దీనిలో సుమారు రెండువేల మంది దాకా పాల్గొంటారని భావిస్తున్నాం. ప్రపంచ తెలుగు సమాఖ్య తరపున- తెలుగు భాష వారసత్వాన్ని భవిష్యత్ తరాల వారికి అందించేలా విశాఖపట్నంలో ఒక మ్యూజియాన్ని నిర్మించాం. మాకు ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు బాగా సహకరించాయి. భవిష్యత్తులో ఇది కొనసాగుతుందని ఆశిస్తున్నాం."

**సంగీతం కోసం...**

చెన్నైలోని ప్రపంచ తెలుగు సమాఖ్య కార్యాలయంలో మేము తెలుగు నేర్పుతామని ప్రకటిస్తే- సుమారు వందమంది వరకూ వచ్చారు. వారందరూ తమిళం వాళ్లే! చాలామంది 60 ఏళ్ల పైబడినవారే! వీరిలో ఎక్కువ మందికి సంగీతం అంటే మక్కువ. కీర్తనలు తెలుగులో ఉంటాయి కాబట్టి వాటి అర్థం తెలుసుకోవటం కోసం తెలుగు నేర్చుకుంటున్నారు. త్వరలోనే మరో క్లాసు కూడా మొదలుపెడుతున్నాం.

## జీడిమామిడితో విభిన్న రుచులు



**జీడిమామిడి కూర:కావాల్సిన పదార్థాలు:**

జీడిమామిడి పండ్లు- అయిదు, చింతపండు- పావు కప్పు, ఉల్లిపాయలు- రెండు, ఉప్పు- అర చెంచా, కారం- అర చెంచా నూనె- రెండు చెంచాలు, ఆవాలు- అర చెంచా, జీలకర్ర- అర చెంచా, పచ్చి శనగపప్పు- అర చెంచా, మినప్పప్పు- ఒక చెంచా, ఇంగువ- చిటికెడు, పసుపు- పావు చెంచా, కరివేపాకు- రెండు రెమ్మలు, బెల్లం- రెండు చిన్న ముక్కలు, కొత్తిమీర తరుగు- రెండు చెంచాలు

**తయారీ విధానం**

జీడిమామిడి పండ్లను పెద్ద ముక్కలుగా కోయాలి. చింతపండును నీళ్లలో నానబెట్టి గుజ్జు తీయాలి. ఉల్లిపాయలను చీలికల్లా కోయాలి.

స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో జీడిమామిడి ముక్కలు వేసి అవి మునిగేవరకూ నీళ్లు పోసి చిటికెడు ఉప్పు వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. తరవాత నీళ్లు వంచేయాలి.

స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి అందులో నూనె, ఆవాలు, జీలకర్ర, ఇంగువ, పసుపు, పచ్చిశనగపప్పు, మినప్పప్పు, కరివేపాకు వేసి బాగా వేపాలి. తరవాత ఉల్లిపాయ చీలికలు వేసి కలపాలి. అవి వేగాక ఉడికించిన జీడిమామిడి పండ్ల ముక్కలు, ఉప్పు, కారం, చింతపండు గుజ్జు, బెల్లం వేసి కలపాలి. మూతపెట్టి అయిదు నిమిషాలు మగ్గించాలి. తరవాత కొత్తిమీర చల్లి దించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి రుచిగా ఉంటుంది.

జాగ్రత్తలు:ఉల్లిపాయలను లావుపాటి చీలికల్లా కోస్తే కూర రుచి బాగుంటుంది. వీటిని మరీ మెత్తగా మగ్గించకూడదు. చింతపండు గుజ్జును చిక్కగా తీయాలి. లేదంటే కూర ముద్దగా అవుతుంది.

**జీడిమామిడి పండ్ల జ్యూస్**

**కావాల్సిన పదార్థాలు**

జీడిమామిడి పండ్లు- పది, పంచదార- ఒక కప్పు, మిరియాల పొడి- ఒక చెంచా, ఉప్పు- అర చెంచా, నిమ్మరసం- రెండు చెంచాలు, చల్లటి నీళ్లు- రెండు గ్లాసులు

**తయారీ విధానం**

జీడిమామిడి పండ్లను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కోయాలి.

మిక్సీ గిన్నెలో ఉప్పు, పంచదార, మిరియాల పొడి, జీడిమామిడి పండ్ల ముక్కలు వేసి ఒక గ్లాసు చల్లటి నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. తరవాత ఈ మిశ్రమాన్ని మరో గిన్నెలోకి వడబోయాలి. ఇందులో ఒక గ్లాసు చల్లటి నీళ్లు, నిమ్మరసం కలపాలి. ఇలా తయారు చేసిన జ్యూస్‌ని గాజు గ్లాసుల్లో పోసి సర్వ్ చేయాలి. వేసవి కాలంలో ఈ జీడిమామిడి పండ్ల జ్యూస్ తాగితే వడదెబ్బ తగలదు.

**జాగ్రత్తలు**

పంచదారకు బదులు బెల్లం వేసుకోవచ్చు.

జీడిమామిడి పండ్లు కొంచెం వగరుగా అనిపిస్తాయి కాబట్టి కొంచెం తేనె కలిపితే జ్యూస్ రుచి పెరుగుతుంది.

**జీడిమామిడి పులుసు**

**కావాల్సిన పదార్థాలు**

జీడిమామిడి పండ్లు- అయిదు, నూనె- రెండు చెంచాలు, ఆవాలు- అర చెంచా, మెంతులు- పావు చెంచా, ఎండు మిర్చి- నాలుగు, కొత్తిమీర- కొద్దిగా, ఇంగువ- పావు చెంచా, కరివేపాకు- కొద్దిగా, పసుపు- పావు చెంచా, చింతపండు- అర కప్పు, బెల్లం- కొద్దిగా, ఉప్పు- తగినంత, కారం- రెండు చెంచాలు, సాంబార్ పొడి- అర చెంచా, బియ్యప్పిండి- రెండు చెంచాలు

తయారీ విధానం:జీడిమామిడి పండ్లను పెద్ద ముక్కలుగా కోయాలి. కొత్తిమీరను సన్నగా తరగాలి. చింతపండును ఒక గిన్నెలో వేసి నీళ్లు పోసి నానబెట్టి గుజ్జు తీయాలి. బియ్యప్పిండిలో కొన్ని నీళ్లు పోసి కలిపి ఉంచుకోవాలి. స్టవ్ మీద మందపాటి గిన్నెపెట్టి అందులో నూనె వేసి వేడి చేయాలి. తరవాత ఆవాలు, మెంతులు, ఎండు మిర్చి, ఇంగువ, కరివేపాకు, పసుపు వేసి బాగా కలపాలి. ఇవి వేగిన తరవాత చింతపండు గుజ్జు, బెల్లం, ఉప్పు, కారం వేసి కలపాలి. ఒక నిమిషం తరవాత రెండు గ్లాసుల నీళ్లు పోసి సాంబార్ పొడి వేసి బాగా మరగనివ్వాలి. ఇందులోజీడిమామిడి పండ్ల ముక్కలు వేసి కలపాలి. ఇవి మగ్గిన తరవాత బియ్యప్పిండి, నీళ్లు కలిపిన మిశ్రమం పోసి కలపాలి. ఒక నిమిషం తరవాత కొత్తిమీర తరుగు వేసి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ పులుసు వేడి అన్నంలోకి బాగుంటుంది.

జాగ్రత్తలు:జీడిమామిడి పండ్లు మెత్తగా ఉంటాయి. వీటిని ఎక్కువసేపు మగ్గించకూడదు.

జీడిమామిడి పండ్ల ముక్కలను కొద్దిసేపు ఉప్పునీళ్లలో నానబెడితే వాటి వగరు పోతుంది.

పులుసు చిక్కగా కమ్మగా కావాలనుకుంటే ఉడికించిన ఆలుగడ్డ ముక్కలు వేసుకోవచ్చు.జీడిమామిడి పండ్లలో ఔషధ గుణాలు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్త హీనత తగ్గుతుంది. శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి.

# బిజినెస్



## ఒక్కటి చాలు..

**న్యూఢిల్లీ-నవభూమి:** రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది. 'మోమ్యాక్స్-1 వరల్డ్' పేరుతో వచ్చిన ఈ ఆల్ ఇన్ వన్ వరల్డ్ ట్రావెల్ అడాప్టర్.. ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలను కవర్ చేస్తుంది. మీ ప్రయాణ సమయంలో ప్లగ్‌లను మార్చడంలో ఉండే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. ఇందులో జపాన్, అమెరికా, ఆఫ్రికా ఖండం (ఏయూ), యూరోపియన్ యూనియన్ దేశాలు, ఇంగ్లాండ్ దేశాల్లో పనిచేసే యూనివర్సల్ అవుట్‌లెట్ ఉంటుంది. కాబట్టి, ఆయా దేశాల్లోని ప్లగ్ పాయింట్లకు అనుగుణంగా దీన్ని వాడుకోవచ్చు. ఇందులో మూడు యూఎస్‌బీ సీ, రెండు యూఎస్‌బీ ఏ, పోర్టులతోపాటు 1 ఏసీ అవుట్‌లెట్ ఉంటాయి. 70 వాట్స్ పవర్‌తో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్, పవర్ బ్యాంక్, కెమెరా మొదలైన వాటిని నిమిషాల్లో పూర్తిగా చార్జ్ చేస్తుంది. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒకేసారి నాలుగు పరికరాలను చార్జింగ్ చేసుకోవచ్చు. ఐఫోన్ల కోసం ఫాస్ట్ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఆపిల్ వాచ్‌తో సహా అన్నిరకాల స్మార్ట్‌వాచ్‌లు, ఐప్యాడ్ వంటి టాబ్లెట్లు, టీడబ్ల్యూఎస్ బడ్స్ వంటివి ఈజీగా చార్జ్ చేస్తుంది. కేవలం 226 గ్రాముల బరువుండే దీనిని ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లొచ్చు. కాబట్టి, తరచూ ప్రయాణాలు చేసేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సమయం, డబ్బును కూడా ఆదా చేస్తుంది.




## మివి నుంచి ఏఐ బడ్స్




**హైదరాబాద్ - నవభూమి:** కృత్రిమ మేధ (ఏఐ) కొత్త పుంతలు తొక్కుతోంది. రోజువారీ జీవితాన్ని మరింత సులభం చేస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ స్టార్టప్ కంపెనీ 'మివి' అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వాయిస్ టూల్ సంచలనం సృష్టిస్తోంది. ఈ టూల్ ఆధారంగా కంపెనీ ఇప్పటికే ఏఐ ఇయర్ బడ్స్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఏడాది జూన్‌లో ఈ బడ్స్ మార్కెట్లోకి విడుదల కానున్నాయి. వీటి ధర కూడా అందరికీ అందుబాటులో ఉండేలా రూ.10,000 కంటే తక్కువగానే నిర్ణయించనున్నట్టు కంపెనీ సహ వ్యవస్థాపకులు, సీఎంఓ మిధుల దేవభక్తుని చెప్పారు. ఈ ఏఐ బడ్స్‌ను చెవిలో పెట్టుకుని తోటి మనిషితో మాట్లాడినట్టు మాట్లాడి మన ప్రశ్నలు, సందేహాలు అన్నిటికీ సమాధానాలు రాబట్టుకోవచ్చు. అది కూడా మనకు బాగా సన్నిహితులైన వ్యక్తులతో మాట్లాడుతున్న అనుభూతితో. ఏ వంటకం ఎలా ప్రిపేర్ చేయాలనే విషయం మొదలుకుని, తాజా వార్తల వరకు చక్కటి స్వరంతో అప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ఈ టూల్ ప్రత్యేకత. ఇదే తొలిసారి: కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినంత వరకు ప్రపంచంలో ఇదే తొలి వాయిస్ ఆధారిత ఏఐ ఉత్పత్తి. 'మివి ఏఐ' ద్వారా మేము కేవలం ఒక ఉత్పత్తిని మాత్రమే మార్కెట్లోకి విడుదల చేయడం లేదు. మానవ-ఏఐ సంభాషణ భవిష్యత్‌ను మేము నిర్వచించబోతున్నాం. ఇది అంతర్జాతీయ సృజనాత్మకతను సమూలంగా మార్చివేస్తుంది. ఈ ప్రయాణంలో మివి ఏఐ బడ్స్ తొలి అడుగు మాత్రమే' అని మిధుల అన్నారు. తొలుత ఇంగ్లీషులో మాత్రమే ఈ ఏఐ బడ్స్ లభిస్తాయి. త్వరలో దీన్ని అన్ని భారతీయ భాషలకు విస్తరింప చేస్తారు. ముందు మివి వెబ్‌సైట్ ద్వారా, తర్వాత మిగతా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఈ బడ్స్ విక్రయిస్తారు. కాగా, హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న తమ ప్లాంట్‌లో ఈ ఏడాది జూన్ కల్లా ఉత్పత్తి ప్రారంభమవుతుందని మిధుల చెప్పారు.

## మ్యాజిక్ చేసిన ఎస్‌బీఐ స్కీమ్..

**రూ.10 వేల పాదుపుతో రూ.30 లక్షలు.. కేవలం 10 ఏళ్లలోనే..!**




**హైదరాబాద్ - నవభూమి:** ఇటీవలి కాలంలో చాలా మంది ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో హైరిటర్న్ వస్తుండడం, ఈజీగా ఇన్వెస్ట్ చేయగలగడమే ఇందుకు కారణం. అలాగే చాలా రకాల ఫండ్స్ గతంలో హైరిటర్న్ ఇచ్చాయి. భవిష్యత్తులోనూ అదే స్థాయిలో రిటర్న్ ఇస్తాయనే భరోసాతో చాలా మంది తమ పోర్ట్ ఫోలియోల్లో హైరిటర్న్ ఇచ్చిన ఫండ్స్ చేర్చుకుంటుంటారు. అయితే, అది అన్ని సార్లు నిజం కాకపోవచ్చు. అలా హైరిటర్న్ ఇచ్చిన ఫండ్స్‌లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఎస్‌బీఐ లాంగ్ టర్మ్ ఈక్విటీ ఫండ్ డైరెక్ట్ ప్లాన్ ఒకటి. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ అందిస్తోన్న లాంగ్ టర్మ్ ఈక్విటీ ఫండ్‌ని 2013 లో లాంచ్ చేశారు. అప్పటి నుంచి చూసుకుంటే దీర్ఘకాలంలో హైరిటర్న్ అందించింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా ఇందులో నెల నెలా పొదుపు చేసుకున్న వారికి భారీ లాభాలు వచ్చాయని చెప్పవచ్చు. స్వల్పకాలంలో కాకుండా దీర్ఘకాలంలో హైరిటర్న్ పొందారు. ఈ పథకం గత 10 సంవత్సరాల్లో చూసుకుంటే సగటున వార్షిక సిప్ రాబడి 17.28 శాతంగా ఉంది. అలాగే గత 5 సంవత్సరాలు గమనిస్తే వార్షిక రాబడి 22.24 శాతంగా ఉంది. గత 3 ఏళ్లు చూసుకుంటే వార్షిక రాబడి 19.91 శాతంగా ఉంది. గత రెండేళ్ల కాలంలో 13.17 శాతం లాభాలు అందించింది. గత ఏడాది కాలంలో మాత్రం 11.9 శాతం మేర నష్టపోయింది.

**రూ.10 వేల పాదుపుతో రూ.30 లక్షలు..**

ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి చూసుకుంటే వార్షిక రాబడి సగటును 16 శాతం మేర ఉంది. అదే గత 10 సంవత్సరాల రాబడి 17.28 శాతంగా ఉంది. అంటే 10 సంవత్సరాల క్రితం ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా నెలకు రూ. 10 వేల చొప్పున పెట్టుబడి పెడుతూ వస్తే ఇప్పుడు ఆ విలువ దాదాపు రూ. 30 లక్షలు అయి ఉంటుంది. ఇందులో పెట్టిన పెట్టుబడి రూ. 12 లక్షలు మాత్రమే దానిపై వడ్డీ రూ. 17.76 లక్షలకుపైగా వస్తుంది. అంటే మీకు వడ్డీపైన వడ్డీ జనరేట్ అవుతూ వస్తుంది. దీంతో మొత్తం చేతికి రూ. 30 లక్షల వరకు అందుతాయి. అయితే, మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులో వస్తాయని చెప్పలేం. అందుకే నిపుణులు సూచనలు తీసుకుని, సరైన అవగాహనతో పెట్టుబడులు పెట్టడం మంచిది.

## ఆరు నెలల కనిష్ఠానికి ఐఐపీ



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశం లో పారిశ్రా మిక రంగం మరోసారి నిరుత్సాహపూరి తమైన వృద్ధిని నమోదు చేసింది. ఫిబ్రవరిలో పారిశ్రామికో త్పత్తి సూచీ (ఐఐపీ) 6 నెలల కనిష్ఠ స్థాయి 2.9 శాతానికి దిగజారింది. గత ఏడాది ఫిబ్రవరిలో 5.6% ఉంది. తయారీ, గనులు, విద్యుత్ రంగాలు నిరాశావహమైన వృద్ధిని నమోదు చేయడం ఇందుకు కారణం. గత ఏడాది ఆగస్టులో జీరో శాతం వృద్ధిని నమోదు చేసిన తర్వాత నమోదైన మరో కనిష్ఠ స్థాయి ఇదే.


## వేతనాలు పెంచకున్నా టీసీఎస్ ఒక గుడ్‌న్యూస్.. బోనస్‌పై కీలక ప్రకటన.. 100 శాతం!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు, ముఖ్యంగా అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం అనేక రంగాలపై ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల్లో ఐటీ కంపెనీల లాభాలపై కూడా ఒత్తిడి కనిపిస్తోంది. అయినప్పటికీ, దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తమ ఉద్యోగులకు వేరియబుల్ పే విషయంలో సానుకూల ప్రకటన చేసింది. క్యూ4 త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన టీసీఎస్ స్వల్పంగా లాభాల్ని తగ్గించుకుంది. అయినప్పటికీ.. 70 శాతం మంది ఉద్యోగులకు వారి పూర్తి అర్హత కలిగిన వేరియబుల్ పే చెల్లిస్తామని వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇది కొంత నిరాశపరిచిన వేతనాల పెంపు వాయిదా నిర్ణయం తర్వాత ఐటీ ఉద్యోగులకు కాస్త ఊరటనిచ్చే అంశం. మిగతా వారికి బిజినెస్ యూనిట్ పెర్ఫామెన్స్ ఆధారంగా చెల్లించనున్నట్లు తెలిపింది. టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయం నేపథ్యంలో, ఇతర ప్రధాన ఐటీ కంపెనీలైన ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో వంటి వాటి వేరియబుల్ పే విధానాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ అనిశ్చిత ఆర్థిక పరిస్థితుల్లో ఈ కంపెనీలు తమ ఉద్యోగులకు వేరియబుల్ పే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయో చూడాలి.

గత త్రైమాసికాల టీసీఎస్ వేరియబుల్ పే వివరాలు పరిశీలిస్తే, అంతకుముందు త్రైమాసికాల్లో కంపెనీ ఎక్కువ మంది ఉద్యోగులకు 100 శాతం వేరియబుల్ పే చెల్లించిన సందర్భాలు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం క్యూ2, క్యూ3లో వేరియబుల్ పేను జూనియర్లకు భారీగా అందించినా.. సీనియర్ స్థాయి ఉద్యోగులకు చాలా తక్కువ వేసిందని తెలిసింది. ఇక అంతకుముందు %ఊ%1లో చాలా మందికి 100 శాతం వేరియబుల్ పే చెల్లించారు. ఇతర ఐటీ కంపెనీల విషయానికి వస్తే, ఇన్ఫోసిస్ గత ఆర్థిక సంవత్సరంలో క్యూ3లో సగటున 60 శాతం వేరియబుల్ పే చెల్లించింది. ఇది అంతకుముందు క్వార్టర్‌లో చెల్లించిన 73 శాతం కంటే తక్కువ. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ విషయానికి వస్తే గతంలో కంపెనీ 85% మంది ఉద్యోగులకు వేరియబుల్ పే పూర్తి స్థాయిలో చెల్లించింది. ఈ విధానంలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. విప్రో కూడా సగటున 85 శాతం కంటే ఎక్కువ మంది ఉద్యోగులకు వేరియబుల్ పే పూర్తి స్థాయిలో చెల్లించింది. మొత్తంగా చూస్తే, ప్రధాన ఐటీ కంపెనీల వేరియబుల్ పే విధానాలు ఆయా కంపెనీల ఆర్థిక పనితీరు, మార్కెట్ పరిస్థితులు, వారి స్వంత విధానాలపై ఆధారపడి ఉన్నాయి. టీసీఎస్ వేతనాల పెంపును వాయిదా వేయడం, వేరియబుల్ పే కొంత తగ్గించడం ప్రస్తుత ఆర్థిక ఒత్తిడిని సూచిస్తోంది. ఇతర కంపెనీల %Q%4 ఫలితాలు వెలువడిన తర్వాత మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కొత్త పన్ను శ్లాబులతో ఎంత డబ్బు మిగులుతుందో తెలుసా.. లెక్కలివే..



**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వం 2025 వార్షిక బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారులకు భారీ ఊరటనిచ్చేలా కొత్త ఆదాయపు పన్ను శ్లాబులను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో చేసిన మార్పులు మధ్యతరగతి వారికి గణనీయమైన ప్రయోజనం చేకూర్చనున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ప్రకారం, ఇకపై వార్షిక ఆదాయం రూ. 12 లక్షల వరకు పన్ను రహితంగా ఉంటుంది. ఇదే సమయంలో ఇక్కడ వేతన జీవులకు అయితే రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్‌తో కలుపుకుంటే.. రూ. 12.75 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ చెల్లించాల్సిన పని లేదు. స్టాండర్డ్ డిడక్షన్ పన్ను వర్తించే ఆదాయాన్ని తగ్గిస్తుంది.

కొత్త పన్ను విధానం పన్ను శ్లాబులు.. (2025-26 ఆర్థిక సంవత్సరం, 2026-27 మదింపు సంవత్సరం)

రూ. 4 లక్షల వరకు ఆదాయం: పన్ను లేదు.
రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు: 5% పన్ను.
రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు: 10% పన్ను.
రూ.12 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు: 15% పన్ను.
రూ.16 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు: 20% పన్ను.
రూ.20 లక్షల నుంచి రూ.24 లక్షల వరకు: 25% పన్ను.
రూ.24 లక్షల పైన: 30% పన్ను.

కొత్త పన్ను విధానంలో గరిష్ట పన్ను రేటు (30%) పరిమితిని రూ.15 లక్షల నుంచి రూ.24 లక్షలకు పెంచారు. అలాగే, ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచారు.

జీతం పొందే వారికి మరింత ఊరటనిస్తూ, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని అంతకుముందే రూ.50,000 నుంచి రూ.75,000కు పెంచారు. సెక్షన్ 87%ూ% కింద పన్ను రాయితీని కూడా పెంచారు. నికర పన్ను విధించదగిన ఆదాయం రూ.12 లక్షల వరకు ఉన్న పన్ను చెల్లింపుదారులు ఇప్పుడు రూ.60,000 వరకు రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు, తద్వారా వారి పన్ను జీరో అవుతుంది. జీతం పొందే వ్యక్తులకు రూ.75,000 స్టాండర్డ్ డిడక్షన్‌తో, రూ.12.75 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది.

నేషనల్ పెన్షన్ సిస్టమ్‌కు యజమాని కాంట్రిబ్యూషన్‌పై తగ్గింపు పరిమితిని ప్రాథమిక జీతంలో 14 శాతానికి పెంచారు. దీనిని కూడా పన్ను వర్తించే ఆదాయం నుంచి మినహాయించుకోవచ్చు.

పాత పన్ను విధానం:
రూ.2,50,000 వరకు: పన్ను లేదు
రూ.2,50,001 నుంచి రూ.5,00,000 వరకు: 5%
రూ.5,00,001 నుంచి రూ.10,00,000 వరకు: 20%
రూ.10,00,000 పైన: 30%

కొత్త పన్ను శ్లాబుల ద్వారా ఎంత ఆదా చేయగలరు? అనేది ఉదాహరణతో చూద్దాం.

ఒక వ్యక్తి వార్షిక ఆదాయం రూ.15 లక్షలు అనుకుందాం.
పాత పన్ను విధానం ప్రకారం: మొత్తం పన్ను రూ.2,62,500 అవుతుంది.
కొత్త పన్ను విధానం ప్రకారం: మొత్తం పన్ను రూ.1,05,000 అవుతుంది.
అంటే, కొత్త పన్ను విధానం ప్రకారం ఈ వ్యక్తి రూ.1,57,500 ఆదా చేయగలరు.

మరో ఉదాహరణ: ఒక వ్యక్తి వార్షిక ఆదాయం రూ.21 లక్షలు అయితే, వారు కొత్త పన్ను విధానం ద్వారా రూ. 2,22,500 ఆదా చేయగలరు.

ఈ గణనీయమైన మార్పులతో, కొత్త ఆదాయపు పన్ను శ్లాబులు పన్ను చెల్లింపుదారులకు ముఖ్యంగా మధ్యతరగతి వారికి భారీ ఆర్థిక ఉపశమనం కలిగిస్తాయని భావిస్తున్నారు.

## మళ్లీ షాకిచ్చిన గోల్డ్ ధరలు..లక్షకు చేరుతుందా..



**హైదరాబాద్ - నవభూమి:** దేశంలో వరుసగా నాలుగో రోజు కూడా బంగారం ధరలు పైపైకి చేరాయి. ఈ క్రమంలో గత రికార్డులను అధిగమించాయి. ఈ వారంలో మొదటి రెండు రోజుల్లో తగ్గిన రేట్లు, ఇప్పుడు క్రమంగా పుంజుకుంటున్నాయి. ఈ క్రమంలో దేశంలో బంగారం ధరలు ఏప్రిల్ 12 నాటికి, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.270 పెరిగి రూ.95,670కి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.250 పెరిగి రూ.87,700కి చేరుకుంది. 18 క్యారెట్ల బంగారం ధరలు రూ.210 పెరిగి 10 గ్రాములకు రూ.71,760 స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో కిలో వెండి ధర రూ.100 పెరిగి రూ.97,100 స్థాయికి చేరుకుంది.?

**లక్షకు చేరుతుందా..**

ఈ నేపథ్యంలో బంగారం ధరలు ఇప్పటివరకు 6.6% పెరగడం విశేషం. మార్కెట్ వర్గాల అభిప్రాయం ప్రకారం, భారతదేశంలో బంగారం ధరలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. దీన్ని బట్టి చూస్తే మరికొన్ని రోజుల్లో పసిడి ధరలు లక్ష రూపాయలకు చేరనున్నాయి. అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా, రెండు దేశాలు ఒకదానిపై ఒకటి సుంకాలు విధించడంతో స్పాట్ గోల్డ్ నిన్న %ఖూణ% 3,200 స్థాయిని దాటింది. అమెరికా డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం కనిష్ట స్థాయిలో 99.78 ఉన్న నేపథ్యంలో ఇది బంగారం ధరల పెరుగుదలకు సపోర్ట్ చేస్తుంది.?

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి:?

చెన్నై: 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.95,670బీ 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.87,700.?

బెంగళూరు: 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.87,700బీ 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.95,670.?

హైదరాబాద్: 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.87,700బీ 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.95,670.?

ముంబై: 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.87,700బీ 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.95,670.?

## పనిచేయని ఫోన్ పే, గూగుల్ పే..! యూపీఐ సేవల్లో అంతరాయం..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్నటువంటి యూపీఐ సేవల్లో శనివారం మరోసారి తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత నెల రోజుల వ్యవధిలో ఇలా అంతరాయం ఏర్పడటం ఇది మూడోసారి కావడంతో.. వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఉదయం నుంచి గూగుల్ పే, ఫోన్‌పే సహా పేటీఎం వంటి ప్రముఖ యాప్‌ల ద్వారా చెల్లింపులు జరగకపోవడంతో సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, మధ్యాహ్నం 12 గంటల సమయానికి దాదాపు 1,168 మంది యూపీఐ సేవల్లో అంతరాయం గురించి ఫిర్యాదు చేశారు. గూగుల్ పే వినియోగదారులు 96 సమస్యలను, పేటీఎం వినియోగదారులు 23 సమస్యలను నివేదించారు. ఈ అంతరాయానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ విషయంపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెంటనే స్పందించింది. "సాంకేతిక సమస్యల కారణంగా యూపీఐ లావాదేవీలు మధ్యమధ్యలో నిలిచిపోతున్నాయని మాకు తెలిసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి మేము కృషి చేస్తున్నాము. మీకు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తాము. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము" అని ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

**తరచూ అంతరాయాలు.. ఆందోళనలో వినియోగదారులు:**

యూపీఐ సేవల్లో అంతరాయం కలగడం ఈ మధ్య తరచూ జరుగుతోంది. గత 20 రోజుల్లో ఇది మూడోసారి. దీంతో నిత్యావసరాల కోసం ఆన్‌లైన్ చెల్లింపులు చేసేవారు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది వినియోగదారులు నగదు అందుబాటులో లేకపోవడంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. ఏప్రిల్ 2: ఏప్రిల్ 2న కూడా యూపీఐ సేవల్లో పెద్ద అంతరాయం ఏర్పడింది. డౌన్ డిటెక్టర్‌లో 514 ఫిర్యాదులు నమోదయ్యాయి. 52% మంది వినియోగదారులు నిధుల బదిలీలో సమస్యలు ఎదుర్కొన్నారు. అప్పట్లో ఎన్‌పీసీఐ బ్యాంకుల్లో సక్సెస్ రేట్లు హెచ్చుతగ్గులకు గురికావడంతో యూపీఐ నెట్‌వర్క్‌లో జాప్యం ఏర్పడిందని వివరణ ఇచ్చింది. మార్చి 26: అంతకుముందు మార్చి 26న కూడా ఇదే తరహాలో యూపీఐ సేవలు నిలిచిపోయాయి. గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డౌన్ డిటెక్టర్‌లో 3,000కు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. దాదాపు 2-3 గంటల పాటు సేవలు నిలిచిపోయాయి. రోజుల వ్యవధిలో మళ్లీ యూపీఐ సేవల్లో అంతరాయం కలగడం డిజిటల్ చెల్లింపులపై ఆధారపడిన లక్షలాది మంది వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఎన్‌పీసీఐ ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. ఈ తరహా తరచూ అంతరాయాలు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై వినియోగదారుల విశ్వాసాన్ని తగ్గిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్‌పీసీఐ ఈ సమస్యను త్వరగా పరిష్కరించి, భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## అసలేం జరుగుతోంది.. మార్చిలో 51 లక్షల సిప్ అకౌంట్లు క్లోజ్..




**న్యూఢిల్లీ-నవభూమి:** మార్చి నెలలో మ్యూచువల్ ఫండ్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ నిలుపుదల నిష్పత్తి అనూహ్యంగా 128.27 శాతానికి పెరిగింది. ఇది ఫిబ్రవరిలో 122.76 శాతంగా ఉంది. దీని అర్థం ఎక్కువ మంది మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లు తమ సిప్‌లను నిలిపివేశారు లేదా వారి ప్రస్తుత సిప్ టెన్యూర్‌లు ముగిశాయి లేకపోతే కొత్త పెట్టుబడులను ప్రారంభించలేకపోవడం కూడా కారణం కావొచ్చు. మార్చిలో నిలిపివేసిన లేదా టెన్యూర్ పూర్తయిన సిప్‌ల సంఖ్య ఏకంగా 51.55 లక్షలుగా నమోదైంది. అయితే అదే కాలంలో నమోదైన కొత్త సిప్‌ల సంఖ్య 40.19 లక్షలుగానే ఉంది. 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరంలో.. నిలుపుదల నిష్పత్తి 75.63 శాతంగా ఉంది. దీంట్లో నిలిపివేసిన సిప్స్ సంఖ్య 514.17 లక్షలు మరియు కొత్తగా నమోదైన సిప్‌ల సంఖ్య 679.85 లక్షలు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం, గత ఆర్థిక సంవత్సరానికి నిలుపుదల నిష్పత్తి 52.41 శాతంగా ఉంది.

**నిలుపుదల నిష్పత్తి అంటే ఏమిటి?**

సిప్ నిలుపుదల నిష్పత్తి అనేది కొత్తగా నమోదైన సిప్స్ సంఖ్యతో పోలిస్తే నిలిపివేసిన సిప్ సంఖ్య. ఈ నిష్పత్తి 100 శాతం దాటితే, ప్రారంభించిన వాటి కంటే ఎక్కువగా ఉన్న సిప్ నిలిపివేస్తున్నారని అర్థం. అయితే, నిలుపుదల నిష్పత్తిలో గడువు ముగిసిన సిప్ కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా, ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియో పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఒక సిప్ నుంచి మరొక సిప్‌కి మారవచ్చు.

AMFI% విడుదల చేసిన నెలవారీ డేటా ప్రకారం, నెలవారీ మ్యూచువల్ ఫండ్ %హ్రూ% ఇన్‌ఫ్లోలు స్వల్పంగా 0.28 శాతం తగ్గి మార్చిలో రూ. 25,926 కోట్లుగా నమోదయ్యాయి. ఇది ఫిబ్రవరిలో రూ. 25,999 కోట్లుగా ఉంది. మార్చిలో సిప్ ఖాతాల సంఖ్య 8.11 కోట్లుగా ఉంది, ఇది ఫిబ్రవరిలో 8.26 కోట్లుగా ఉంది. మార్చి 2025 నాటికి సిప్‌మొత్తం పెట్టుబడుల విలువ రూ. 13.35 లక్షల కోట్లుగా ఉంది. ఇది ఫిబ్రవరి 2025లో రూ. 12.37 లక్షల కోట్లుగా ఉంది. "తరచుగా అమెరికా టారిఫ్ మార్పుల కారణంగా మార్కెట్ అస్థిరత, ప్రపంచ విధాన అనిశ్చితులు ఉన్నప్పటికీ, మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ స్థితిస్థాపకత, వృద్ధిని ప్రదర్శించిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. మార్చి 2025 నాటికి, మా ఫోలియో గణనలో సంవత్సరానికి 31.85 శాతం పెరుగుదలను చూశాము, మా నిర్వహణలోని ఆస్తులు మార్చి 2024లో రూ. 53.40 లక్షల కోట్ల నుంచి రూ. 65.74 లక్షల కోట్లకు చేరుకుంది." అని %AMFI% చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని అన్నారు.

## మెటా మార్క్ జుకర్‌బర్గ్ చైనాతో ఒప్పందం..అమెరికాను మోసం చేశాడా..



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న వేళ, మెటా (ఫేస్‌బుక్) విషయంలో సంచలన ఆరోపణ వెలుగులోకి వచ్చింది. మెటా మాజీ టాప్ ఎగ్జిక్యూటివ్ సారా విన్-విలియమ్స్ ఇటీవల అమెరికా కాంగ్రెస్‌లో కీలక ఆరోపణలు చేశారు. మెటా సంస్థ చైనాతో లాభదాయకమైన వ్యాపార సంబంధాలను ఏర్పరచుకునేందుకు అమెరికా జాతీయ భద్రతను పక్కన పెట్టిందని ఆమె ఆరోపించారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీకి అమెరికన్ వినియోగదారుల డేటాను యాక్సెస్ చేయడానికి అనుమతించే విధంగా మెటా నిర్ణయాలు తీసుకుందని ఆమె అన్నారు.

పెద్ద డీల్: దీంతోపాటు మెటా బీజింగ్‌తో కలిసి ఆన్‌లైన్ కంటెంట్‌ను నియంత్రించడానికి సహాయపడే సెన్సార్‌షిప్ నియమాలను కూడా రూపొందించిందన్నారు. అంతేకాదు మార్క్ జుకర్‌బర్గ్ గొప్ప వ్యూహకర్త అని.. అమెరికన్ జెండాను చేతిలో పట్టుకుని, దేశభక్తుడిగా కనిపిస్తూ పెద్ద డీల్ కుదుర్చుకున్నారని ఆమె పేర్కొన్నారు. గత దశాబ్దంలో చైనాతో %వి%18 బిలియన్ల వ్యాపారాన్ని జుకర్ బర్గ్ కుదుర్చుకున్నట్లు చెప్పారు. దేశభక్తి ముసుగులో వ్యాపారం పెంచుకున్నారని విలియమ్స్ అన్నారు. సారా విన్-విలియమ్స్, మెటా సంస్థలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన తరువాత, ఇటీవల అమెరికా కాంగ్రెస్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు.

**ఈ వివాదం వెనుక**

ఈ ఆరోపణలకు మెటా సంస్థ ప్రతి స్పందించింది. మెటా ప్రతినిధి ర్యాన్ డేనియల్స్ మాట్లాడుతూ, సారా విన్-విలియమ్స్ వ్యాఖ్యలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఆమె వాదనల్లో నిజం లేదన్నారు. అలాగే, చైనాలో తమ సేవలను ప్రస్తుతం నిర్వహించట్లేదని స్పష్టం చేశారు. అయితే ఈ వివాదం వెనుక ఉన్న అసలైన ఉద్దేశం ఏంటనే విషయాలు కూడా తెలియాల్సి ఉంది. ఒప్పందం నిజంగా ఉల్లంఘించారా? లేక ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకుంటున్నారా? విన్నీ వాదనలు, మెటా సమాధానాల మధ్య ఈ వివాదం ఇంకా ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి. ఆమె పూర్వపు అనుభవం ఈ ఆరోపణలకు బలాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది.



## కేరళలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్.. హెడ్గేవార్ పేరు పెట్టడంపై వివాదం..!

**కేరళ -నవభూమి:**కేరళ పాలక్కాడ్‌లోని ఉన్న నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేబీ హెడ్గేవార్ పేరు పెట్టడంపై వివాదం రాజుకుంది. దివ్యాంగుల కోసం కోసం నిర్మిస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి శంకుస్థాపనను అడ్డుకున్న తర్వాత.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్.. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కుట్టాథిల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో శనివారం బీజేపీ పాలక్కాడ్ జిల్లా అధ్యక్షుడిపై కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. వాస్తవానికి, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యకర్తలు పాలక్కాడ్ జిల్లాలో నిర్మిస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడి పేరు పెట్టడాన్ని నిరసిస్తూ శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. పాలక్కాడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మమ్‌కుట్టాథిల్‌ను జిల్లాలో అడుగు పెట్టనివ్వబోమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వ్యాఖ్యానించగా.. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీజేపీ నేత వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మమ్‌కుట్టాథిల్ స్పందిస్తూ.. తాను ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా తాను నిలబడి ఉన్నంత వరకు గళం విప్పుతానన్నారు.తన కాళ్లను నరికివేస్తే.. నా మిగిలిన శరీరాన్ని ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా మాట్లాడేందుకు ఉపయోగిస్తానని వ్యాఖ్యానించారు. నన్ను మాట్లాడకుండా ఆపాలంటే నా నాలుక కోసుకోవాల్సి వస్తుందన్నారు. బెదిరింపులకు భయపడేది లేదన్నారు. తాను ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధిని అని.. బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కాదని.. ఈ బెదిరింపులు చేస్తున్న వారిపై కేరళ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలుసుకోవాలని నాకు ఆసక్తిగా ఉందన్నారు.

## అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం.. పిల్లల కోసం తల్లి సాహసం.. వైసీపీ ఎంపీ వీడియో షేర్.. హ్యాట్సాప్ అనాల్సిందే



**న్యూఢిల్లీ-నవభూమి:**తాము నివాసం ఉండే అపార్ట్‌మెంట్ భవనంలోని ఆరో అంతస్తులో మంటలు చెలరేగడంతో.. ప్రమాదం నుంచి తన పిల్లలను కాపాడుకోడానికి ఓ మహిళ పెను సాహసం చేసింది. ముందుగా తన పిల్లలను బాల్కనీలో నుంచి కిందకు వదిలి.. కింద ఉన్నవారిని రక్షించమని కోరింది. అనంతరం ఆమె సైతం బాల్కనీ నుంచి వేలాడుతూ ఇద్దరు వ్యక్తుల సాయంతో కిందకు దిగి ప్రాణాలను కాపాడుకుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యుడు పరిమల్ నత్వానీ షేర్ చేశారు.వివరాల్లోకి వెళ్తే.. అహ్మదాబాద్‌లోని ఖోఖ్రా ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్ భవనంలో మంటలు చెలరేగాయి. ఆరో అంతస్తులో దట్టమైన పొగలు వ్యాపించడంతో అపార్ట్‌మెంట్‌లో ఉన్నవారు భయంతో వణికిపోయారు. ఈ క్రమంలో ఆరో అంతస్తులోని ఉన్న మహిళ.. సమయస్ఫూర్తితో వ్యవహరించిన తన పిల్లలను రక్షించుకుంది. ఆమె మొదట చిన్న కుమార్తెను గాల్లోకి వదిలి రక్షించమని స్థానికులను కోరింది. స్థానికులు ఆ చిన్నారిని సురక్షితంగా పట్టుకున్నారు. ఆ తరువాత పెద్ద కుమార్తెను కూడా అదే విధంగా కిందికి జారవిడిచింది. ఆపై తను కూడా బాల్కనీ నుండి వేలాడుతూ ఇద్దరు వ్యక్తుల సహాయంతో ప్రాణాలు కాపాడుకుంది.

**ముంబయిలో భారీ అగ్ని ప్రమాదం**

ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,.. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అపార్ట్‌మెంట్‌లోని 20 మందిని రక్షించారు. ఫైర్ ఇంజిన్ సాయంతో మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. కాగా, సోషల్ మీడియాలో ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. మంటలు వ్యాపించి.. పొగలు కమ్ముకున్నా వెనక్కి తగ్గకుండా ఆమె చూపిన తెగువకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. పిల్లల క్షేమం కోసం తల్లి ఎంతటి సాహసానికైనా వెనుకాడదని ఈ సంఘటన మరోసారి నిరూపించిందని ప్రశంసలు కురిపిస్తున్నారు.

## రెచ్చిపోయిన జంట..

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ రాజధాని ఢిల్లీ మెట్రో వివాదాల్లో ఇరుక్కునంతగా మరే నగరం వార్తల్లో నిలవలేదు. వెకిలి చేష్టలు, విచ్చలవిడి రొమాన్స్, మహిళను చూస్తూ హస్త ప్రయోగం ఇలా వికృత కార్యకలాపాలకు ఢిల్లీ మెట్రో కేరాఫ్‌గా మారిపోయింది. ఢిల్లీ మెట్రోలో అధర చుంబనాలు, హగ్గులు ఒకటేమిటి ఇలా ఒక వీడియో తర్వాత మరో వీడియో రెండు మూడు రోజులకొకసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా, ఆ జాబితాలో బెంగళూరు మెట్రో కూడా చేరింది. ఒక జంట మెట్రో స్టేషన్‌లో అసభ్యంగా ప్రవర్తించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది మెట్రో ప్రయాణాల్లో మహిళల భద్రత, బహిరంగ ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తనపై మరోసారి చర్చకు దారితీసింది. బెంగళూరు మెట్రో స్టేషన్‌లో తోటి ప్రయాణికులు ఉన్నారనే సిగ్గు ఎగ్గూలేకుండా ఒక జంట అసభ్యంగా ప్రవర్తించింది. 1.25 నిమిషాల ఈ వీడియోను ఏ%karnatakaportfolio% అనే యూజర్ %శ% (ట్విట్టర్)లో గురువారం పోస్ట్ చేశారు. 'బెంగళూరు మెట్రోలోనూ ఢిల్లీ మెట్రో కల్చర్‌వైపు పయనిస్తుందా? నమ్మ మెట్రో స్టేషన్ వద్ద ఇటువంటి ప్రర్తన బెంగళూరులో మర్యాద గురించి ప్రశ్నలను లేవనెత్తుతుంది' అని పేర్కొన్నారు.వైరల్ అవుతోన్న ఆ వీడియోలోని యువకుడు... యువతి టీషర్టులో చేయి పెట్టి అసభ్యంగా ప్రవర్తించాడు. తమ పక్కనే తోటి ప్రయాణికులతో పాటు పెద్దవాళ్లు ఉన్నా.. ఇంగితం లేకుండా రెచ్చిపోయాడు. ఇది చూసిన నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఢిల్లీ మెట్రోలా బెంగళూరు మెట్రో కూడా తయారవుతోందని కొందరు ఆందోళన చెందుతున్నారు. ఆ జంట ప్రవర్తన వల్ల తోటి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.'బహిరంగ ప్రదేశాల్లో ఇలాంటి అసభ్యకర ప్రవర్తనను ఖండిస్తున్నాం' అని మండిపడుతున్నారు. అంతేకాదు, మెట్రో స్టేషన్లలో భద్రతను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బెంగళూరు మెట్రోలో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదని కొందరు అంటున్నారు.బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనను ప్రజలు సహించకూడదని అంటున్నారు. మెట్రో స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, భద్రతా సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రముఖ కథక్ నృత్యకారిణి కన్నుమూత



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రముఖ కథక్ నృత్యకారిణి కుముదిని లఖియా కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయస్సు 95 ఏళ్లు. వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం అహ్మదాబాద్ లోని తన నివాసంలో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

కుముదిని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 1930లో జన్మించారు. కథక్ నృత్య కళారూపాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు 1967లో ఆమె అహ్మదాబాద్‌లో కదంబ సెంటర్ ఫర్ డ్యాన్స్ సంస్థను స్థాపించారు. ఇందులో ఆమె చేసిన కృషికిగాను 2025లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. అంతకుముందే పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులను కూడా కుముదిని అందుకున్నారు.ప్రఖ్యాత నృత్యకారిణి, గురువు రుక్మిణీ దేవి అరుండేల్ వద్ద శిష్యరికం చేశారు. 1957లో చెన్నైలో తన మొదటి నాట్య ప్రదర్శన ఇచ్చారు. 1968లో పద్మశ్రీ, 1977లో సంగీత నాటక అకాడమీ అవార్డు, 2016లో పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్నారు. యామినీ కృష్ణమూర్తి టీటీడీ ఆస్థాన నాట్యకళాకారిణిగానూ సేవలు అందించారు. ఆమె ఒడిస్సీ నృత్యరీతిలోనూ ప్రావీణ్యం సంపాదించడం విశేషం.

# రాణా విచారణలో 'రహస్య సాక్షి'.. ఎవరీ దుబాయ్ వ్యక్తి?



**న్యూఢిల్లీ-నవభూమి:**అమెరికా నుంచి తీసుకొచ్చిన 26/11 ముంబయి ఉగ్రదాడి నిందితుల్లో ఒకరైన తహవూర్ రాణాను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారిస్తోంది. అయితే, ముంబయి మారణహోమానికి ముందు దుబాయ్‌లో రాణా కలిసినట్లు ఆరోపణలు ఉన్న ఒక రహస్య వ్యక్తిపై ఎన్ఐఏ దృష్టి సారించింది. ఈ కేసులో ఆ వ్యక్తే కీలకంగా మారినట్టు తెలుస్తోంది. ఎన్ఐఏ వర్గాల ప్రకారం.. ఈ వ్యక్తికి దాడి గురించి ముందే సమాచారం ఉంది. ఆ వ్యక్తి 2006లో డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీని ముంబయిలో రిసీవ్ చేసుకున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. అతడ్ని తీసుకొచ్చి.. రాణా ఎదుట కూర్చోబెట్టి ముఖాముఖీగా విచారించనున్నట్లు సదరు వర్గాలు తెలిపారు. కుట్రలో రాణా పాత్రపై అతడి వాంగ్మూలం కీలకమని అధికారులు భావిస్తున్నారట..! దీంతో ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు? అనేది చర్చనీయాంశమవుతోంది.

**దుబాయ్ వ్యక్తి ఎవరు?**

ముంబయి ఉగ్రదాడికి ముందు రాణా దుబాయ్‌లో అతడ్ని కలిశాడని, అమెరికా దర్యాప్తు సంస్థలు భారతీయ అధికారులతో పంచుకున్న సమాచారం ప్రకారం ఈ వ్యక్తికి జరగబోయే దాడి గురించి తెలుసు.. ఈ వ్యక్తి గుర్తింపు, అతడి పాత్రను దర్యాప్తు చేస్తున్నట్టు ఎన్ఐఏ ధ్రువీకరించింది.

ఎన్ఐఏ వర్గాల ప్రకారం.. దావూద్ గిలానీ అలియాస్ హెడ్లీ.. 2008లో రాణాను భారత్‌కు వెళ్లొద్దని స్పష్టంగా హెచ్చరించాడు. తక్షణ ఉగ్రవాద కార్యకలాపాల గురించి సూచనలు చేశాడు. రహస్య వ్యక్తిని రాణా దుబాయ్‌లో కలవడానికి హెడ్లీ ఏర్పాటు చేశాడని, దాడి తక్షణమే జరుగుతుందని అతడు ధ్రువీకరించాడని పేర్కొన్నాయి. ఆ వ్యక్తికి పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ సీనియర్ అధికారి లేదా లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థ నాయకుడితో సంబంధం ఉందా? అనేది అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యంత ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. ఈ వ్యక్తి గుర్తింపును దర్యాప్తు సంస్థలోని ఉన్నతవర్గాల్లో రహస్యంగా ఉంచారు. అమెరికా అధికారుల విచారణలో రాణా అతడి గురించి ప్రస్తావించి ఉండొచ్చని ఏజెన్సీలు విశ్వసిస్తున్నాయి.

**లీజుపై సందేహాలు**

ఈ కేసులో మరో కోణం ఏంటంటే.. రాణా, హెడ్లీ నవంబర్ 2008లో తీసుకున్న నిర్ణయం. ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ ముసుగులో రాణా నిర్వహిస్తోన్న ఆఫీసు భవనం లీజు పునరుద్ధరించలేదు. ఈ కార్యాలయాన్ని హెడ్లీ నగరంలోని కీలక హోటళ్లు, బహిరంగ ప్రదేశాలతో సహా ఉగ్రవాదుల టార్గెట్‌లకు గూఢచర్యం కోసం ఉపయోగించినట్టు సమాచారం.

ఎన్ఐఏ గత దర్యాప్తు ప్రకారం.. ఆగస్టు 2005లో రాణా సంస్థ కోసం పని చేసే ముసుగులో రెక్కీ కోసం లష్కరే తొయిబా తనను భారత్‌కు పంపాలని యోచిస్తున్నట్లు అతడికి హెడ్లీ తెలియజేశాడు. గూఢచర్య కార్యకలాపాలు తన ఇమ్మిగ్రేషన్ వ్యాపారం అనుకూలంగా ఉంటుందని భావించిన రాణా.. హెడ్లీ కన్సల్టెంట్‌గా నటిస్తాడని సూచించాడు.

హెడ్లీ రూపురేఖలు,, అమెరికా పాస్‌పోర్ట్ భారత్‌లో స్వేచ్ఛగా తిరగడానికి, ముంబయి ప్రముఖ ప్రదేశాల్లో రెక్కీ.. వాటిని వీడియో తీసి డేటాను పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లకు పంపడానికి తోడ్పడ్డాయి..

**దేశంలోని పలు నగరాల్లో దాడులకు కుట్ర?**

వర్గాల ప్రకారం.. ముంబయిలో వ్యూహాలు.. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఇలాంటి దాడులకు ఒక విస్తృత ప్రణాళికలో భాగం కావచ్చని భావిస్తున్నారు. విచారణలో భాగంగా రాణా ప్రయాణ రికార్డులను నిశితంగా పరిశీలిస్తున్నారు. అలాగే, 2008 నవంబర్ 13, 21 మధ్య, రాణా తన భార్య సమ్రాజ్ రాణా అక్తర్‌తో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్, ఆగ్రా, ఢిల్లీ, కొచ్చి, అహ్మదాబాద్, ముంబయితో సహా అనేక నగరాలను సందర్శించాడు. ఈ ప్రయాణాలు దాడులు చేయడానికి గూఢచర్య మిషన్‌లో భాగంగా ఉన్నాయా? అని దర్యాప్తు చేస్తున్నారు.నెట్‌వర్క్:ముంబయి దాడి విస్తృత కుట్రలో భాగమని భావించిన ఎన్ఏఐ.. లష్కరే తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌బీ దాని ఆపరేషనల్ కమాండర్ జకి-ఉర్-రెహ్మాన్ లఖ్వీబీ సజ్జిద్ మజీద్‌బీ ఇల్యాస్ కశ్మీరి, అబ్దుర్ రెహ్మాన్ హాషిమ్ సయ్యద్ అలియాస్ మేజర్ అలీ పేర్లను దర్యాప్తు మునుపటి దశల్లో పేర్కొంది. వీరిలో మేజర్ ఇక్బాల్ అలియాస్ మేజర్ అలీ.. మేజర్ సమీర్ అలీ అలియాస్ మేజర్ సమీర్‌తో సహ %×ూ×% అధికారులు కలిసి పనిచేశారని కూడా ఏజెన్సీ ఆరోపించింది. వీరందరూ ముంబయి దాడికి ప్రణాళిక, నిధులు, లాజిస్టిక్ వసతుల్లో కీలకంగా వ్యవహరించినట్టు అనుమానిస్తున్నారు.

**సంజువన్ ఉగ్రదాడి.. ఎక్స్‌క్లూజివ్ దృశ్యాలు**

రాణా, హెడ్లీ పాకిస్థాన్‌లో కలిసి సైనిక స్కూల్ చదువుకున్నారు. తరువాత ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ వ్యాపారంలో భాగస్వాములయ్యారు. దీనిని ఉగ్రవాద కార్యకలాపాల కోసం ఒక వేదికగా ఉపయోగించారని అధికారులు ఆరోపిస్తున్నారు.

**కస్టడీలో రాణాకు అత్యంత భద్రత**

ఢిల్లీలోని సీజీఓ కాంప్లెక్స్‌లోని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయంలోని ఓ గదిలో రాణాను ఉంచి విచారిస్తున్నారు. సాయుధ సీఆర్పీఎఫ్‌బీ ఢిల్లీ పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. లోపల, 24 గంటల నిఘా ఉంది. ప్రతి 24 గంటలకు ఒకసారి అతడికి వైద్య పరీక్ష నిర్వహిస్తారు. రాణా తన న్యాయవాదిని ప్రత్యామ్నాయ రోజుల్లో అధికారుల పర్యవేక్షణలో మాత్రమే కలవడానికి అనుమతిస్తారు. ముంబయి దాడుల సమయంలో ఉగ్రవాదులతో పోరాడుతూ గాయపడిన పోలీస్ అధికారి సదానంద్ వసంత్ దాతే ప్రస్తుత ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ కావడం చెప్పుకోదగ్గ అంశం. కామా ఆసుపత్రిపై దాడి చేసిన అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్‌ను అడ్డుకునే క్రమంలో తీవ్ర గాయాల పాలయ్యారు.

## ఢిల్లీని వణికించిన గాలిదుమారం.. ఆగిపోయిన విమానాలు...
### ఎయిర్‌పోర్టులో రాత్రి నుంచి జనం పడిగాపులు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ రాజధాని ఢిల్లీపై శుక్రవారం సాయంత్రం బలమైన దుమ్ము, ఈదురు గాలులు విరుచుకుపడ్డాయి. గత పది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ఢిల్లీ వాసులకు ఈ వర్షం వల్ల కొంత ఉపశమనం లభించినా.. జనజీవనం అస్తవ్యస్తమైంది ఢిల్లీలో వర్షానికి చెట్లు కూలి రోడ్డలపై పడటంతో ఎక్కడిక్కడ వాహనాలు నిలిచిపోయాయి. గాలి దుమారంతో పలు విమానాల రాకపోకల్లో జాప్యం ఏర్పడింది.. వందలాది మంది ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా కనీసం 15 విమానాలను దారి మళ్లించినట్టు సమాచారం. గ. ఎయిరిండియా, ఇండిగో వంటి విమాన యాన సంస్థలు (ట్విట్టర్) ద్వారా సూచనలు జారీ చేసినప్పటికీ, చాలా మంది ప్రయాణికులు తమ కష్టాలను సోషల్ మీడియాలో వెళ్లగక్కుతున్నారు.'మాకు శ్రీనగర్ నుంచి ఢిల్లీ... అక్కడి నుంచి ముంబయికి సాయంత్రం 4 గంటలకు కనెక్టింగ్ ఫ్లైట్ ఉంది... మా విమానం సాయంత్రం 6 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉండగా, గాలి దుమారం కారణంగా చండీగఢ్‌కు మళ్లించారు.. ఆ తర్వాత రాత్రి 11 గంటలకు తిరిగి ఢిల్లీకి తీసుకొచ్చారు.. ఆ తర్వాత ఢిల్లీలో ముంబయికి వెళ్లే మరో విమానం ఎక్కించారు.. మేము దాదాపు 4 గంటల పాటు అందులో విమానంలో కూర్చున్నాం.. ఆ తర్వాత మళ్లీ దింపి, మళ్లీ సెక్యూరిటీ చెక్ చేయించారు. ఇప్పుడు ఉదయం 8 గంటలు అవుతోంది.. మేము ఇంకా విమానాశ్రయంలోనే పడిగాపులు కాస్తున్నాం.. మా విమానం ఇంకా బయలుదేరలేదు' ఎయిరిండియా ప్రయాణికుడు ఒకరు వాపోయారు.అదే విమానంలోని 75 ఏళ్ల మహిళ మాట్లాడుతూ.. "మేము 12 గంటలకు పైగా చిక్కుకుపోయాం... దుమ్ము కారణంగా విమానం దారి మళ్లించారు.. రాత్రి 11 గంటల నుంచి ఢిల్లీ విమానాశ్రయంలో పడిగాపులు కాస్తున్నాం" అని ఆమె అన్నారు. కొంతమంది ప్రయాణికులు సోషల్ మీడియా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విమానాశ్రయంలో పరిస్థితిని తెలియజేసే ఫోటోను పోస్ట్ చేస్తూ. 'అత్యంత అస్తవ్యస్తమైన, తప్పుదోవ పట్టించే ప్రపంచ స్థాయి అంతర్జాతీయ విమానాశ్రయం. న్యూఢిల్లీ... బస్ స్టాండ్ కంటే అధ్వాన్నంగా ఉంది' అని మండిపడ్డాడు.

'కోల్‌కతా నుంచి ఢిల్లీకి వెళ్లే ఇండిగో విమానం శుక్రవారం సాయంత్రం నుంచి 6 సార్లు రీషెడ్యూల్ చేశారు. మీరు ప్రయాణికులను తేలికగా తీసుకుంటున్నారా?? ప్రయాణికులు ఇప్పటికే 6 గంటలు ఆలస్యంగా ఉన్నారు' అని ఇండిగోను ట్యాగ్ చేస్తూ మరొకరు పోస్ట్ పెట్టారు..'ఢిల్లీ నుంచి విమానం ఇంకా బయలుదేరలేదు. మీరు సమయానికి ఎక్కించి రెండు గంటలు కూర్చోబెట్టారు.. నిబంధన ప్రకారం విమానం రెండు గంటలకు పైగా ఆలస్యం అయితే మీరు వారికి రిఫ్రెష్‌మెంట్‌లు అందించాలి' అని మరొకరు ట్వీట్ చేశారు.'14 గంటలకు పైగా ఢిల్లీ విమానాశ్రయంలో చిక్కుకుపోయాను...మీకు మీ ప్రయాణికుల పట్ల బాధ్యత, నిబద్ధత లేదు... మీరు ఈ స్థానంలో ఉండటానికి అర్హులు కాదు' ఎయిరిండియాను మరో ప్రయాణికుడు ట్యాగ్ చేశాడు.అయితే, ఎయిరిండియా మాత్రం ఢిల్లీ నుంచి, ఢిల్లీకి వచ్చే విమానాలు వర్షం కారణంగా ఆలస్యం అయ్యాయని లేదా దారి మళ్లించినట్టు పేర్కొంది. 'విమానాశ్రయ బృందం తక్షణ పరిష్కారాన్ని నిర్ధారించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తోంది.. అంతరాయానికి చింతిస్తున్నాం.. ప్రయాణికులు సంయమనం పాటించాలని అభ్యర్థిస్తున్నాం" అని పేర్కొంది. ఇండిగో, స్పైస్ జెట్ సైతం ఇలాంటి ప్రకటనే చేశాయి.. ఢిల్లీ విమానాశ్రయం కూడా ప్రయాణికులకు విమానాల ఆలస్యం గురించి తెలియజేస్తూ ఒక సూచనను జారీ చేసింది.

**ఢిల్లీలో 52.3 డిగ్రీల ఎండ.. దేశ చరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రత**

'ఢిల్లీలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా, విమానాశ్రయంలోని కొన్ని విమానాలు ప్రభావితమయ్యాయి. అప్‌డేట్ కోసం సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచించా... ఈ అసౌకర్యానికి మేం చింతిస్తున్నాం' అని తెలిపింది.

ఢిల్లీలో దుమ్ము తుఫాను:గత రెండు రోజుల నుంచి ఢిల్లీలో ఈదురు గాలులు, పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలను బలమైన దుమ్ము తుఫాను కమ్మేసింది. ఇది రాజధానిలోని కొన్ని ప్రాంతాలలో భారీ నష్టాన్ని మిగిల్చింది. చెట్ల కొమ్మలు విరిగి రోడ్లు, వాహనాలపై పడ్డాయి. అటు, భారత వాతావరణ శాఖ (%×వీణ%) సైతం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఢిల్లీలో 'ఆరెంజ్

## అయోధ్య రామ మందిర సమీపంలో దారుణం.. గెస్ట్‌హౌజ్‌లో
### మహిళ స్నానం చేస్తుండగా వీడియో తీసిన యువకుడు



**అయోధ్య-నవభూమి:**అయోధ్య బాల రామయ్యను దర్శించుకునేందుకు వెళ్లిన ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు అక్కడి ఓ హోటల్ సిబ్బంది. ముఖ్యంగా ఆమె స్నానం చేస్తుండగా.. చాటుగా వీడియో తీశాడు. కానీ సదరు మహిళ ఆ విషయాన్ని గుర్తించి కేకలు వేయగా.. కుటుంబ సభ్యులు, తోటి భక్తులంతా అక్కడకు చేరుకున్నారు. ఏమైందని ప్రశ్నించగా ఓ యువకుడు తాను స్నానం చేస్తుండగా వీడియో తీశాడని చెప్పింది. దీంతో భక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. రంగంలోకి దిగి నిందితుడిని అరెస్ట్ చేశారు

దేశంలో ఏ చోటకు, ఏ మూలకు వెళ్లినా స్త్రీలకు భద్రత లేకుండా పోతుంది. షాపింగ్ మాళ్లు, బస్టాండుల్లోనే కాకుండా ప్రైవేట్ హోటళ్లలోని బాత్రూంలు, బట్టలు మార్చుకునే గదుల్లో కూడా స్పై కెమెరాలు పెట్టడం, వారికి తెలియకుండా వీడియోలు తీయడం చేస్తున్నారు. తాజాగా పవిత్ర పుణ్యక్షేత్రం అయిన అయోధ్య రామ మందిర సమీపంలోని ఓ గెస్ట్‌హౌజ్‌లోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఓ మహిళా భక్తురాలు బాత్రూంలో స్నానం చేస్తుండగా.. హోటల్ సిబ్బంది ఆమెను వీడియో తీశారు. అయితే విషయం గుర్తించిన మహిళ కేకలు వేయగా.. కుటుంబ సభ్యులు, తోటి భక్తులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆపై ఏం జరిగిందో తెలియాలంటే మీరీ స్టోరీ చదివేయాల్సిందే.

వారణాసికి చెందిన ఓ 30 ఏళ్ల మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యకు వెళ్లింది. బాల రాముడిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోవాలనుకున్న ఆమెకు.. అక్కడి హోటల్ సిబ్బంది గట్టి షాక్ ఇచ్చారు. ముఖ్యంగా ఆలయ సమీపంలోని ఓ గెస్ట్‌హౌజ్‌లో గది తీసుకున్న సదరు మహిళ.. శుక్రవారం రోజు ఉదయం 6 గంటలకు స్నానం చేయాలని బాత్రూంలోకి వెళ్లింది. అయితే హడావుడిగా స్నానం చేయబోతున్న ఆమెకు తనను ఎవరో గమనిస్తున్నట్లు అనిపించింది. దీంతో బాత్రూం మొత్తాన్ని నిశితంగా పరిశీలించగా.. ఓ దారుణం వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా హోటల్లో పని చేసే ఓ యువకుడు తాను స్నానం చేస్తుండగా వీడియో తీయడాన్ని గమనించింది. దీంతో భయపడిపోయిన ఆమె ఒక్కసారిగా కేకలు వేయగా.. కుటుంబ సభ్యులు సహా తోటి భక్తులంతా వచ్చారు. పారిపోతున్న యువకుడిని పట్టుకున్నారు. ఆపై గెస్ట్‌హౌజ్ అధికారులు కూడా అక్కడకు వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడుని పట్టుకున్నారు. ఆపై అతడి వద్దనున్న ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో మహిళకు సంబంధించిన వీడియో ఏదైనా ఉందేమోనని చూడగా.. మరెంతో మంది మహిళల వీడియోలు కనిపించాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. నిందితుడి పేరు సౌరభ్ తివారీ అని, ప్రస్తుతం అతడు అదే గెస్ట్‌హౌజ్‌లో పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉత్తర ప్రదేశ్‌లోని బహ్రైచ్‌కు చెందిన అతడు.. చాలా రోజులుగా అక్కడే పని చేస్తూ ఎవరికీ తెలియకుండా మహిళలు స్నానం చేస్తుండగా వీడియోలు తీస్తున్నాడు. కానీ తాజాగా మహిళ గుర్తించడం అతడి బాగోతం బయట పడింది. ఈ విషయం కాస్తా వెలుగులోకి రావడంతో.. గతంలో అయోధ్య వెళ్లిన వారంతా భయాందోళనకు గురవుతున్నారు. తమ వీడియో కూడా తీశాడేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## నలుగురు పిల్లల తండ్రితో ఐదుగురు పిల్లల తల్లి ప్రేమాయణం..




**న్యూఢిల్లీ-నవభూమి:**రోజురోజుకూ మానవ విలువలు మంటగలుస్తున్నాయి. పెళ్లై పిల్లలు పుట్టాక కూడా పరాయి వాళ్లతో ప్రేమలో పడుతూ దారుణాలకు తెగబడుతున్నారు కొందరు. తమ సుఖం కోసం కట్టుకున్న వాళ్లను, కన్నబిడ్డలను అనాథలను చేస్తున్నారు. అచ్చంగా ఇలాగే చేశారో ఇద్దరు దంపతులు. ముఖ్యంగా అప్పటికే పెళ్లై ఐదుగురు పిల్లలు ఉన్న ఓ మహిళ.. వివాహమై నలుగురు పిల్లలు కల్గిన మరో తండ్రితో ప్రేమలో పడింది. ఇన్నాళ్లూ చాటుమాటుగా వివాహేతర సంబంధం కొనసాగించిన వీరు ఎక్కడికైనా వెళ్లిపోయి హాయిగా జీవించాలనుకున్నారు. అందుకోసం ఇంట్లో ఉన్న డబ్బు, నగలు తీసుకుని బయటకు వెళ్లిపోయారు. పెళ్లి చేసుకుని ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియాలంటే మీరీ కథ చదివేయాల్సిందే.ఉత్తర ప్రదేశ్‌లోని సిద్ధార్థ్ నగర్ జిల్లాలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా అదే ప్రాంతానికి చెందిన గోపాల్‌కు 30 ఏళ్ల క్రితమే పెళ్లి జరిగింది. భార్యతో పాటు నలుగురు పిల్లలు కూడా ఉన్నారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు కాగా, మరొకరు అబ్బాయి. అయితే ఇతడు కూలీ పనికి వెళ్తుండగా.. భార్య వడాపావ్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉన్నంతలోనే వీరంతా హాయిగా ఉంటుండగా.. గోపాల్‌కు అదే గ్రామానికి చెందిన మరో మహిళతో పరిచయం ఏర్పడింది. ఆమెనే గీత. గీతకు పెళ్లి జరిగి 40 సంవత్సరాలు అవుతుండగా మొత్తం ఐదుగురు పిల్లలు ఉన్నారు. అయితే వారిలో నలుగురు ఆడ పిల్లలు కాగా, ఒక కుమారుడు. %గీత భర్తతో పాటు గోపాల్ కూడా ఒకే దగ్గర కూలీ పని చేస్తుంటారు. అయితే వీరంతా ఒకే ప్రాంతంలో ఉండగా.. రెండు కుటుంబాలకు స్నేహం ఉంది. ఈక్రమంలోనే గోపాల్.. గీతతో స్నేహాన్ని పెంచుకున్నాడు. అది కాస్తా ప్రేమగా మారి ఆపై వివాహేతర సంబంధానికి దారి తీసింది. చాలా కాలంగా వీరిద్దరి మధ్య బంధం కొనసాగుతుంది. అయితే ఈ విషయం రెండు కుటుంబాల్లోని ఎవరికీ తెలియదు. దీన్నే అదునుగా భావించిన గీత, గోపాల్.. కుటుంబాలను వదిలేసి ఎటైనా వెళ్లిపోయి హాయిగా జీవించాలనుకున్నారు. అందుకోసం ఓ ప్లాన్ కూడా వేసుకుని ఇంటి నుంచి పరారయ్యారు. అయితే గీత వెళ్తూ వెళ్తూ ఇంట్లోని నగలు, రూ.90 వేల నగదును తీసుకెళ్లింది. గోపాల్ కూడా భార్య నగలు, ఇంట్లో ఉన్న డబ్బు తీసుకుని వెళ్లిపోయాడు.ఉన్నట్టుండి గీత కనిపించకపోయేసరికి.. ఆమె భర్త పుట్టింటికి వెళ్లిందేమో అనుకున్నాడు. వారికి ఫోన్ చేయగా గీత రాలేదని చెప్పారు. ఈక్రమంలోనే వెతుకులాట ప్రారంభించారు. మరోవైపు గోపాల్ భార్య కూడా భర్త కనిపించక పోయేసరికి వెతకడం ప్రారంభించింది. స్నేహితులు, బంధువులు అందరికీ ఫోన్ చేసింది. అయితే వారు ఇంటి నుంచి వెళ్లిపోయిన రెండ్రోజుల తర్వాత గోపాల్.. ఫేస్‌బుక్ వేదికగా గీతను పెళ్లి చేసుకున్న ఫొటోలు, వీడియోలను షేర్ చేశాడు. అది చూసిన రెండు కుటుంబాలు షాక్ అయ్యాయి. గ్రామస్థులు కూడా నివ్వెర పోయారు. 9 మంది పిల్లలను వదిలేసి వారలా పారిపోవడం దారుణం అంటూనే ముక్కున వేలేసుకున్నారు.తమని మోసం చేసిన వెళ్లిపోయిన గీత, గోపాల్‌లపై రెండు కుటుంబాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ముఖ్యంగా గీత భర్త.. తనకు భార్య అవసరం లేదని, కాకపోతే ఆమె తీసుకెళ్లిన డబ్బు, నగలు ఇప్పించాలని కోరారు. పిల్లలను కూడా తానే చూసుకుంటానని వివరించారు. మరోవైపు గోపాల్ భార్య.. వడాపావ్ అమ్ముతూ అంత మంది పిల్లలను పోషించలేనని.. తన భర్తే పిల్లల బాధ్యత తీసుకోవాలని చెబుతోంది. అంతేకాకుండా తన దృష్టిలో భర్త చనిపోయాడని భావిస్తున్నట్లు వివరించింది. ప్రస్తుతం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## నదిలో పడి మునిగిన కారు.. ఒక మహిళను కాపాడగా నలుగురు గల్లంతు

**డెహ్రాడూన్-నవభూమి:**ఐదుగురు వ్యక్తులు ప్రయాణించిన కారు నదిలో పడింది. బోల్తా పడిన ఆ కారుపై ఒక మహిళ ఉన్నది. గమనించిన రెస్క్యూ సిబ్బంది ఆమెను కాపాడారు. నదిలో గల్లంతైన నలుగురు కోసం గాలిస్తున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రిషికేశ్-బద్రీనాథ్ జాతీయ రహదారిలో ఐదుగురు వ్యక్తులు కారులో ప్రయాణించారు. దేవప్రయాగ, కీర్తినగర్ మధ్య ఆ కారు అదుపుతప్పింది. ఘాట్ రోడ్డు పైనుంచి కింద ఉన్న అలకనంద నదిలో ఆ కారు పడింది.కాగా, నదిలో బోల్తాపడి తేలుతున్న ఆ కారు టాప్‌పై ఒక మహిళ ఉన్నది. ఇది చూసిన కొందరు వ్యక్తులు అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రెస్క్యూ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఆ మహిళను కాపాడారు. గల్లంతైన మిగతా నలుగురి కోసం నదిలో గాలిస్తున్నారు. కారులో ప్రయాణించిన వారంతా పౌరీ గర్వాల్ జిల్లాలోని శ్రీకోట్ గ్రామానికి చెందిన వారుగా అధికారులు గుర్తించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్
ఆదివారం
13 । ఏప్రిల్ । 2025

## మళ్లీ వాయిదా.. కొత్త విడుదల తేదీ ప్రకటించిన 'సారంగపాణి జాతకం'



టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్, తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.




## మరో పెద్ద ప్రాజెక్టులో ప్రియాంక



హృతిక్ రోషన్ హీరోగా వచ్చిన క్రిష్ ఫ్రాంచైజ్ సినిమాకు ఎంత డిమాండ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హృతిక్ ఎన్నో సినిమాలు చేసినా వాటిలో క్రిష్ ఫ్రాంచైజ్ కు మాత్రం సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజ్ నుంచి మూడు భాగాలు రిలీజ్ కాగా, ఇప్పుడు నాలుగో భాగం రెడీ అవుతోంది. అయితే దీంట్లో మరో ఇంట్రెస్టింగ్ విషయం కూడా ఉంది. ఈ నాలుగో పార్ట్‌కు హృతిక్ రోషనే దర్శకత్వం వహించనున్నాడు. ముందు మూడు భాగాల్లో హీరోగా నటించిన హృతిక్ ఇప్పుడు క్రిష్ 4కు దర్శకత్వం వహిస్తుండటంతో సినిమాపై అందరికీ భారీ అంచనాలు పెరిగాయి. ఇదిలా ఉంటే క్రిష్ 4 గురించి మరో ఆసక్తికర విషయమేంటంటే ఇందులో క్రిష్ కు జోడీగా ప్రియాంక చోప్రా నటించనుంది. క్రిష్ సినిమా నుంచి ప్రియాంక ఆ ఫ్రాంచైజ్ లో ప్రియ పాత్రను పోషిస్తూ వస్తుంది. అయితే ఇప్పటివరకు హృతిక్ రోషన్, ప్రియాంక చోప్రా కలిసి పలు సినిమాలు చేశారు. వారిద్దరిదీ బ్లాక్ బస్టర్ పెయిర్. ప్రియాంక, హృతిక్ కలిసి నటించిన ప్రతీ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలవడంతో పాటూ భారీ కలెక్షన్లను కూడా అందుకున్నాయి. గతంలో ప్రియాంక, హృతిక్ కలిసి క్రిష్, క్రిష్3, అగ్నిపథ్ సినిమాల్లో కలిసి నటించారు. ఆ సినిమాలన్నీ కూడా సూపర్ హిట్లుగా నిలిచినవే. క్రిష్, క్రిష్3లో ప్రియాంక కీలక పాత్రలో కనిపించగా, ఇప్పుడు క్రిష్4లో కూడా ఆమె పాత్ర చాలా కీలకం కానుందని అర్థమవుతుంది. అయితే క్రిష్ 4లో ప్రియాంక నటించనుండటం ఆమె ఫ్యాన్స్ కు చాలా పెద్ద న్యూస్. ఆల్రెడీ రాజమౌళి- మహేష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబీ29లో కీలక పాత్ర చేస్తున్న ప్రియాంక ఇప్పుడు క్రిష్ 4లో కూడా నటించనుందని తెలిసి ఆమె అభిమానులు ఫుల్ ఖుషీలో ఉన్నారు. చాలా కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ప్రియాంక, ఇప్పుడు వీలైనంత బెస్ట్ ప్రాజెక్టులతో మళ్లీ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తోంది. ప్రస్తుతానికి క్రిష్ 4 సినిమా కోసం నటీనటులను ఎంపిక చేస్తున్నారు మేకర్స్. ఇదిలా ఉంటే ఈ సూపర్ హీరో మూవీ భారీ వీఎఫ్ఎక్స్ తో రూపొందనుందనే విషయం తెలిసిందే. మరి డైరెక్టర్ గా హృతిక్ క్రిష్ 4ను ఏ రేంజ్ కు తీసుకెళ్తాడో చూడాలి.

## రవితేజ కుమార్తె.. యువ హీరోతో పర్ఫెక్ట్ ఎంట్రీ!



టాలీవుడ్ మాస్ మహారాజా రవి తేజ తన కెరీర్‌లో ఎంత బిజీగా ఉన్నా.. తన పిల్లలకు సినిమాల్లో ఓ స్థిరమైన భవిష్యత్తు ఉండాలని ఇప్పటికే ఒక ట్రాక్ సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటికే తన కుమారుడు మహాధన్ "రాజా ది గ్రేట్" సినిమాతో బాలనటుడిగా పరిచయమయ్యాడు. అతను త్వరలో డైరెక్షన్ వైపు అడుగులు వేయబోతున్నాడని టాక్. సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుల వద్ద వర్క్ చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇక ఇప్పుడు తాజాగా రవి తేజ కుమార్తె మోక్షద కూడా ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి అడుగుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. మోక్షద రవి తేజ తన మొదటి ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా హ్యాండిల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో యువ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించనుండగా, 'మిడిల్ క్లాస్ మెలొడీస్' ఫేమ్ వినోద్ అనంతోజు దర్శకత్వం వహించనున్నాడు. ఇదే కాంబినేషన్‌కు గతంలో మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో, ఈ సారి మరింత కంటెంట్‌తో ముందుకు రావాలనే ఆలోచనతో ఉన్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌తో మోక్షద ప్రొడక్షన్ పని తత్వాన్ని బాగా నేర్చుకునే అవకాశముంటుందని భావిస్తున్నారు. రవి తేజ ఇప్పటికే తన పేరుతో వర్క్ అని ఓ ప్రొడక్షన్ హౌస్‌ను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ సంస్థను ప్రొఫెషనల్ లెవెల్‌లో తీసుకెళ్లేందుకు మోక్షదను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. మొదటి ప్రాజెక్ట్‌లోనే ఓ క్రియేటివ్ టీమ్‌తో కలిసి పని చేయడం వల్ల మోక్షదకు మంచి అనుభవం లభిస్తుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సమ్ థింగ్ స్పెషల్ అనేలా.. ఇదిలా ఉండగా, మోక్షద గత కొంతకాలంగా ఫిల్మ్ మేకింగ్ విషయంలో ఆసక్తిగా ఉండడంతో, రవి తేజ ఆమెకు మరింత ప్రాక్టికల్ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆమెను ఈ ప్రాజెక్ట్‌కు సపోర్ట్ చేస్తున్నాడని తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్రయత్నం విజయవంతమైతే, భవిష్యత్తులో రవి తేజ ప్రొడక్షన్ సంస్థను పూర్తిగా మోక్షద చూసుకునే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ విషయంపై అధికారిక ప్రకటన రాలేకపోయినా, ప్రాజెక్ట్ ప్రక్రియ మొదలైనట్లు సమాచారం. త్వరలోనే మోక్షద ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మరోవైపు రవి తేజ 'మాస్ జాతర' సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా జూలైలో విడుదల కానుంది. మరి తండ్రి బాటలో కూతురు ఎలా రాణిస్తుందో చూడాలి.

## నా జర్నీలో ఇదే ప్రౌడ్ మూమెంట్




సినీ ఇండస్ట్రీలో ఎవరికెప్పుడు ఫేమ్ వచ్చి లైమ్ లైట్ లోకి వస్తారో తెలియదు. హీరోయిన్ల విషయంలో అయితే ఇదీ మరీ ఎక్కువ. ఎప్పుడు ఎలా ఫేమ్ లోకి వచ్చి వార్తల్లో నిలుస్తారో ఎవరూ ఊహించలేరు. కొంతమందికి రెడ్ కార్పెట్ ల ద్వారా ఫేమ్ వస్తే, మరికొందరికి మరోలా వస్తుంది. అయితే ఇప్పుడు బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ ఎప్పటికంటే ఎక్కువగా ఫేమస్ అవుతోంది. బాలీవుడ్లో వరుస ఫ్లాపుల తర్వాత ఇప్పుడు సడెన్ గా జాన్వీ పేరు ప్రపంచ వేదికపై వినిపిస్తోంది. ఆ వేదిక మరేదో కాదు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్. ఇషాన్ ఖట్టర్ తో కలిసి జాన్వీ కపూర్ నటించిన హోమ్ బౌండ్ అనే సినిమా 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో అన్ సెర్టైన్ రిగార్డ్ విభాగంలో ప్రదర్శనకు సెలెక్ట్ అయింది. ఈ సినిమాకు హైదరాబాద్ కు చెందిన నీరజ్ గైవాన్ దర్శకత్వం వహించారు. ప్రపంచవ్యాప్తంగా అందరూ ఎంతో ఇష్టపడే ప్రతిష్టాత్మక కళాత్మక చిత్రాల లీగ్ లో హోమ్ బౌండ్ చేరింది. నీరజ్ తీసిన మొదటి సినిమా మసాన్ కూడా ఇదే బాటలో నిలవగా, ఇప్పుడు హోమ్ బౌండ్ కూడా అదే బాటలో వెళ్తూ ఆ లెగసీని కంటిన్యూ చేస్తోంది. మే 13 నుంచి మే 24 మధ్య హోమ్ బౌండ్ సినిమా ప్రపంచంలోని బెస్ట్ సినిమాలతో పాటూ కేన్స్ లో ప్రదర్శించబడనుంది. ఈ సందర్భంగా జాన్వీ తన ఇన్‌స్టాలో మాట్లాడుతూ తన మొత్తం జర్నీలో ఇది ప్రౌడ్ మూమెంట్ అని, నటిగా మాత్రమే కాకుండా, ఇంటర్నేషనల్ ప్లాట్‌ఫామ్ పై ఇండియన్ సినిమాకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తిగా తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఇండియాలో పాతుకు పోయిన కథలు, వాటి భావోద్వేగాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని నిర్మాత కరణ్ జోహార్ ఈ సందర్భంగా అన్నారు. ఇవాళ కేన్స్ తో వార్తల్లో నిలిచిన జాన్వీ కపూర్, రేపు మరో కొత్త అంశంలో వార్తల్లోకెక్కొచ్చు. హోమ్ బౌడ్ సినిమాతో ప్రపంచ దృష్టిని ఎట్రాక్ట్ చేసిన జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## రష్మిక వెకేషన్ కోసం ఆ దేశానికే ఎందుకు?



సౌతి కథానాయికలతో పోలిస్తే రష్మిక అదృష్టం ఒకింత ఎక్కువ. పూజా హెగ్డే, కియరా అద్వాణీ లాంటి పోటీ నాయికలతో పోల్చినా లక్ ఫేవర్ చేసింది ఈ భామకు మాత్రమే. కెరీర్ ప్రారంభించిన నాలుగైదేళ్లకే పెద్ద స్టార్ అయిపోయింది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా ఏల్తోంది. తెలుగు, హిందీ చిత్రపరిశ్రమల్లో బిజీ నాయికగా ఓ వెలుగు వెలుగుతోంది. గడిచిన రెండేళ్లుగా వరుస పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ క్షణం తీరిక లేకుండా గడిపింది. ఇంతకాలానికి ఒక చిన్న గ్యాప్ లో ఒమన్ కి వెకేషన్ కోసం వెళ్లింది. అక్కడ ఎగ్జోటిక్ లొకేషన్ల నుంచి తన అద్భుతమైన ఫోటోగ్రాఫ్స్ ని రష్మిక షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. తాజాగా నల్లటి ట్యాంక్ టాప్ లేయర్డ్ ఎరుపు చొక్కా, తెల్ల ప్యాంటు, స్నీకర్లు ధరించి కనిపించింది. దీనికి కూల్ బ్లూ టోపీని జత చేసి స్టైలిష్‌గా కనిపించింది. సంధ్యా సమయం లేలేత కిరణాలతో ఆకాశం ఎరుపెక్కగా ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ఒకేసారి రెండు మూడు సినిమాల్లో నటించడం అంటే ఊరిపాడని షెడ్యూళ్లను ఎదుర్కోవడమే. ఈ అలసట నుంచి బయటపడేందుకు అప్పుడప్పుడు ఇలాంటి జాలీ ట్రిప్స్ అవసరం. విదేశీ విహార యాత్రలో రష్మిక సేద దీరుతోంది. తదుపరి ఈ భామ గర్ల్‌ఫ్రెండ్‌లో కనిపిస్తుంది. పుష్ప 3లోను రష్మిక నటిస్తుంది.

## మెగాస్టార్ నే వెనక్కి నెట్టేసిన కుర్ర హీరోలు!



మాలీవుడ్ లో కూడా ట్రెండ్ మారిన సంగతి తెలిసిందే. అక్కడా కమర్శియల్ పంథాలో సినిమాలు చేయడం మొదలైంది. ఒకప్పుడు ఆర్ట్ సినిమాలకే పరిమితమైన మాలీవుడ్ లో ఇప్పుడు పక్కా కమర్శి యల్ సినిమాలు రూపొందుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాల్ని అందుకుంటున్నాయి. సౌత్ ఇండస్ట్రీ నుంచి ఈ మధ్య కాలంలో డీసెంట్ క్లాసిక్ హిట్లు ఎక్కువగా మాలీవుడ్ నుంచే కనిపిస్తున్నాయి. స్టార్ హీరోల్ని సైతం అక్కడ యంగ్ హీరోలు రేసులో వెనక్కి నెట్టడం కనిపిస్తుంది. తాజాగా మరోసారి అదే సన్నివేశం రిపీట్ అయింది. ఏప్రిల్ 10 మమ్ముట్టి నటించిన బాజూకా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. అదే సినిమాతో పాటు యంగ్ హీరోలె నాస్లెన్, గణపతి పొద్వేల్, లక్మన్ ఆవరాన్ నటించిన అలప్పుజ జింఖానాకూడా రిలీజ్ అయింది. మమ్ముట్టి సినిమా మార్కెట్ తో పోల్చితే ఇది చాలా సినిమా. ఆ రెండు సినిమాలు పోటీనే కాదు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయింది. అయితే మొదటి రోజే మమ్ముట్టి సినిమా వసూళ్లను అలప్పుజ బ్రేక్ చేసింది. బాజూకా 2.21 కోట్లు సాధించగా అలప్పుజ జింఖానా 2.70 కోట్ల వసూళ్లను రాబట్టింది. వికీ లెక్కల ప్రకారం బాజూకా 3.25 కోట్ల వసూళ్లు సాధించగా, అలప్పుజ 7 కోట్ల వసూళ్లను సాధించింది. దీంతో మాలీవుడ్ సినిమాలో వచ్చిన మార్పు చూసి అంతా స్టన్ అవుతున్నారు. ఓ పెద్ద స్టార్ సినిమా కంటెంట్ వీక్ గా ఉండటంతో వసూళ్లు పడిపోయాయని క్లియర్ తెలుస్తుంది. భారీ స్టార్ క్యాస్టింగ్ కాకపోయినా కంటెంట్ తో అలప్పుజ మంచి వసూళ్లను సాధిస్తుంది. అక్కడ ప్రేక్షకులు కొత్తదనాన్ని కోరుకుంటున్నారని మరోసారి ప్రూవ్ అయింది. కంటెంట్ ఉంటే కటౌట్ తో పనిలేదని అర్థమవుతుంది.

## ఒకప్పుడు ఫేమస్ నటి.. ఇప్పుడు బట్టలు అమ్ముకుంటుంది.. ఏంటి ఈ దుస్థితి



బండ్లు ఓడలు,ఓడలు బండ్లు అవుతాయనే సామెత మనం తరచూ వింటాం. ఈ సామెతకి తగ్గట్టుగానే కొందరి పరిస్థితులు అలా మారిపోతుంటాయి. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో ఒకప్పుడు బాగా వెలిగిన వారు ఆ తర్వాత దారుణమైన పరిస్థితులలో ఉండడం మనం చూశాం. మహానటి సావిత్రితో పాటు ఎందరో నటీనటులు చివరి దశలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా, టీవీ ఇండస్ట్రీలో కూడా ఇలాంటివి మనం చూడవచ్చు. ఒకప్పుడు వెలుగు వెలిగిన నటీ నటులు, సాంకేతిక నిపుణులు ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే పేరుకు ప్రముఖ నటిగా చెప్పుకొస్తున్న చారు అపోసకి ఇప్పుడు బట్టలు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమె ఆర్థిక ఇబ్బందుల కారణంగా నటనకు పూర్తిగా దూరం అయ్యాను అని, ఆన్ లైన్ ద్వారా బట్టల వ్యాపారం చేస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. ఈమె నార్త్ ఇండియన్ బుల్లి తెర ప్రేక్షకులకు సుపరిచితం. ఎన్నో హిందీ సీరియల్స్‌లో నటించడం ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈమెకు వెండి తెరపై కూడా నటించే అవకాశాలు వచ్చిన కొన్ని కారణాల వలన సున్నితంగా తిరస్కరించింది. బాలీవుడ్ స్టార్ నటి సుస్మితా సేన్ సోదరుడు రాజీవ్ సేన్‌తో 2019లో చారు అపోస వివాహం జరగగా, వీరి వైవాహిక బంధంలో ఒక పాప కూడా ఉంది. 2021లో పాప జన్మించిన తర్వాత ఇద్దరి మధ్య గొడవలు రావడం జరిగింది. దాంతో 2023లో రాజీవ్ సేన్, చారు అపోసలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న సమయంలో రాజీవ్ సేన్ భరణంగా కొంత మొత్తం చెల్లించినట్టు సమాచారం. అయితే విడాకుల తర్వాత పాప బాధ్యతకి సంబంధించి కోర్టులో ఇద్దరు పోరాటం చేశారు. చివరకి పాపని చారు అపోస కు కోర్టు అప్పగించిందని తెలుస్తోంది. ఇక ముంబైలో ఖర్చులు ఎక్కువ కాబట్టి అక్కడ ఉండలేక తన సొంత ప్రాంతంకు వెళ్లి పోయింది. ప్రస్తుతం రాజస్థాన్‌లోని బికనీర్ లో చారు అపోస తన బట్టల వ్యాపారం చేస్తుంది. ఆన్ లైన్ ద్వారా బట్టలు అమ్ముతున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈమె దుస్థితి చూసి కొందరు అయ్యో పాపం అంటున్నారు.

## హనుమాన్ జయంతి స్పెషల్.. విశ్వంభర చిత్రం నుండి రామ రామ సాంగ్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమా పై తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాని బింబిసార ఫేం దర్శకుడు వశిష్ట పూర్తి సోషియో ఫాంటసీ సినిమా గా తీసుకురాబోతున్నాడు .. ఈ సినిమా కు సంబంధించి ఎలాంటి వార్తలు బయటకు వచ్చినా కూడా అభిమానులు ఎంతో ఆసక్తి గా గమనిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హనుమాన్ జయంతి సందర్భంగా మూవీ నుండి రామ రామ సాంగ్ విడుదల కానున్నట్టు తెలియజేశారు. ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా 'విశ్వంభర' నుంచి ఆ పాట విడుదలైంది.రాములోరి గొప్ప చెప్పుకుందామా%% 'రాములోరి గొప్ప చెప్పుకుందామా సాములోరి పక్కన ఉన్న సీతమ్మ లక్షణాలు చెప్పుకుందామా అంటూ సాగే ఈ గీతాన్ని సరస్వతి పుత్ర రామ జోగయ్య శాస్త్రి రాశారు. ఆస్కార్ పురస్కార గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి బాణీలు అందించారు. శంకర్ మహదేవన్, లిప్సిక అద్భుతంగా ఆలపించారు. పాట ప్రారంభంలో 'జై శ్రీరామ్' అంటూ వచ్చే చిరంజీవి వాయిస్ ఒకటి డివోషనల్ వైబ్ తీసుకొచ్చింది అనే చెప్పాలి. గతంలో చిరంజీవి సినిమాలలో కొన్ని భక్తి గీతాలు ఉన్నాయి. కాని దీని స్పెషాలిటీ ఏంటంటే చిరుకి ఇష్ట దైవమైన హనుమంతుని చుట్టూ పాట సాగుతుంది. ఈ పాటకి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ఇక 'బింబిసార' విజయం తర్వాత వశిష్ట దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. దీనిని యువి క్రియేషన్స్ పతాకం మీద విక్రమ్, వంశీ, ప్రమోద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటుంది. ఇందులో చిరంజీవి సరసన సౌత్ క్వీన్ త్రిష కథానాయికగా నటిస్తుంది . 'అమిగోస్', 'నా సామి రంగ' సినిమాల ఫేమ్ ఆశికా రంగనాథ్ మరొక హీరోయిన్. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ చేస్తున్నారు. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాతో చిరు బిగ్ హిట్ కొట్టడం ఖాయం అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## ఐపీఎల్ చరిత్రలో ఎవరికీ అందని రికార్డ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** గిల్ సారథ్యంలో ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ నాలుగు విజయాలు అందుకుని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ విజయాల్లో కీలక పాత్ర ఆ జట్టు ఓపెనర్ సాయి సుదర్శన్‌ది అని చెప్పడం అతిశయోక్తి కాదు.

పెద్ద పెద్ద క్రికెటర్లు లేకపోయినా ఈ ఐపీఎల్‌లో వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతోంది గుజరాత్ టైటాన్స్ జట్టు. గిల్ సారథ్యంలో ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ నాలుగు విజయాలు అందుకుని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ విజయాల్లో కీలక పాత్ర ఆ జట్టు ఓపెనర్ సాయి సుదర్శన్ ది అని చెప్పడం అతిశయోక్తి కాదు. తాజాగా రాజస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 53 బంతుల్లో 84 పరుగులు చేశాడు. దీంతో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు ఒక వేదికలో వరుసగా ఐదు అర్ధశతకాలు సాధించిన ఒకే ఒక ఇండియన్ ఆటగాడిగా నిలిచాడు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉన్న నరేంద్ర మోదీ స్టేడియంలో 2024లో జరిగిన చివరి రెండు మ్యాచ్‌ల్లో 84, సెంచరీ చేశాడు. తాజా సీజన్‌లో అదే స్టేడియంలో వరుసగా మూడు హాఫ్ సెంచరీలు చేశాడు. దీంతో ఒకే వేదికలో వరుసగా ఐదు అర్ధశతకాలు సాధించాడు. అరుదైన మైలురాయిని తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే మరో అరుదైన ఘనతను కూడా సాధించాడు.


ఐపీఎల్‌లో 30 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సాయి సుదర్శన్ రెండో స్థానంలో నిలిచాడు. సాయి సుదర్శన్ ఇప్పటివరకు 1307 పరుగులు చేశాడు. మొదటి స్థానంలో షాన్ మార్ష్ (1338) ఉన్నాడు. సాయి సుదర్శన్ తర్వాత క్రిస్ గేల్ (1141), కేన్ విలియమ్సన్ (1096), మాథ్యూ హెడెన్ (1082) పరుగులతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు.

## ధోనీ అవుటా ? కాదా..? థర్డ్ అంపైర్ నిర్ణయంపై దుమారం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్‌లో భాగంగా కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ దారుణంగా ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే 103 పరుగులకే కుప్పకూలింది. ఈ మ్యాచ్‌కు మహేంద్ర సింగ్ ధోనీ చాలా రోజుల తర్వాత సీఎస్‌కే కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ మ్యాచ్‌లో ధోనీ కేవలం ఒక పరుగు చేసి అవుట్ అయిన విషయం తెలిసిందే. ధోనీ అవుట్‌పై సోషల్ మీడియాలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. మాజీ క్రికెటర్లు ధోని అవుట్‌పై ప్రశ్నలు సంధించారు. వివరాల్లోకి వెళితే.. ఈ మ్యాచ్‌లో కోల్‌కతా టాస్ గెలిచి సీఎస్‌కేను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఒకానొక సమయంలో సీఎస్‌కే 72 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు. ధోనీ మైదానంలోకి వచ్చే సమయంలో కేకేఆర్ బౌలింగ్ లైనప్‌లో సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. తొలుత నరైన్.. ఆ తర్వాత వరుణ్ ధోనిని ఇబ్బంది పెట్టారు. 16వ ఓవర్లో నరైన్ మళ్లీ బౌలింగ్ చేసేందుకు వచ్చాడు. ఈ ఓవర్లో మూడు బంతికి ధోనీ వికెట్ల ముందు దొరికిపోయాడు. బంతి ప్యాడ్‌ను తాకింది. దాంతో ఫీల్డ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించాడు. దాంతో వెంటనే ధోనీ డీఆర్ఎస్‌కు వెళ్లాడు. థర్డ్ అంపైర్ సైతం అవుట్ ఇచ్చాడు. రివ్యూ సమయంలో బంతి బ్యాట్ దగ్గర నుంచి వెళ్లిన సమయంలో స్క్రీన్‌పై స్పైక్స్ కనిపించాయి.

## ఐపీఎల్‌కు గ్లెన్ ఫిలిప్స్ దూరం.. లక్నతో మ్యాచ్‌లో గుజరాత్ ఫస్ట్ బ్యాటింగ్



**లక్నో:-నవభూమి:** ఐపీఎల్‌నుంచి కివీస్ స్టార్ బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ దూరం అయ్యాడు. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న అతను గాయం వల్ల .. టోర్నీ నుంచి అతన్ని తప్పించారు. దీంతో గుజరాత్ జట్టుకు తీవ్ర దెబ్బ తగిలింది. హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గ్లెన్ ఫిలిప్స్ గాయపడ్డాడు. అతని గజ్జల్లో గాయమైనట్లు మెడికల్ సిబ్బంది తెలిపారు. దీంతో అతను న్యూజిలాండ్‌కు పయనమై వెళ్లాడు. ఇక ఇవాళ లక్నోతో జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేయనున్నది. టాస్ గెలిచిన లక్నో సూపర్ గెయింట్స్ జట్టు ఫస్ట్ బౌలింగ్ ఎంచుకున్నది. ఈ మ్యాచ్‌లో మిషెల్ మార్ష్ ఆడడం లేదని లక్నో కెప్టెన్ పంత్ తెలిపారు. మార్ష్ కూతురు ఆరోగ్యం సరిగా లేదని, ఆ చిన్నారిని చూసుకునేందుకు అతను మ్యాచ్ నుంచి తప్పుకున్నట్లు తెలిపాడు. మిచెల్ మార్ష్ స్థానంలో ఢిల్లీ బ్యాటర్ హిమ్మత్ సింగ్ జట్టులోకి వచ్చినట్లు చెప్పాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**